తెలంగాణ ప్రభుత్వం

# వ్యవసాయ పాడి పంటలు

( VYAVASAYA PADIPANTALU )


సంపుటి-80 సంచిక-11 వ్యవసాయ శాఖ పేజీలు - 52 నవంబర్ - 2022






2022 అక్టోబర్ 21న హైదరాబాద్ రెడ్‌హిల్స్ ఉద్యాన శిక్షణా కేంద్రంలో ఆయిల్‌ఫామ్ సాగు పురోగతి, నూనెగింజల సాగు, యాసంగి పంటలపై జరిగిన సమీక్షా సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, వ్యవసాయ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు, ఐ.ఎ.ఎస్., వ్యవసాయ ప్రత్యేక కమిషనర్ హనుమంత్ కె.జెండగే, ఐ.ఎ.ఎస్. సహా పాల్గొన్న ఉన్నతాధికారులు

**2022 అక్టోబర్ 15న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మన్నెగూడ బి.ఎం.ఆర్. సార్థ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రైతు అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రులు కె.టి.రామారావు, సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి సహా కార్యక్రమంలో పాల్గొన్న ఎం.ఎల్.ఎ.లు, సహకార బ్యాంక్ అధికారులు, రైతులు**









**2022 అక్టోబర్ 10న హైదరాబాద్ హాకా భవన్‌లో నిర్వహించిన 2022 పత్తి కొనుగోళ్ళ సమీక్షా సమావేశంలో పాల్గొన్న వ్యవసాయ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సహా మార్కెటింగ్ శాఖ, సి.సి.ఐకు చెందిన ఉన్నతాధికారులు**

తెలంగాణ ప్రభుత్వం

# వ్యవసాయ పాడి పంటలు

( VYAVASAYA PADIPANTALU )

సంపుటి : 80 నవంబర్ - 2022 సంచిక : 11

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం కార్తీకం - మార్గశిరం

వ్యవసాయశాఖ సలహాలు, సూచనలు, వ్యవసాయ పాడిపంటలు మాస పత్రిక, ఇతర సమాచారం కోసం
http://vyavasayam.telangana.gov.in, https://agri.telangana.gov.in వెబ్‌సైట్‌లను సందర్శించండి!

## సంపాదక వర్గం



ప్రధాన సంపాదకులు

ఎం.రఘునందన్ రావు, ఐ.ఎ.ఎస్

వ్యవసాయ కమిషనరు



సంపాదకులు

కె. విజయ్ కుమార్

అదనపు వ్యవసాయ సంచాలకులు

సహాయ సంపాదకులు

* టి.సుజాత * యు.జ్యోతిర్మయి
* కె.చంద్రకళ * కె.సురేఖా రాణి

సంపాదక మండలి సభ్యులు

డి.వి.రామక్రిష్ణారావు

**రచనలు పంపాల్సిన చిరునామా**

సహాయ వ్యవసాయ సంచాలకులు (ముద్రణ)
వ్యవసాయ కమిషనరు వారి కార్యాలయం
ఎల్.బి. స్టేడియం ఎదురుగా, హైదరాబాద్-500 001.
ఫోన్ : 040-23383519

Mail ID : tspadipantalu@gmail.com

**Published & Printed by**
M Raghunandan Rao, I.A.S.,
Commissioner of Agriculture,
Government of Telangana, Opp. L.B. Stadium,
Basheerbagh, Hyderabad-500 001, through
Telangana State Agro Industries Development
Corporation Limited (TSAIDC Ltd.)
**Designed at M/s.Sri Chaithanya Graphics,**
Hyderabad

## విషయ సూచిక

1. రాష్ట్రంలో నమోదైన వర్షపాత వివరాలు....4
2. సంపాదకీయం....5
3. నవంబర్ మాసంలో చేపట్టాల్సిన వ్యవసాయ పనులు....6
4. వాతావరణం – పంటల పరిస్థితి....13
5. కవర్‌పేజీల కథనాలు....15
6. వరి తరువాత యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలు....18
7. ఎర్ర జొన్న విత్తనోత్పత్తిలో మెళకువలు....19
8. యాసంగి పంటలలో గంధకం ఆవశ్యకత....20
9. పత్తి పంటను కాపాడుకోండి ఇలా....21
10. యాసంగి అపరాల సమగ్ర సస్య రక్షణ....22
11. కంది పంటను ఆశించే చీడపీడలు – వాటి యాజమాన్యం....24
12. సోయాకు విలువ జోడిస్తే మరింత ఆదాయం !....26
13. కొన్ని సామెతలు....29
14. విజయగాథ : యాసంగిలో మినుము పంట పండించిన రైతు....30
15. కంది పంటను ఆశించే ఫ్యూజేరియం ఎండు తెగులు – నివారణ....31
16. పొద్దుతిరుగుడు సాగులో మెళకువలు....32
17. వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ కేంద్రం....34
18. సాగు... సంగతులు..15....35
19. నాణ్యమైన పత్తి దిగుబడికి మెళకువలు – పత్తి పంట వ్యర్థాల సమగ్ర యాజమాన్యం....37
20. వరిలో ఎలుకల వలన కలిగే నష్టం – నివారణ చర్యలు....38
21. వ్యవసాయంలో వరి కోత యంత్రం ప్రాముఖ్యత....39
22. పుస్తక పరిచయం : 'ఒక నేల.. అనేక ఆకాశాలు' పరిచయం చేసి, 'వెలుతురు తోవలు' నడిపించి, ఇప్పుడు 'వెలుగు పూలు' – 'వెలుగు దివ్వెలు' ఇలా....41
23. యాసంగి సాగులో ఇవి చేద్దాం....42
24. ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చీడపీడలు – వాటి యాజమాన్యం....43
25. పురుగు మందుల కొనుగోలు నుంచి వినియోగం దాకా వివిధ దశల్లో పాటించాల్సిన జాగ్రత్తలు....46
26. పశువుల్లో లంపీస్కిన్ వ్యాధి, నివారణ చర్యలు....48
27. ఫోన్ – ఇన్ – లైవ్....49

79 సంవత్సరాలుగా రైతాంగానికి సలహాలు, సూచనలు అందిస్తూ, వ్యవసాయరంగంలో వస్తున్న సాంకేతిక మార్పులు, అభివృద్ధి, ప్రభుత్వ పథకాలు, రాయితీలను గురించి సమాచారం తెలియజేస్తూ రైతాంగానికి కరదీపికగా వెలువడుతున్న 'వ్యవసాయ పాడి పంటలు' పత్రికను చదువుదాం. రైతులందరిచేత చదివిద్దాం!

– సం.



## రాష్ట్రంలో సాగైన పంటల విస్తీర్ణం (ఎకరాలలో)

## రాష్ట్రంలో నమోదైన వర్షపాత వివరాలు (మి.మీ.లలో)

| క్ర. సంఖ్య | జిల్లాలు | యాసంగి పంటల సాగు విస్తీర్ణం 02.11.2022 వరకు | | 01-06-2022 నుండి 02-11-2022 వరకు | |
|---|---|---|---|---|---|
| | | సాధారణం | నమోదు | సాధారణం | నమోదు |
| 1. | ఆదిలాబాద్ | 103706 | 350 | 1114.7 | 1581.3 |
| 2. | కొమరంభీం ఆసిఫాబాద్ | 25141 | 1753 | 1119.2 | 1809.9 |
| 3. | మంచిర్యాల | 77419 | 0 | 1074.4 | 1624.3 |
| 4. | నిర్మల్ | 199829 | 1339 | 1056.0 | 1754.9 |
| 5. | నిజామాబాద్ | 403705 | 7303 | 961.9 | 1610.4 |
| 6. | కామారెడ్డి | 275710 | 6274 | 946.4 | 1280.4 |
| 7. | కరీంనగర్ | 220286 | 455 | 806.8 | 1366.1 |
| 8. | పెద్దపల్లి | 162004 | 50 | 975.2 | 1503.5 |
| 9. | జగిత్యాల | 248433 | 367 | 946.0 | 1622.9 |
| 10. | రాజన్న సిరిసిల్ల | 108936 | 73 | 823.5 | 1280.4 |
| 11. | మెదక్ | 122429 | 20 | 832.6 | 1141.9 |
| 12. | సంగారెడ్డి | 86936 | 1071 | 797.7 | 1038.5 |
| 13. | సిద్ధిపేట్ | 207819 | 1162 | 688.4 | 1104.5 |
| 14. | వరంగల్ | 133540 | 64 | 903.1 | 1261.8 |
| 15. | హనుమకొండ | 134400 | 268 | 850.2 | 1225.3 |
| 16. | మహబూబాబాద్ | 134297 | 1468 | 895.8 | 1246.3 |
| 17. | ములుగు | 45356 | 483 | 1188.3 | 1909.5 |
| 18. | జయశంకర్ భూపాలపల్లి | 64727 | 0 | 1009.0 | 1706.0 |
| 19. | జనగాం | 118256 | 393 | 766.6 | 1182.0 |
| 20. | ఖమ్మం | 226582 | 151 | 915.5 | 984.8 |
| 21. | భద్రాద్రి కొత్తగూడెం | 50208 | 892 | 1001.3 | 1442.9 |
| 22. | రంగారెడ్డి | 66076 | 15 | 602.9 | 958.5 |
| 23. | వికారాబాద్ | 68969 | 9446 | 725.5 | 1035.7 |
| 24. | మేడ్చల్ మల్కాజ్‌గిరి | 11467 | 2 | 666.3 | 1006.9 |
| 25. | మహబూబ్‌నగర్ | 7338 | 5223 | 568.0 | 937.8 |
| 26. | నారాయణ్‌పేట్ | 75830 | 3019 | 507.2 | 863.0 |
| 27. | నాగర్‌కర్నూల్ | 222451 | 22382 | 570.5 | 819.6 |
| 28. | వనపర్తి | 145878 | 23277 | 522.4 | 788.6 |
| 29. | జోగులాంబ గద్వాల | 100746 | 7773 | 477.1 | 671.1 |
| 30. | నల్గొండ | 362845 | 250 | 616.3 | 749.8 |
| 31. | సూర్యాపేట్ | 342783 | 227 | 759.1 | 885.8 |
| 32. | యాదాద్రి భువనగిరి | 165411 | 18 | 661.6 | 887.1 |
| 33. | హైదరాబాద్ | - | - | 671.8 | 879.1 |
| | **మొత్తం / వర్షపాతం సగటు** | **47,85,513** | **95,568** | **818.8** | **1217.0** |

**గమనిక:** 'వ్యవసాయ పాడిపంటలు' పత్రిక సాఫ్ట్ కాపీని http://vyavasayam.telangana.gov.in వెబ్‌సైట్ నుంచి, https://agri.telangana.gov.in/ వెబ్‌సైట్ నుంచిడౌన్‌లోడ్ చేసుకోవచ్చు.

- సంపాదకులు



# సంపాదకీయం

## యాసంగిలో చిరుధాన్యాలు, అపరాలు, నూనెగింజల సాగు విస్తీర్ణం పెంచుకుందాం

2023 సంవత్సరాన్ని ఐక్యరాజ్య సమితి చిరుధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. అయితే చిరుధాన్యాల సాగులో, ఉత్పత్తిలో మన దేశం ఇప్పటికే ముందు వరుసలో ఉంది. దేశ అవసరాలు, ప్రపంచ వ్యాప్తంగా వస్తున్న డిమాండ్ దృష్టిలో ఉంచుకుని చిరుధాన్యాల సాగు విస్తీర్ణాన్ని పెంచవలసిన అవసరం ఉంది. మనం ఇప్పటికీ అపరాలు, నూనెగింజలు, నూనెలను దిగుమతి చేసుకుంటున్నాం. అయితే అంతర్జాతీయంగా ఉన్న యుద్ధ పరిస్థితులు, మార్కెట్ సంక్షోభాలు, పర్యావరణ విపత్తులు దృష్టిలో ఉంచుకుని అపరాలు, నూనెగింజల సాగులో, ఉత్పత్తిలో, ఉత్పాదకతల్లో మనం స్వయం సమృద్ధి సాధించాల్సిన అవసరం ఉంది.

యాసంగిలో వరికి ప్రత్యామ్నాయాంగా తక్కువ నీరు, తక్కువ విద్యుచ్ఛక్తి, తక్కువ ఖర్చుతో వ్యవసాయ పరిస్థితులను బట్టి ఆరుతడి పంటలైన జొన్న, మొక్కజొన్న, పెసర, మినుము, శనగ, వేరుశనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు, కుసుమలను ఎంపిక చేసుకొని సాగు చేసుకోవడం మంచిది. ఇవే కాకుండా ఆయా ప్రాంత ప్రత్యేకతలతో సాగుకు అనుకూలమైన చిరుధాన్యాలను సాగుచేయడంపై దృష్టి సారించాలి. ఇలా చేయడం వలన పంటమార్పిడి జరిగి పురుగుల, తెగుళ్ళ ఉధృతిని కూడా అదుపులో ఉంచవచ్చు.

ఒక ఎకరం వరి సాగుబడికి కావలసిన నీటితో కనీసం 2 నుండి 8 ఎకరాల విస్తీర్ణంలో ఆరుతడి పంటలను సాగు చేయవచ్చును. ఆరుతడి పైర్లు వేయడం వలన మనకు నిత్యావసరాలైన  పప్పులు, నూనెగింజలు, కూరగాయల కొరత తగ్గుతుంది. పప్పు ధాన్యపు పంటలతో పంటమార్పిడి చేయడం వలన భూసారం వృద్ధి అవుతుంది. పంట మార్పిడి జరిగి పంటలపై వచ్చే పురుగులు, తెగుళ్ల ఉధృతి తగ్గుతుంది.

ఈ అంశాలను రైతులు దృష్టిలో పెట్టుకుని ముందుకు సాగవలసిన అవసరం ఉంది. వనరుల లభ్యత, ఉన్న అవకాశాలను బట్టి, వాస్తవ పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని రైతాంగం ఆ దిశగా నిర్ణయాలు చేస్తారని ఆశిస్తూ..





# నవంబర్ మాసంలో చేపట్టాల్సిన వ్యవసాయ పనులు

- రాష్ట్ర వ్యవసాయశాఖ

**వరి :** తెలంగాణ రాష్ట్రంలో వానాకాలంలో ముందుగా వరి నాట్లు వేసిన జిల్లాల్లో కోతలు పూర్తి అవుతున్నాయి. అలాగే ఎక్కువ శాతం వరి పైర్లు గింజ పాలు పోసుకునే దశ నుండి కోత దశలో ఉన్నాయి. కేవలం కొన్ని ప్రాంతాల్లో అక్కడక్కడ ఆలస్యంగా వేసిన చోట్ల పూత దశలో ఉన్నాయి. రాష్ట్ర వ్యాప్తంగా వరి కోతలు నవంబర్ మాసంలో ఎక్కువగా పూర్తి అవుతాయి. నవంబర్ మాసంలో ఉత్పన్నమయ్యే వాతావరణ పరిస్థితుల్లో వరిలో ఆఖరి దశలో సుడిదోమ, కంకినల్లి, రెల్లరాల్చు పురుగు, మెడవిరుపు, గింజ మచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. వరిలో సుడిదోమ నివారణకు బుప్రోపెజిన్ 320 మి.లీ. లేదా ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ 400 గ్రా., అలాగే ఉధృతి అధికంగా ఉన్నప్పుడు డైనోటెఫ్యూరాన్ 80 గ్రా. లేదా పైమెట్రోజైన్ 120 గ్రా. లేదా 50 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ + ఎథిప్రోల్ లేదా ట్రైఫ్లూమెజోపైరిం 96 మి.లీ. పాయలు తీసి మొక్కలు మొదళ్ళు తడిచేలా పిచికారీ చేయాలి. కంకినల్లి, గింజమచ్చ తెగులునివారణకు స్పైరోమెసిఫెన్ 200 మి.లీ. + ప్రోపికొనజోల్ 200 మి.లీ. ఎకరానికి పిచికారీ చేయాలి. మెడవిరుపు లక్షణాలు గమనిస్తే ఐసోప్రోథయోలేన్ 300 మి.లీ. లేదా కాసుగామైసిన్ 500 మి.లీ. లేదా ట్రైసైక్లోజోల్ + మాంకోజెబ్ 500 గ్రా. ఎకరానికి పిచికారీ చేయాలి. వరి పంట పక్వ దశలో రెల్ల రాల్చే పురుగు ఆశించే అవకాశం ఉంది. నివారణకు క్లోరాంట్రానిలిప్రోల్ 60 మి.లీ. లేదా ఫ్లూబెండమైడ్ 100 మి.లీ. ఎకరానికి పిచికారీ చేయాలి. అలాగే నవంబర్ మాసంలో వరి కోతలు ముమ్మరంగా కొనసాగుతాయి. కావున వరి కోత, నూర్పిడి సమయంలో ధాన్యంలో తేమశాతం 23-26 వరకు ఉంటుంది. నూర్పిడి అయిన వెంటనే ధాన్యాన్ని టార్పాలిన్ లేదా ప్లాస్టిక్ పట్టాలపై పలుచగా ఆరబెట్టితే గింజ రంగు మారకుండా నల్లగా కాకుండా మంచి నాణ్యతగా ఉంటుంది. ధాన్యానికి మంచి రేటు రావడానికి నిర్దేశించిన నాణ్యతా ప్రమాణాలు ఉండేటట్లు చూసుకోవాలి.

**వరిలో నాణ్యత ప్రమాణాలు :**

| వివరాలు | గరిష్ట (పరిమితి %) |
|---|---|
| ఇతర వ్యర్థ పదార్థాలు | |
| సేంద్రియేతర (మట్టి పెడ్డలు, రాళ్ళు) | 1 |
| సేంద్రియ (గడ్డి, చెత్త మొదలగు) | 1 |
| దెబ్బతిన్న రంగు మారి, మొలకెత్తిన, పుచ్చిపోయిన గింజలు | 5 |
| పక్వానికి రాని, ముడతలు కుంచించుకోయిన | 3 |
| తక్కువ జాతి రకం బెరకు గింజలు | 6 |
| తేమ శాతం | 17 |

(దెబ్బతిన్న, మొలకెత్తిన, పుచ్చుపట్టిన గింజలు 4 శాతం మించకుండా ఉండాలి)

**మొక్కజొన్న :** మొక్కజొన్న పంటను యాసంగిలో నవంబర్ 15లోగా విత్తితే అధిక దిగుబడులు పొందవచ్చు. అందుకోసం ఎకరాకు 8 కిలోల ధృవీకరించిన విత్తనాన్ని ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల నుండి సేకరించి విత్తుకోవాలి. సేకరించిన విత్తనాలు విత్తనశుద్ధి కానివి అయితే రైతులు కిలో విత్తనానికి 3 గ్రా. థైరం లేదా మాంకోజెబ్‌తో విత్తనశుద్ధి చేసుకోవాలి. దుక్కి చేసిన నేలలో 60 సెం.మీ. ఎడం ఉండేటట్లు బోదెలు చేసుకోవాలి. విత్తనాన్ని బోదెకు ఒక వైపుకు పైనుండి 1/3వ వంతు ఎత్తులో 20 సెం.మీ. దూరంలో విత్తాలి. ఈ విధంగా ఎకరాకు 33000 మొక్కల సాంద్రత ఉండేట్లుగా చూసుకోవాలి. విత్తిన వెంటనే నీటి తడిని ఇవ్వాలి. విత్తిన 48 గంటల లోపు అట్రజిన్ అనే కలుపు మందును తేలిక నేలల్లో ఎకరాకు 800 గ్రా. లేదా బరువు నేలల్లో 1200 గ్రా. 200 లీటర్ల నీటిలో కలిపి నేలపై తగినంత



తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి. ఆ తర్వాత 25-30 రోజులకు కలుపు ఉధృతిని బట్టి టెంబోట్రయాన్ 34.4 శాతం ఎస్.సి. ద్రావణాన్ని 115 మి.లీ. లేదా హెలోసల్ఫ్యూరాన్ మిథైల్ 75 డబ్ల్యు.జి. 36 గ్రా. లేదా ట్రోప్రామిజోన్ 33.6 శాతం ఎస్.సి. 40 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి కలుపు 4 ఆకుల దశలో పిచికారీ చేసినట్లయితే వివిధ రకాల కలుపు మొక్కలను నియంత్రించవచ్చు. యాసంగిలో ఎకరాకు 80-96 కిలోల నత్రజని, 32 కిలోల భాస్వరం, 32 కిలోల పొటాష్‌నిచ్చే ఎరువులను వేసుకోవాలి. విత్తేటప్పుడు 1/4వ వంతు నత్రజని ఎరువును, మొత్తం భాస్వరం ఎరువును వేయాలి. పొటాష్ ఎరువును బరువు నేలల్లో అయితే మొత్తం ఆఖరి దుక్కిలోను అదే తేలిక నేలల్లో అయితే మొదటి సగం విత్తే సమయంలో వేయాలి. పైపాటుగా మిగతా నత్రజనిని 1/4వ వంతు 20 రోజులకు, 1/4వ వంతు 40 రోజులకు, 1/4వ వంతు 60 రోజులకు వేయాలి. ఎరువును వేసిన ప్రతిసారి తడులను తప్పనిసరిగా ఇవ్వాలి.

- ప్రస్తుతం మన రాష్ట్రంలో మొక్కజొన్న ఉత్పత్తి గణనీయంగా పెరిగింది. కావున రైతు సోదరులు మొక్కజొన్న పంటను ధాన్యంకు బదులుగా పట్టణాలకు దగ్గరగా ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక రకాలైన తీపి మొక్కజొన్న, పేలాల మొక్కజొన్న, బేబీకార్న్‌లను సాగు చేసుకొని ధాన్యం మొక్కజొన్నకంటే కూడా అధిక ఆదాయాన్ని పొందవచ్చు.
- తీపి మొక్కజొన్నను సాగుచేసుకునేటప్పుడు కేవలం 3-4 కిలోల విత్తనం అవసరం పడుతుంది. పేలాల మొక్కజొన్నకైతే 5 కిలోల విత్తనం సరిపోతుంది.
- ఈ ప్రత్యేక మొక్కజొన్న రకాలన్నింటిని ఒకేసారి కాకుండా 2-3 దఫాలుగా విత్తుకుంటే, పంట కూడా వివిధ దశల్లో కోసుకుని మార్కెట్‌కు తరలించడం వల్ల నష్టం జరగకుండా మంచి ఆదాయాన్ని పొందవచ్చు.
- మిగతా యాజమాన్య పద్ధతులైన వరుసల మధ్య దూరం, ఎరువుల యాజమాన్యం,కలుపు నివారణ, సస్యరక్షణ పద్ధతులన్ని కూడా ధాన్యపు మొక్కజొన్న మాదిరిగానే చేపట్టాలి.
- ఈ ప్రత్యేక మొక్కజొన్న రకాలన్నీ కూడా తక్కువ కాలవ్యవధిలో (తీపి మొక్కజొన్న) 80-85 రోజుల్లో, బేబీకార్న్ 55-60రోజుల్లో పంటను కోసుకొని, మిగతా పంట అవశేషాలను పచ్చిమేతగా కూడా పశువులకు వాడుకోవచ్చు.

**చిరుధాన్యాలు :**

**మాఘీజొన్న :** సెప్టెంబర్ మాసంలో విత్తుకున్న జొన్నను కాండం తొలిచే పురుగు ఆశిస్తే ఎకరాకు 4-5 కిలోల కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను కాండం సుడులలో వేసుకోవాలి. పంట పూత దశలో ఉండి వర్షం కనుక 15 రోజుల వరకు పడకపోయినట్లయితే తప్పనిసరిగా ఒక నీటి తడిని ఇవ్వాలి.

**యాసంగి జొన్న :** యాసంగి జొన్న పంటను అక్టోబర్ మొదటి వారం నుండి నవంబర్ మొదటి వారం వరకు విత్తుకోవచ్చు. అక్టోబర్ వివిధ తేదీల్లో విత్తుకున్న పంటను మొవ్వచంపే ఈగ ఆశిస్తే నివారణకు సైపర్‌మెత్రిన్ 0.5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. జొన్న పంట 30 రోజుల దశలో ఉన్నట్లయితే గుంటక లేదా దంతితో వరుసల మధ్య అంతరకృషి చేయాలి. 20 కిలోల నత్రజనిని ఇచ్చే ఎరువులను పైపాటుగా వేయాలి.

**సజ్జ, రాగి, కొర్ర :** పై పంటలన్నీ కోత దశలో ఉంటాయి. కావున గింజ గట్టిపడిన తర్వాత కోసి నిల్వ చేసుకోవాలి.

**యాసంగి రాగి :** యాసంగిలో రాగిని అక్టోబర్ చివరి వారం వరకు విత్తుకోవచ్చు.

**విత్తన మోతాదు :** ఎకరాకు 2 కిలోల విత్తనం సరిపోతుంది. విత్తేటప్పుడు కిలో విత్తనానికి 2 గ్రా. కార్బండిజమ్ మందును కలిపి విత్తనశుద్ధి చేసుకుని విత్తుకోవాలి. విత్తేటప్పుడు సాళ్ళ మధ్య 30 సెం.మీ. మొక్కల మధ్య 10 సెం.మీ. దూరం ఉండేలా విత్తుకోవాలి.

**వేరుశనగ :** వానాకాలంలో విత్తుకున్న వేరుశనగ పంట ప్రస్తుతం కోతకు సిద్ధంగా ఉంది. 75 శాతం కాయలు పూర్తిగా పక్వానికి వచ్చినప్పుడు పంటను కోయాలి. కూలీల కొరత అధికంగా ఉన్నప్పుడు మొక్క నుండి కాయలను వేరు చేయడానికి త్రెషర్లను ఉపయోగించాలి. ఒక గంటలో 2-2.5 క్వింటాళ్ళ కాయలను

మొక్కలనుండి వేరు చేయవచ్చు. యాసంగిలో వేరుశనగను నవంబర్ రెండవ పక్షం వరకు విత్తుకోవచ్చు. ఒక ఎకరా పొలం సాగు చేయడానికి 70-80 కిలోల విత్తనం అవసరం అవుతుంది. యాసంగిలో వేరుశనగ విత్తుకోవడానికి వరుసల మధ్య 22.5 సెం.మీ., మొక్కల మధ్య 10 సెం.మీ. దూరం ఉండేలా చూసుకోవాలి. నేల ద్వారా వ్యాపించే తెగుళ్ళను నివారించుకోవడానికి 1 గ్రా. టెబ్యూకొనజోల్ లేదా 10 గ్రా. ట్రైకోడెర్మా విరిడి అనే జీవశిలీంధ్రనాశినిని కిలో విత్తనానికి పట్టించి విత్తనశుద్ధి చేసుకోవాలి. కొత్తగా వేరుశనగను సాగు చేస్తున్న భూముల్లో నత్రజని స్థిరీకరణ కోసం 200 గ్రా. రైజోబియంను ఒక ఎకరాకు సరిపడ విత్తనానికి పట్టించి విత్తుకోవాలి. నేల తయారీ సమయంలో ఆఖరి దుక్కిలో ఎకరానికి 3-4 టన్నుల పశువుల ఎరువు, 100 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, 33 కిలోల మ్యూరేట్ ఆఫ్ పొటాష్, 18 కిలోల యూరియాను వేసుకోవాలి. భూమిలో తగినంత పదును ఉన్నప్పుడు విత్తుకుని 20-25 రోజుల వరకు ఎలాంటి నీటితడుల్ని ఇవ్వరాదు. అక్టోబర్ మాసంలో విత్తుకున్న పంట తొలిపూత దశలో 10-15 కిలోల యూరియాను వేసుకోవాలి. ఊడలు దిగే సమయంలో ఒక ఎకరాకు 200 కిలోల జిప్సంను మొదళ్ళ దగ్గర వేసి మట్టిని ఎగదోయాలి. ఆకుమచ్చ తెగులు ఆశిస్తే క్లోరోథలోనిల్ 400 గ్రా. లేదా టెబ్యూకొనజోల్ 200 మి.లీ. 200 లీటర్ల నీటికి కలిపి ఎకరానికి పిచికారీ చేయాలి. లద్దె పురుగు ఆశిస్తే ఫ్లూబెండమైడ్ 40 మి.లీ. 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

**ఆముదం :** వానాకాలంలో విత్తుకున్న ఆముదం ప్రస్తుతం మొదటి, రెండవ కోత దశల్లో ఉంది. యాసంగిలో విత్తుకున్న పంట 30 రోజుల దశలో ఉంది. మొలక కుళ్ళు తెగులు గమనిస్తే 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్ళను తడపాలి. విత్తిన 40-60 రోజుల వరకు కలుపు లేకుండా అంతరకృషి చేసుకుని కలుపును నివారించుకోవాలి. పొగాకు లద్దె పురుగు ఆశించిన పొలాల్లో జల్లెడాకులను ఏరి నాశనం చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నొవాల్యూరాన్ 1 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. దాసరి పురుగు నివారణకు వేపనూనె 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు నొవాల్యూరాన్ 1 మి.లీ. లేదా థయోడికార్బ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**నువ్వులు :** ప్రస్తుతం ఆగస్టులో విత్తుకున్న నువ్వు పంట కోత దశలో ఉంది. వానాకాలంలో ఆలస్యంగా వేసిన పంటల తర్వాత రెండవ పంటగా జనవరి, ఫిబ్రవరి మాసాల్లో నువ్వులు విత్తుకోవచ్చు. 75 శాతం పరిపక్వతకు వచ్చిన కాయలను కోయాలి. పంటను కోసిన తర్వాత కట్టలుగా కట్టితలకిందులుగా నిలబెట్టాలి. 5-6 రోజులు ఎండిన తరువాత కట్టలతో కొట్టి నూర్పిడి చేసుకోవాలి.

**పొద్దుతిరుగుడు :** వానాకాలంలో విత్తుకున్న పంట ప్రస్తుతం కోత దశలో ఉంది. పువ్వు వెనకభాగం నిమ్మపండు రంగులోకి మారిన తర్వాత పువ్వులను కోసి 2-3 రోజుల పాటు ఆరనివ్వాలి. గింజలలో 9 శాతం తేమ వచ్చే వరకు ఆరనివ్వాలి. యాసంగిలో నీటిపారుదల కింద నవంబరు-డిసెంబర్ వరకు విత్తుకోవచ్చు. ఒక ఎకరాకు 2.5-3 కిలోల విత్తనం అవసరమవుతుంది. నెక్రోసిస్ వైరస్ తెగులు సమస్యను అధిగమించడానికి థయోమిథాక్సామ్ 3 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 5.0 మి.లీ. కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేసుకోవాలి. ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు నివారణకు ఇప్రోడియాన్ 25 శాతం + కార్బెండిజమ్ 25 శాతం మందును 2 గ్రా.కిలో విత్తనానికి వాడి విత్తనశుద్ధి చేసుకోవాలి. బోదె పద్ధతిలో విత్తనం నాటినట్లయితే నీటి తడులు, ఎరువులు వేయడానికి అనుకూలంగా ఉండడమే కాకుండా మొక్కకు పటుత్వం కూడా లభిస్తుంది. ఆఖరి దుక్కిలో 2-3 టన్నుల పశువుల ఎరువును వేయాలి. యాసంగి పంటకు 30 కిలోల నత్రజని, 36 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాషియం అందించే ఎరువులను వేయాలి. నత్రజని ఎరువులను సగం విత్తే ముందు, మిగతా సగం 2 దఫాలుగా వేయాలి. గంధకం తక్కువగా ఉండే నేలల్లో ఎకరానికి 50-55 కిలోల జిప్సం వేయాలి. విత్తిన 48 గంటల లోపు పెండిమిథాలిన్ 5 మి.లీ. లీటరు నీటికి



కలిపి పిచికారీ చేయాలి. నేల రకాన్ని, పగటి ఉష్ణోగ్రతను బట్టి ఎర్ర నేలల్లో 8-10 రోజుల వ్యవధిలో, నల్లరేగడి నేలల్లో 15-20 రోజుల వ్యవధిలో నీటి తడులను ఇవ్వాలి.

**కుసుమ :** వర్షాభావ పరిస్థితుల్లో వానాకాలం పంట నష్టపోయినప్పుడు ఒక మంచి ప్రత్యామ్నాయ పంటగా కుసుమ పంటను సాగు చేసుకోవచ్చు. అడవి పందుల బెడద ఎక్కువగా ఉంటే మొక్కజొన్న, వేరుశనగ బదులుగా కుసుమను నిర్భయంగా సాగు చేయవచ్చు. కుసుమను యాసంగిలో అక్టోబర్ రెండవ పక్షం నుండి నవంబర్ మొదటి పక్షం వరకు విత్తుకోవచ్చు. ఎకరానికి 4 కిలోల విత్తనం అవసరమవుతుంది. కిలో విత్తనానికి 3 గ్రా. కాప్టాన్ లేదా 1 గ్రా. కార్బండిజమ్ కలిపి విత్తనశుద్ధి చేయాలి. వరుసల మధ్య 45 సెం.మీ. వరుసల్లో మొక్కల మధ్య20 సెం.మీ. ఎడం ఉండేలా చూసుకోవాలి. దుక్కిలో 10-12 కిలోల యూరియా, 10 కిలోల భాస్వరాన్నిచ్చే ఎరువులను వేసుకోవాలి. భాస్వరాన్ని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వేసుకోవడం ఉత్తమం. గంధకం లభ్యత పెరగడం వలన నూనెశాతం పెరిగి అధిక గింజ దిగుబడిని పొందవచ్చు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ రూపంలో వేసుకున్నట్లయితే 70 కిలోలు అవసరం అవుతుంది. విత్తిన 30-40 రోజుల మధ్య 10-12 కిలోల యూరియాను పైపాటుగా వేసుకోవాలి. విత్తిన 20-35 రోజుల్లో కలుపు లేకుండా చూసుకోవాలి. పంట తొలి దశల్లో పేనుబంక ఆశించే అవకాశం ఉంటుంది. నివారణకు డైమిథోయేట్ 2.0 మి.లీ. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఎసిటామిప్రిడ్ 0.25 మిలీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. అక్టోబర్‌లో విత్తుకున్న కుసుమలో ఒత్తుగా ఉన్న మొక్కలను తీసివేసి పంటను పలుచన చేసుకోవాలి. ఇలా తీసివేసిన మొక్కలను ఆకుకూరగా వినియోగించవచ్చు.

**సోయాచిక్కుడు :** ప్రస్తుత పరిస్థితుల్లో ఈ మాసంలో సోయాచిక్కుడు పంట కోత, నూర్పిడి దశ నుండి కల్లాల్లో ఆరబెట్టుకునే దశలో ఉంది. పంటను మార్కెటింగ్ చేసుకునే దశలో గింజలో 8-12 శాతం తేమ, గ్రామస్థాయిలోనే జల్లెడ పట్టుకున్నట్లయితే ఎక్కువ మార్కెట్‌రేటు వచ్చే అవకాశం ఉంది. విత్తనోత్పత్తి చేసే రైతులు పంట కోతానంతరం ఎక్కువ రోజులు కుప్పలు పెట్టుకోకుండా వీలైనంత త్వరగా మనుషుల ద్వారా (లేదా) 300-400 ఆర్.పి.ఎం. నడిచే నూర్పిడి యంత్రాల ద్వారా నూర్పిడి చేసుకొని పంట అవశేషాలను / వ్యర్థాలను తీసివేసి నాణ్యమైన విత్తనాలను వేరుచేసి, 8-12 శాతం తేమ ఉండేవరకు ఆరబెట్టిన తర్వాత మాత్రమే పాలిథీన్ సంచులలో నిల్వ ఉంచుకోవాలి. విత్తనోత్పత్తి చేసే రైతులు / రైతు సంఘాలు, గింజలను ఆరబెట్టిన తర్వాత, మొలకశాతాన్ని సరిచూసుకోవాలి. 80 శాతం పైబడిన మొలక ఉన్న విత్తనాలను మాత్రమే మరల సీజన్‌కు దాచిపెట్టుకోవాలి. లేదా ఔట్ సోర్సింగ్ ఏజెన్సీకు / ప్రభుత్వ సంస్థలకు అప్పజెప్పాలి. ప్రభుత్వ రంగ సంస్థల ద్వారా సోయాచిక్కుడు పంట సబ్సిడీ ద్వారా లభ్యం కావడం లేదు. అలాగే ప్రైవేట్ సంస్థల ద్వారా అధిక ధరలో విత్తనాలు అమ్ముతున్నారు. కనుక తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యంగా ఉత్తర తెలంగాణ వ్యవసాయ మండలంలో ఈ పంట విత్తనోత్పత్తిని వర్షాకాలంతో పాటు వేసవి కాలంలో కూడా రైతులు అవసరాల దృష్ట్యా చేపట్టవచ్చు. దీని ద్వారా పంట పెట్టుబడి ఖర్చును తగ్గించుకునే అవకాశం ఉంది.

**అపరాలు :**

**పెసర / మినుము :** యాసంగిలో సెప్టెంబర్ రెండవ పక్షంలో విత్తిన పంటల్లో రసం పీల్చే పురుగులు ఆశిస్తే మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. తొలిదశలో విత్తిన 25-30రోజుల వరకు కలుపు లేకుండా చూడాలి. మిగులు తేమను, మంచు ఆధారంగా చేసుకుని లేదా 1-2 తేలికపాటి తడులిచ్చే నల్లరేగడి భూముల్లో శనగ పంటను పండించవచ్చు.

**కంది :** మధ్యకాలిక కంది రకాలు ఎదుగుదల దశలో, స్వల్పకాలిక రకాలు ఎదుగుదల లేదా మొగ్గ దశలో ఉంటాయి. రసం పీల్చే పురుగులైన పేనుబంక / పచ్చదోమ ఆశిస్తే వేపనూనె 5 మి.లీ., ఎసిఫేట్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసి నివారించాలి. స్వల్పకాలిక కంది పూతకు త్వరగా వస్తుంది కావున



ఎప్పటికప్పుడు శనగపచ్చ పురుగు, మారుకా మచ్చల పురుగు ఉధృతిని గమనిస్తూ మొగ్గ దశలో, పూత దశలో క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా నొవాల్యూరాన్ 1.0 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. వానాకాలంలో విత్తిన కంది పైరు పూత, పిందె దశలో ఉంటుంది. ఈ సమయంలో మారుకా మచ్చల పురుగు ఆశించే అవకాశం ఉంది.

**మారుకా మచ్చల పురుగు :** మారుకా మచ్చల పురుగు పూత, పిందె, ఆకులను గూడుగా చేసి లోపల ఉండి పూలు, పిందెలు తిని వేయడం ద్వారా నష్టాన్ని కలుగజేస్తుంది. పూత తొలి దశకు ముందే వేప సంబంధిత మందులు (వేప గింజల కషాయం 5 శాతం / వేప నూనె 0.05 శాతం) పిచికారీ చేసినట్లయితే ఈ పురుగు ఉధృతి తగ్గుతుంది. అలా కాక మారుకా పురుగు తొలి దశలో మొగ్గలను, పిందెలను ఆశించి నష్టపరుస్తుంది. ఈ దశలో క్లోరిపైరిపాస్ 2.5 మి.లీ. లేదా క్వినాల్‌ఫాస్ 2.0 మి.లీ. లేదా ఎసిఫేట్ 1.0 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. పైరులో గూళ్ళు ఎక్కువగా ఉన్నట్లయితే వెంటనే క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా నొవాల్యూరాన్ 1.0 మి.లీ. లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.0 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసి ఈ పురుగు నివారించవచ్చు. కందిలో అవసరం మేరకు అంతరకృషి చేస్తే తేమను నిలుపుకుని బెట్ట రాకుండా కాపాడుతుంది. బెట్ట పరిస్థితుల్లో 20 గ్రా. యూరియా లేదా 5 గ్రా. మల్టి-కె లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే పంటకు ఉపయోగకరంగా ఉంటుంది.

**శనగ :** శనగ పంట అక్టోబర్ నుండి నవంబర్ మొదటి పక్షంలో విత్తితే పూత, పిందె దశలో బెట్ట పరిస్థితులు, అధిక ఉష్ణోగ్రత సమస్య రాకుండా మంచి దిగుబడులు సాధించవచ్చు. శనగ పంటలో ఆఖరి దుక్కిలో ఎకరానికి 18 కిలోల యూరియా, 125 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ ఎరువులు వేయాలి. లేదా 50 కిలోల డై అమ్మోనియం ఫాస్ఫేట్ ద్వారా అందించవచ్చు. సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ వెయ్యడం ద్వారా మొక్కకు గంధకం కూడా అందుతుంది. ఎకరాకు 20 కిలోల జింక్ సల్ఫేట్ కూడా వాడాలి.

**విత్తనశుద్ధి :** శనగ విత్తనాన్ని విత్తేముందు 3 గ్రా. కార్బండిజమ్ లేదా 3 గ్రా. థైరం / కాప్టాన్ లేదా 1.5 గ్రా. లేదా 1.5 గ్రా. టెబ్యూకొనజోల్ లేదా 1.5 గ్రా. బినోమిల్, 10 గ్రా ట్రైకోడెర్మా పొడిని ఒక కిలో విత్తనానికి కలిపి విత్తనశుద్ధి చేయడం వల్ల మొక్క తొలి దశలో ఆశించే (నేల, విత్తనం ద్వారా వచ్చే) తెగుళ్ళను అరికట్టవచ్చు. మొదట శిలీంద్రనాశినితో విత్తనశుద్ధి చేసిన తరువాత ట్రైకోడెర్మా పొడితో విత్తనశుద్ధి చేయాలి. నేల నుండి సంక్రమించే తెగుళ్ళ ఉధృతిని తగ్గించుకోవడానికి విత్తనశుద్ధితో పాటు పశువుల ఎరువులో 10-15 రోజుల పాటు వృద్ధి చేసిన ట్రైకోడెర్మా విరిడిని (2కిలోల ట్రైకోడెర్మా విరిడి + 4 కిలోల వేపపిండి + 100 కిలోల పశువుల ఎరువు) పొలంలో ఆఖరి దుక్కిలో వేయాలి.

**విత్తే దూరం :** విత్తనాన్ని నేలలో పదునున్నప్పుడు చ.మీ.కు 33 మొక్కలు ఉండేలా అంటే 30 సెం.మీ. వరుసల మధ్య 10 సెంమీ. మొక్కల మధ్య దూరం ఉండేలా నాటుకోవాలి. మిషన్ కోతకు అనువైన నంద్యాల గ్రామ్-47 రకాన్ని మాత్రం చమీ.కు 44 మొక్కలుండేలా నాటుకోవాలి.

**కలుపు యాజమాన్యం :** విత్తిన రోజు నుండి 24-48 గంటల లోగా ఎకరాకు పెండిమిథాలిన్ 1-1.5 లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి. దీని ద్వారా మొదటి 30 రోజుల వరకు పంటలో కలుపు లేకుండా చూసుకోవచ్చు, అంతర కృషి ద్వారా కూడా కలుపును నివారించవచ్చు.

**అనువైన రకాలు :**

**శనగ :** జె.జి.-11, ఎన్.బి.ఇ.జి.-3, ఎన్.బి.ఇ.జి.-47, ఎన్.బి.ఇ.జి.-49, జె.ఎ.కె.ఐ.-9218, నంద్యాల శనగ-1, ఎన్.బి.ఇ.జి.-3లు దేశీయ రకాలుగా చెప్పవచ్చు.

**కాబూలీ రకాలు :** ఐ.సి.పి.వి-2 (శ్వేత), కె.ఎ.కె.-2, విహార్ (ఫూలేజి 95311), ఎం.ఎన్.కె.-1, ఎన్.బి.ఇ.జి.-119.

**విత్తన మోతాదు :** శనగ రకాలలో విత్తన బరువును బట్టి ఎకరానికి వేసుకోవాల్సిన విత్తన మోతాదు మారుతుంది. దేశీ రకాలను ఎకరానికి 35 కిలోలు, కాబూలీ రకాలను 40-50 కిలోల చొప్పున విత్తుకోవాలి.

**విత్తే దూరం :** 30×10 సెం.మీ.

**అంతర పంటలు :** శనగ పంట కొత్తిమీరతో 16:4 నిష్పత్తిలో అంతర పంటగా వేయవచ్చు.

**పత్తి :** ప్రస్తుతం మన రాష్ట్రంలో పత్తి పంట 120-140 రోజుల దశలో ఉంది. చాలా జిల్లాల్లో అధిక వర్షపాతం నమోదైంది. వర్షాలు ఎక్కువగా కురుస్తున్న ఈ సమయంలో పత్తిలో పూత, కాత తగ్గడం, పూత, పిందె, కాయ రాలడం, ఆకుమచ్చలు, కాయ నల్లగా మారి కుళ్ళు మొదలగునవి ఎక్కువగా కనిపిస్తాయి. వీటితో పాటు పత్తిలో తలమాడు తెగులు ఉధృతి కూడా ఎక్కువగా ఉంది. రాబోయే రోజుల్లో గులాబీ రంగు పురుగు సమస్య కూడా ఎక్కువగా వచ్చే అవకాశం ఉంది. అవసరాన్ని బట్టి ఈ సస్యరక్షణ, యాజమాన్య పద్ధతులను పత్తి సాగులో ఆచరించాలి.

- ప్రస్తుత సమయంలో పత్తిలో గులాబీ రంగు కాయ తొలిచే పురుగు కూడా ఆశించి అక్కడక్కడ నష్టం కలిగిస్తోంది. గులాబీ రంగు పురుగు ఉధృతి గమనించడానికి లింగాకర్షక బుట్టలను ఎకరానికి 4 చొప్పున పంటకి అడుగు ఎత్తులో ఉండే విధంగా అమర్చుకోవాలి. ఒక బుట్టలో వరుసగా మూడు రోజులు 7 లేదా 8 రెక్కల పురుగులు లేదా 10 శాతం గుడ్డి పూలు లేదా 10 శాతం గులాబీ రంగు పురుగు సోకిన కాయలు గమనించిన వెంటనే వేప నూనె 1500 పి.పి.ఎం. 5 మి.లీ. లేదా ప్రొఫెనోఫాస్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 1.5 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకుని గుడ్లను, పిల్ల పురుగులను నాశనం చేసుకోవచ్చు. అలాగే గుడ్డి పూలను ఎప్పటికప్పుడు ఏరివేసి నాశనం చేయాలి. రసాయన మందులను ఉదయం లేదా సాయంత్రం వేళల్లో పిచికారీ చేయాలి. పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే 2 మి.లీ. క్లోరిపైరిఫాస్ + సైపర్ మెత్రిన్ లేదా 0.4 మి.లీ. థయోమిథాక్సామ్ + లామ్డా సైహాలోత్రిన్ లేదా 0.4 మి.లీ క్లోరాంట్రానిలిప్రోల్ లేదా 0.5 గ్రా. ఇమామెక్టిన్ బెంజోయేట్ గాని మారుస్తూ పిచికారీ చేస్తుండాలి.
- పత్తిలో కాయకుళ్ళు తెగులు, బాక్టీరియా నల్లమచ్చ తెగులు, ఆల్టర్నేరియా ఆకుమచ్చ తెగులు, వర్టిసీలియా ఆకుమచ్చ తెగులు నివారణకు ప్రొపికొనజోల్ 1 మి.లీ. లేదా టెబుకొనజోల్ + ట్రైఫ్లోక్సిస్ట్రోబిన్ 0.6 గ్రా. పిచికారీ చేసుకోవాలి. బాక్టీరియా నల్లమచ్చ, కాయకుళ్ళు తెగులు నివారణకి క్రిసోక్సిమ్ మిథైల్ 1 మి.లీ. లేదా కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా. + స్ట్రెప్టోసైక్లిన్ 0.1 గ్రా. పిచికారీ చేసుకోవాలి. వర్టిసీలియం వడలు తెగులు సోకిన మొక్కల మొదళ్ళు చుట్టూ కాపర్ ఆక్సీక్లోరైడ్ 3 గ్రా.లేదా కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి వేర్లు పూర్తిగా తడిచే విధంగా పోయాలి.
- ప్రస్తుతం పత్తి పంటను పచ్చదోమ,తామర పురుగు ఆశించి నష్టపరిచే అవకాశం ఉంది. తామర పురుగు ద్వారా తలమాడు తెగులు వ్యాప్తి చెందే అవకాశం ఉంది. వీటి నివారణకి ఫిప్రోనిల్ 2 మి.లీ. లేదా ఫ్లోనికామిడ్ 0.3 గ్రా. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా డైఫెన్థయూరాన్ 1.25 గ్రా. లేదా సల్ఫాక్సాఫ్లోర్ 1 గ్రా. లేదా థయామిథాక్సామ్ 0.2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. కలుపు సమస్య వల్ల పత్తికి పిండినల్లి సోకే అవకాశం ఉంది. దీని నివారణకి ప్రొఫెనోఫాస్ 3 మి.లీ., శాన్డోవిట్ 1 మి.లీ. లేదా సర్ఫ్ పౌడర్ 1 గ్రా. కలిపి మొక్కంతా తడిచేటట్లు పిచికారీ చేసుకోవాలి.
- పూత, కాత రాలకుండా నివారించడానికి 5 లీటర్ల నీటికి 1 మి.లీ. చొప్పున ప్లానోఫిక్స్ ద్రావణాన్ని కలిపి 10 రోజుల వ్యవధిలో 2 సార్లు పిచికారీ చేయాలి. ఈ మందు పిచికారీలో పైన పోషకాలను ఏదైనా ఒక దానిని కలుపుకొని వాడుకుంటే బాగుంటుంది. ప్లానోఫిక్స్ ద్రావణాన్ని ఎకరానికి ఒకసారి 40 మి.లీ. కన్నా ఎక్కువ వాడకూడదు.
- అలాగే చలికాలంలో ఆకులపై బూడిద తెగులు లేదా మజ్జిగ తెగులు ఆశించి పంటను నష్టపరుస్తాయి. నివారణకు లీటరు నీటికి 3 గ్రా. నీటిలో కరిగే గంధకం లేదా 1 గ్రా. కార్బండిజమ్ లేదా 2 మి.లీ. హెక్సాకొనజోల్ లేదా 0.6 గ్రా. టెబ్యూకొనజోల్ + ట్రైఫ్లాక్సీస్ట్రోబిన్ లాంటి మందులను 1 లేదా 2 సార్లు మారుస్తూ 7-10 రోజులకొకసారి పిచికారీ చేయాలి.
- వర్షాలు కురుస్తున్న సమయంలో ఎప్పుడు పగిలిన పత్తిని అప్పుడే తొందరగా తీసే ప్రయత్నం చేయాలి. తద్వారా నష్టాన్ని తగ్గించుకోవచ్చు. ఏరిన పత్తిని ఇండ్లలో, ఇంటి ఆవరణలో తేమ శాతం 8 శాతం వచ్చే వరకు 2-3 రోజుల ఆరబెట్టి నిల్వ చేసుకోవాలి.

**చెరకు :** తెలంగాణ ప్రాంతంలోని చెరకు మిల్లులు అన్నీ కూడా నవంబర్ మాసంలో ప్రారంభిస్తారు. సాధారణంగా అత్యధిక చక్కెర కూడిక గల చెరకు రకాలను మాత్రమే ప్రారంభపు చెరకుగా గానుగాడడానికి అనుమతిస్తారు. ఈ పక్వ దశలో చెరకు పంటను చీడపీడలు ఆశించకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. చెరకు పక్వానికి వచ్చే సమయంలో నేలలో తేమ అధికంగా ఉన్నట్లయితే చెరకు తొందరగా పక్వాని రాక, సేంద్రియ ఆమ్లాలు ఎక్కువై, రసంలో పంచదార ఘనపదార్థాలు తక్కువగా ఉంటాయి. వర్షాలు ఆలస్యంగా వచ్చిన సంవత్సరాలలో చెరకు తోటలు కూడా ఆలస్యంగా పక్వానికి వస్తాయి. ఇలాంటప్పుడు రైతులు అక్టోబర్ నెల నుండి చెరకు పంట ఇచ్చే తడులు మధ్య అంతరం ఎక్కువ చేస్తే తొందరగా పక్వానికి వస్తాయి. పొలుసు పురుగు కణుపు ఏర్పడినప్పటి నుండి చెరకు నరికే వరకు పైరును ఆశిస్తుంది. నీటి ఎద్దడి పరిస్థితుల్లో ఎక్కువ నష్టం కలిగిస్తుంది. పొలుసు పురుగు ఆశించిన తోటల నుండి చెరకు విత్తనం సేకరించకూడదు. పొలుపు పురుగు వ్యాప్తి అరికట్టడానికి ఆకులు రెలచి, మొవ్వలో కనీసం 8 ఆకులు ఉంచి మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. ముఖ్యంగా రసం పీల్చే పురుగులు, దూదెకుల పురుగు, పిండినల్లి, పొలుపు పురుగు, పసుపు నల్లి ఉధృతి తగ్గాలంటే తప్పనిసరిగా పై 8 ఆకులు వదిలి పురుగులు ఆశించిన ఆకులను రెలచి వేయడం లేదా జడ చుట్టుకోవడం చేయడం వల్ల ఈ పురుగుల ఉధృతి తగ్గుతుంది. అంతే కాకుండా పిండినల్లి, పొలుసు పురుగులు ఎండకు, గాలికి బహిర్గతం కావడం వల్ల వాటి ఉధృతి కొంత వరకు తగ్గుతుంది. తోటకు జడ చుట్లు వేయడం వలన గాలి, వెలుతురు తగిలి రసం పీల్చే పురుగులు ఆశించే స్థాయి తగ్గడమే కాకుండా, పురుగు మందుల పిచికారీ చేపట్టడం సులభతరం అవుతుంది. పంట ఎదుగుదలను బట్టి జడచుట్లు వేసుకోవాలి. చెరకు పక్వానికి ముందే గానుగాడిస్తే పంచదార దిగుబడులు గణనీయంగా తగ్గుతాయి. అయితే చెరకు పంట పక్వతను గుర్తించడం ఆకులు పసుపు రంగుకు మారి, గడలు బాగా లావై, అక్కడక్కడ చిరుపగుళ్ళు ఏర్పడడం, కన్నులు బాగా ఉబ్బినట్లుండడం, చిట్ట చివర నాలుగైదు చెరకు ఖండాలు ఎదుగుదల తగ్గడం వంటివి ఉంటే చెరకు పక్వానికి వచ్చిందని నిర్ధారించుకోవచ్చు. ఇంతకంటే చెరకు పక్వతను బాగా గుర్తించాలంటే చెరకును రెండు సమాన ముక్కలుగా నరికి, పై సగభాగాన్ని, కింద సగ భాగాన్ని వేరువేరుగా గానుగాడించి ఈ రసంలోని ఘన పదార్థ పరిమాణం సమానంగా ఉంటే ఆ తోట పక్వానికి వచ్చినట్లు నిర్ధారించుకోవచ్చు.

(ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం సహకారంతో..)

**వ్యవసాయశాఖ తెలుగు వెబ్ సైట్ నుంచి వ్యవసాయ పాడిపంటలు సాఫ్ట్‌కాపీ డౌన్‌లోడ్ చేసుకోవచ్చు..**




వ్యవసాయశాఖ వెబ్‌సైట్ **http://vyavasayam.telangana.gov.in** ను చూడగలరు



# వాతావరణం - పంటల పరిస్థితి

డా.ఎస్.జి.మహదేవప్ప, సీనియర్ శాస్త్రవేత్త - అధిపతి,
వ్యవసాయ వాతావరణ పరిశోధనా కేంద్రం, వ్యవసాయ పరిశోధనా కేంద్రం, రాజేంద్రనగర్, ఫోన్. 040-29556164

భారత వాతావరణ విభాగం వారి సమాచారం ప్రకారం 2022లో నైరుతి రుతుపవనాలు కేరళలో మే 29 వ తేదీన సాధారణం కన్నా మూడు రోజులు ముందుగా భారత ఉపఖండంలోకి ప్రవేశించాయి. తెలంగాణ రాష్ట్రంలో నైరుతి రుతుపవనాలు జూన్ 13 వ తేదీన ప్రవేశించి జూన్ 16 వ తేదీన రాష్ట్రమంతటా విస్తరించాయి. రాష్ట్రంలో నైరుతి రుతుపవనాల కాలంలో (01.06.2022 నుండి 30.09.2022) సాధారణ వర్షపాతం 721.2 మి. మి. గాను 1098.8 మి.మి అనగా 52 శాతం సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయింది. నైరుతి రుతుపవనాలు రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల నుండి అక్టోబర్ 21వ తేదిన, అక్టోబర్ 23వ తేదిన పూర్తిగా నిష్క్రమించాయి.

రాష్ట్రంలో 01.10.2022 నుండి 31.10.2022 వరకు కురిసిన వర్షపాతాన్ని గమనించినట్లయితే సాధారణ వర్షపాతం 95.5 మి. మి. గాను 117.8 మి.మి అనగా సాధారణ వర్షపాతం కంటే 23 శాతం ఎక్కువ వర్షపాతం నమోదయింది. రాష్ట్రంలో వివిధ జిల్లాలో ఇప్పటివరకు నమోదైన వర్షపాతం ప్రకారం భద్రాద్రి కొత్తగూడెం, వరంగల్, హనుమకొండ, కరీంనగర్, సంగారెడ్డి, సిద్దిపేట, జనగాం, మేడ్చల్ మల్కాజ్ గిరి, హైదారాబాద్, రంగారెడ్డి, వికారాబాద్, మహబూబ్ నగర్, జోగులాంబ గద్వాల్, వనపర్తి, నాగర్ కర్నూల్, నల్గొండ, నారాయణపేట జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే ఎక్కువ వర్షపాతం నమోదయింది. ఆదిలాబాద్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, మహబూబాబాద్, రాజన్న సిరిసిల్ల, కామారెడ్డి, మెదక్, సూర్యాపేట, ఖమ్మం, ములుగు జిల్లలో సాధారణ వర్షపాతం నమోదయింది. కొమరంభీమ ఆసిఫాబాద్, మంచిర్యాల, నిర్మల్, నిజామాబాద్, జగిత్యాల, యదాద్రి భువనగిరి జిల్లాలో సాధారణ వర్షపాతం కంటే తక్కువ వర్షపాతం నమోదయింది.

రాష్ట్రంలో 2022లో వానాకాలంలో ఆహార పంటలు 72 శాతం, పప్పుదినుసులు 64 శాతం, నూనె గింజల పంటలు 91 శాతం, మొత్తం మీద 110 శాతం వరకు 1,36,03,798 ఎకరాల విస్తీర్ణంలో పంటలు సాగుచేశారు.

భారత వాతావరణ విభాగం న్యూఢిల్లీ వారి వాతావరణ ముందస్తు సూచనల ప్రకారం నవంబర్ మాసంలో గరిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం లేదా సాధారణం కంటే తక్కువగాను కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం లేదా సాధారణం కంటే ఎక్కువగా నమోదుకావచ్చునని తెలియజేశారు.

### వాతావరణాధారిత వ్యవసాయ సలహాలు :

- నీటి వసతి గల ప్రాంతాలలో యాసంగిలో శనగ, వేరుశనగ, జొన్న, పెసర, మినుము, ఆవాలు, కుసుమ పంటలను నవంబర్ 15వ తేది లోపు విత్తుకోవాలి.
- కందిలో పైటోఫ్తోరా ఎండు తెగులు, ఆకుమచ్చ తెగులు ఆశించడానికి అనుకూలం, తెగులు గమనించిన చోట వ్యాప్తి నివారణకు
- పైటోఫ్తోరా ఎండు తెగులు - 3 గ్రా. కాపర్-ఆక్సీ-క్లోరైడ్ మందును ఒక లీటరు నీటికి కలిపి మొక్క మొదళ్ళను పూర్తిగా తడపాలి.
- ఆకుమచ్చ తెగులు - 1 గ్రా. కార్బెండజిమ్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

- కందిలో ఆకుచుట్టు పురుగు, మారుక మచ్చల పురుగు, శనగపచ్చ పురుగు గమనించడమైనది. నివారణకు,
- ఆకుచుట్టు పురుగు - 1.6 మి.లీ. మోనోక్రోటోఫాస్ లేదా 2 మి.లీ. క్వినాల్ఫాస్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- మారుకా మచ్చల పురుగు - 2.5 మి.లీ. క్లోరిపైరిఫాస్ లేదా 0.75 మి.లీ. నోవోల్యూరాన్ మందును లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- శనగపచ్చ పురుగు నివారణకు, ఈ కింది సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి.
- శనగ పచ్చ పురుగు లార్వాలను తినడానికి అనుగుణంగా ఎకరాకు 10-15 పక్షి స్థావరాలను ఏర్పరచాలి.
- శనగ పచ్చ పురుగుల ఉనికిని గమనించడానికి ఎకరాకు 4 లింగాకర్షక బుట్టలను అమర్చాలి.
- పురుగు గుడ్లు, తొలిదశ లార్వాల నివారణకు, 5 శాతం వేపగింజల కషాయాన్ని పిచికారీ చేయాలి.
- కూరగాయ పంటలలో రసం పీల్చే పురుగులు గమనించినట్లైతే, నివారణకు 2 మి.లీ. డైమిథోయేట్ లేదా 1.5 గ్రా. ఎసిఫేట్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- కూరగాయల పంటలలో ఆకుమచ్చ తెగులు సోకడానికి అనుకూలం. తెగులు నివారణకు 1 గ్రా. కార్బెండజిమ్ లేదా 1 మి.లీ. ప్రోపికోనజోల్ మందును లీటరు నీటిలో కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.
- వంగలో కొమ్మ, కాయతొలిచే పురుగు గమనించారు. నివారణకు,
- లింగాకర్షక బుట్టలను అమర్చి పురుగు ఉధృతిని పర్యవేక్షించుకోవాలి.
- పురుగు సోకిన కొమ్మలను తుంచి నాశనం చేయాలి.
- 2 మి.లీ. ప్రొఫెనోఫాస్ లేదా 0.4 గ్రా. ఇమమెక్టిన్ బెంజోయేట్ మందును ఒక లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- కూరగాయ పంటలలో పొగాకు లద్దె పురుగు గమనించినట్లైతే, నివారణకు 1.25 మి.లీ. నోవాల్యూరాన్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేయాలి.
- మిరపలో బాక్టీరియా ఆకుమచ్చ తెగుళ్ళు ఆశించే అవకాశం ఉంది. దీని నివారణకు, 30 గ్రా. కాపర్ఆక్సిక్లోరైడ్ + 1 గ్రా. ప్లాంటమైసిన్ మందును 10 లీటర్ల నీటికి కలిపి వారం వ్యవధితో రెండుసార్లు పిచికారీ చేయాలి.

## రాష్ట్రంలో నిషేధింపబడిన క్రిమి సంహారక మందుల జాబితా

ఈ దిగువ పేర్కొనబడిన క్రిమి సంహారక మందులు రాష్ట్రంలోని పురుగు మందుల పరీక్షా కేంద్రాలలో నాసిరకంగా నమోదు అయ్యాయి. అందువలన కింద సూచించిన తయారీ కంపెనీల బ్యాచ్ నెంబర్లు గల క్రిమి సంహారక మందులు నిల్వ చేయడం, అమ్మడం నిషేధించాం. రైతులు ఈ విషయాలను గమనించాలి.

| క్ర.సం | కంపెనీ పేరు | నాసిరకంగా గుర్తించిన పురుగుమందు | బ్యాచ్ నెం. |
|---|---|---|---|
| 1. | ఇన్సెక్టిసైడ్ ఇండియా లిమిటెడ్ | ఎసిటామిప్రిడ్ 20 శాతం ఎస్.పి. (ట్రేడ్ నేమ - షార్ప్) | ఎస్.0264 |
| 2. | సోలార్ క్రాప్ సైన్సెస్ | మోనోక్రోటోఫాస్ 36 శాతం ఎస్.ఎల్. (ట్రేడ్ నేమ్ - సోలాబాన్ | ఎల్.ఎ.07 |
| 3. | శ్రీకర్ బయోటెక్ ప్రైవేట్ లిమిటెడ్ | లామ్డాసైహలోత్రిన్ 5 శాతం ఇ.సి.(ట్రేడ్‌నేమ్ - పాజిట్రాన్) | 1052 |
| 4. | మహారాష్ట్ర బయో ఫెర్టిలైజర్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ | గ్లైఫోసేట్ 41 శాతం ఎస్.ఎల్. | 0బి02 |
| 5. | దాల్వమ్ ప్రోసైన్సెన్ ప్రైవేట్ లిమిటెడ్ | హెక్సాకొనజోల్ 5 శాతం ఎస్.సి. | పి.ఎల్.యు. 04- 2021 |



## కవర్‌పేజీల కథనాలు..

**మొదటి కవర్ - ఆయిల్ పామ్ సాగు పురోగతి, నూనెగింజల సాగు, యాసంగి పంటలపై వ్యవసాయ శాఖ మంత్రి సమీక్ష**

2022 అక్టోబర్ 21న హైదరాబాద్ రెడ్ హిల్స్ ఉద్యాన శిక్షణాకేంద్రంలో ఆయిల్ పామ్ సాగు పురోగతి, నూనెగింజల సాగు, యాసంగి పంటలపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి సమీక్షించారు. ఈ సమావేశంలో వ్యవసాయ శాఖ కార్యదర్శి ఎం.రఘునందన్ రావు, ఐ.ఎ.ఎస్., ఆయిల్ ఫెడ్ చైర్మన్ రామకృష్ణారెడ్డి, ఉద్యానశాఖ డైరెక్టర్ హన్మంతరావు, వ్యవసాయ శాఖ ప్రత్యేక కమిషనర్ హనుమంత్ కె.జెండగే, ఐ.ఎ.ఎస్., ఆయిల్ ఫెడ్ ఎండీ సురేందర్, వ్యవసాయ అదనపు సంచాలకులు కె.విజయ్‌కుమార్, అన్ని జిల్లాల ఉద్యాన, వ్యవసాయ అధికారులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి మాట్లాడుతూ– సుస్థిర వ్యవసాయం ప్రభుత్వ లక్ష్యం. రైతుల ఆదాయం పెరగాలి, పెద్దఎత్తున ఉపాధి కల్పన జరగాలనన్నది మన ముఖ్యమంత్రి ఆకాంక్ష. కాలానుగుణంగా అవసరమైన పంటల సాగును ప్రోత్సహించాలి. నూనెగింజల సాగు ప్రోత్సాహంలో భాగంగా ప్రధానమైన ఆయిల్ పామ్ సాగును పెంచాలని ప్రభుత్వం నిర్ణయించి ముందుకు సాగుతున్నది. 20 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యం.. దీనిమూలంగా కొన్ని వేల కోట్లు రాష్ట్ర ఆదాయం పెరగడమే కాకుండా దాని ఉప ఉత్పత్తులు, వివిధ రకాల పరిశ్రమల ఏర్పాటుతో ఉపాధి పెరుగుతుంది. ఈ సంవత్సరం 1.78 లక్షల ఎకరాలలో ఆయిల్ పామ్ సాగు లక్ష్యంగా పెట్టుకున్నాం. అధిక వర్షాలు, ఇతర అననుకూల వాతావరణ పరిస్థితుల కారణంగా, ఇప్పటివరకు 30,849 ఎకరాలలో సాగు మొదలయింది. వచ్చే మార్చి నాటికి 1.78 లక్షల ఎకరాల లక్ష్యం చేరుకోవాలి. ఆయిల్ పామ్ సాగు ప్రోత్సాహంతో వంద శాతం ఫలితాలు సాధించే దిశగా కృషిచేయాలి. ఉద్యాన, వ్యవసాయ అధికారులు, ఆయా జిల్లాలు కేటాయించిన ఏజెన్సీలు సమన్వయంతో పనిచేయాలి. ఆయిల్ పామ్ సాగు చేసే రైతుల ప్రోత్సాహం, సూక్ష్మ సేద్య పరికరాల కొరకై ప్రభుత్వం నిధులను అందుబాటులో ఉంచింది. ప్రభుత్వం అందించే సబ్సిడీని వెనువెంటనే రైతులకు అందేలా చూడాలి. జిల్లాల వారీగా ఉద్యాన, వ్యవసాయ అధికారులు సంయుక్త సమావేశాలు నిర్వహించి సాగు యోగ్యమైన భూమి, పంటల సాగు వివరాలు, ప్రోత్సహించాల్సిన పంటలపై చర్చించాలి. ప్రతి పది రోజులకు సమావేశాలు నిర్వహించి సమస్యలపై కూలంకషంగా చర్చించి ప్రణాళికలు రూపొందించుకోవాలి. ఆయిల్ పామ్ నర్సరీల నిర్వహణ నిబంధనల ప్రకారం కొనసాగుతున్నది, లేనిది పరిశీలించాలి. ఆయిల్ పామ్ మొక్కలు నాటేటప్పుడు తగినన్ని ఎరువులు వేసేలా రైతులకు అవగాహన కల్పించాలి. ముఖ్యంగా సేంద్రీయ ఎరువులు వేసే విధంగా ప్రోత్సహించాలి. ప్రతి రైతు వద్ద ఒక డైరీని ఏర్పాటు చేసి ఆయిల్ పామ్ ఇతర పంటల సాగుకు సలహాలు అందించాలి .. నిరంతరం పర్యవేక్షణ చేయాలి. కంపెనీలు ప్రతి వెయ్యి ఎకరాలకు ఒక సిబ్బందిని నియమించుకోవాలి. ఈ సంవత్సరం లక్ష్యం చేరుకోవడంతో పాటు, 2023–24, 2024–25 సంవత్సరాలకు కావలసిన మొక్కలను కూడా ప్రణాళికా బద్ధంగా రైతులకు సరఫరా చేయాలి. నిర్ణీత లక్ష్యం చేరుకోవడంలో ఎలాంటి సమస్యలున్నా ప్రభుత్వం దృష్టికి తీసుకురావాలి. అంతర పంటలు వేయించడానికి, ప్రభుత్వం ఇచ్చే సబ్సిడీని రైతులకు అందేలా చూడాలి. నాలుగేళ్ల నుండి దిగుబడి మొదలై ఆదాయం వస్తుందని రైతులకు స్పష్టంగా వివరించాలి. ఆయిల్ పామ్ సాగుకు ఉత్సాహంగా ఉన్న రైతులకు వెంటనే డ్రిప్, ప్లాంట్ మెటీరియల్ అందజేయాలి. ఆయిల్ పామ్ సాగుపై అవగాహన కల్పించేందుకు క్షేత్రస్థాయి పర్యటనలు ఏర్పాటు చేయాలి. యాసంగిలో పత్తి సాగు వైపు రైతులను నడిపించాలి .. క్లస్టర్ల వారీగా ఉత్సాహంగా ఉన్న రైతులను గుర్తించాలి.. అవగాహన సదస్సులు నిర్వహించాలి. యాసంగిలో శనగలు, వేరుశనగ, మొక్కజొన్న, నువ్వులు, ఆవాలు, ఇతర అపరాలు, ఆముదం సాగును ప్రోత్సహించాలని అన్నారు.



## రెండవ కవర్ - రైతు అవగాహన సదస్సు

2022 అక్టోబర్ 15న రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం మన్నెగూడ బీఎంఆర్ సార్థ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించిన రైతు అవగాహన సదస్సులో రాష్ట్ర ఐటీ శాఖామాత్యులు కేటీఆర్, మంత్రులు సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి, సబితా ఇంద్రారెడ్డి, ఎమ్మెల్యేలు గువ్వల బాలరాజు, మంచిరెడ్డి కిషన్ రెడ్డి, టెస్కాబ్ చైర్మన్ రవీందర్ రావు, గిడ్డంగుల చైర్మన్ సాయి చంద్, సాట్స్ చైర్మన్ వెంకటేశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెండవ కవర్ - పత్తి కొనుగోళ్ళ సమీక్షా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి

2022 అక్టోబర్ 11న హైదరాబాద్ హాకా భవన్‌లో నిర్వహించిన 2022 పత్తి కొనుగోళ్ల సమీక్షా సమావేశంలో రాష్ట్ర వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి పాల్గొన్నారు. మార్కెటింగ్ శాఖ అదనపు సంచాలకులు లక్ష్మణుడు, రవికుమార్, సీసీఐ జనరల్ మేనేజర్ అమర్ నాథ్ రెడ్డి, జాయింట్ డైరెక్టర్ మల్లేశం, బ్రాంచ్ మేనేజర్లు బ్రిజేష్ కుమార్, మహేశ్వర్ రెడ్డిలు, జిన్నింగ్ మిల్లుల అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్ రెడ్డి, కార్యదర్శి రమేష్, ఇతర అధికారులు హాజరయ్యారు. ఈ సందర్భంగా వ్యవసాయ మంత్రి మాట్లాడుతూ - పత్తి కొనుగోళ్లకు సన్నద్ధం కావాలి. రాష్ట్రంలో 50 లక్షల ఎకరాలలో పత్తి సాగు అయ్యింది. అననుకూల వాతావరణ పరిస్థితులలోనూ 50 లక్షల ఎకరాలలో సాగుచేయడం గమనార్హం. వాతావరణ పరిస్థితుల నేపథ్యంలో దేశంలో, రాష్ట్రంలో పత్తి సరాసరి దిగుబడి తగ్గినా, జాతీయ, అంతర్జాతీయ డిమాండ్ నేపథ్యంలో పత్తికి మంచి ధర లభించే అవకాశం ఉంది. ప్రస్తుతం మార్కెట్‌లో క్వింటాలు పత్తి ధర సుమారు రూ.8 వేలు ఉన్నది.. అయినప్పటికీ రైతులకు మద్దతుధర రూ.6380కు పైగా లభించే విధంగా మార్కెటింగ్ శాఖ, సీసీఐ అధికారులు చర్యలు తీసుకోవాలి. ప్రస్తుత ప్రపంచవ్యాప్త పరిస్థితులు చూస్తుంటే రాబోయే కాలంలో పత్తికి మరింత డిమాండ్ పెరిగే అవకాశం ఉన్నందున రైతులు పత్తి సాగు పెంచే దిశగా అడుగులు వేయాలి. జిన్నింగ్ మిల్లుల యాజమాన్యాలు పత్తి కొనుగోళ్లలో సంపూర్ణంగా భాగస్వాములు కావాలి. ఇప్పటికే 313 జిన్నింగ్ మిల్లులను నోటిఫై చేయాలని గుర్తించి జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు వెళ్లాయి. 121 వ్యవసాయ మార్కెట్ యార్డులను సీసీఐ కొనుగోలు కేంద్రాలుగా ప్రతిపాదించారు. సీసీఐ కొనుగోలు కేంద్రాల్లో సాఫ్ట్ వేర్, ఎలక్ట్రానిక్ పరికరాలు, తేమ కొలిచే యంత్రాలు ఏర్పాటు చేయాలి, అవసరమైన సిబ్బందిని మార్కెటింగ్ శాఖ వెంటనే నియమించాలి. ప్రతి కొనుగోలు కేంద్రం వారానికి ఆరు రోజులు పనిచేసే విధంగా సీసీఐ మేనేజర్లు ప్రణాళిక సిద్ధం చేయాలి. పత్తి కొనుగోళ్లను పరిశీలించేందుకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో కమిటీల ఏర్పాటుకు ఆదేశాలు జారీ చేశారు. జిన్నింగ్ మిల్లర్లు అందరం సీసీఐ టెండర్లలో విధిగా పాల్గొంటామని సానుకూలత వ్యక్తం చేశారు. పత్తి నాణ్యత పరీక్షించడానికి మార్కెటింగ్ శాఖ ఆధ్వర్యంలో ప్రయోగశాల నిర్మించడానికి ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలి. దీనివల్ల రాబోయే కాలంలో నాణ్యతపరంగా రైతులకు మంచి ధరతో పాటు జిన్నింగ్ మిల్లులకు మేలు జరుగుతుంది. సీసీఐ వద్ద జిన్నింగ్ మిల్లులకు ఉన్న సమస్యలను వెంటనే పరిశీలించాలని సీసీఐకి మంత్రి సూచించారు. దీనికి సిసిఐ సానుకూలంగా స్పందించింది.

## వ్యవసాయశాఖ మంత్రి - మాట

ఉద్యానసాగు సగటులో తెలంగాణ టాప్. మామిడి విస్తీర్ణంలో 3.21 లక్షల ఎకరాలతో 8వ స్థానం.. ఉత్పత్తిలో దేశంలో నాలుగవ స్థానం. మామిడి ఉత్పాదకతలో జాతీయ సగటు హెక్టారుకు 8.17 మెట్రిక్ టన్నులు .. తెలంగాణ సగటు 9.24 మెట్రిక్ టన్నులు. మిరపసాగులో 3.88 లక్షల ఎకరాలతో 6.51 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో దేశంలో రెండోస్థానం. ఉత్పాదకతలో మిరప జాతీయ సగటు 3.77 మెట్రిక్ టన్నులు .. తెలంగాణ సగటు 5.67 మెట్రిక్ టన్నులు. 86 వేల ఎకరాలలో పసుపుసాగుతో

దేశంలో రెండో స్థానం .. 2.2 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో 5వ స్థానం. కూరగాయల ఉత్పాదకతలో జాతీయ సగటు హెక్టారుకు 18.79 మెట్రిక్ టన్నులు .. తెలంగాణ సగటు 24.77 మెట్రిక్ టన్నులు. ఆయిల్ పామ్ సాగులో 20 లక్షల ఎకరాలలో సాగు లక్ష్యంగా ఈ ఏడాది చివరి వరకు విస్తీర్ణంలో అగ్రస్థానానికి చేరుకోనున్న తెలంగాణ. ఆయిల్ పామ్ ఉత్పత్తిలో ఇప్పటికే 3.61 లక్షల మెట్రిక్ టన్నుల ఉత్పత్తితో దేశంలో రెండోస్థానం. మన ముఖ్యమంత్రి వ్యవసాయ అనుకూల విధానాలతో రైతుబంధు, రైతుబీమా, సాగునీరు, ఉచిత కరంటు, సూక్ష్మ సేద్యానికి సబ్సిడీ, ఉద్యాన పంటల సాగుకు ప్రోత్సాహంతో అద్భుతాలు సాధిస్తున్న రైతాంగం. మారుతున్న ఆహారపు అలవాట్లకు అనుగుణంగా జాతీయ, అంతర్జాతీయ డిమాండ్ ప్రకారం వైవిధ్యమైన పంటల సాగుతో మరిన్ని సాధించే అవకాశం. ప్రజల పోషకభద్రత పెంచడానికి ఉద్యానసాగుకు ప్రభుత్వ ప్రోత్సాహం. రాబోయే కాలంలో రానున్న పంట ఉత్పత్తులను దృష్టిలో పెట్టుకుని కోహెడ మార్కెట్ లో 200 ఎకరాలలో అత్యాధునిక వసతులు. ఎగుమతులకు అనుగుణంగా వేపర్ హీట్ ట్రీట్ మెంట్ ప్లాంటు, ఇర్రేడియేషన్ ప్లాంటు, కోల్డ్ స్టోరేజీలు ఏర్పాటు చేయనున్నారు. పోషక అవసరాలకు అనుగుణంగా నెలవారీ డిమాండ్ మేరకు కూరగాయల సాగుకు చర్యలు. డిమాండ్‌కు తగిన విధంగా రైతులను మరింత ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం రైతు అనుకూల విధానాలను అవలంబించాలి. కేంద్రం పేరుకు వ్యవసాయ మౌలిక సదుపాయాల నిధిని ప్రకటించినా అది ఆచరణాత్మకంగా లేదు.

(మూలం : వ్యవసాయశాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి గారి ఫేస్‌బుక్ పేజీ నుంచి..)

## వ్యవసాయశాఖ ఇంగ్లీష్ వెబ్ సైట్




ఇంగ్లీష్ వెబ్‌సైట్ **http://agri.telangana.gov.in**

02 నవంబర్ 2022 నాటికి ఇంగ్లీష్ వెబ్‌సైట్ సందర్శకుల సంఖ్య : 6,12,867

# వరి తరువాత యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలు

డా.ఎం.పరిమళ్ కుమార్, డా.ఎన్.నళిని, కె.మమత, డా.కె.శ్రీధర్, డా.ఎం.గోవర్ధన్, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలెం

1960-61లో భారతదేశంలో వరి ఉత్పత్తి కేవలం 34.6 మిలియన్ టన్నులు మాత్రమే ఉండేది. కానీ పొట్టి రకాల సాగు, అధిక దిగుబడులు ఇచ్చే వంగడాలు, అధిక ఎరువుల వినియోగం వలన 2020-21లో ఉత్పత్తి 122.3 మిలియన్ టన్నుల వరకు పెరిగింది. కానీ భూమిలో సారం తగ్గిపోవడం, సిఫారుసు చేసిన ఎరువుల మోతాదు కంటే అధికంగా ఎరువుల వాడకం వలన సమస్యాత్మక నేలలు ఏర్పడడం, మారుతున్న వాతావరణ పరిస్థితుల వలన కొత్త చీడపీడలు ఆశించడం వలన గత దశాబ్ద కాలంగా వరి ఉత్పాదకత పెరగకుండా స్థిరంగా ఉంది.

ఈ పరిస్థితులను అధిగమించడానికి వరి తర్వాత యాసంగిలో వరికి బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేసుకోవడం వలన అధిక దిగుబడులతో పాటు ఉత్పాదకత పెరుగుతుంది.

ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలెంలో 2019, 2020లో నమోదు అయిన పరిశోధనా ఫలితాల ఆధారంగా వరి తరువాత ఎర్ర చల్కా భూముల్లో వేసిన వేరుశనగ, పొద్దుతిరుగుడు, నువ్వులు, మొక్కజొన్న, గడ్డిజొన్న, అతి స్వల్పకాలిక కంది, ఆముదం పంటలో వరి - వేరుశనగ, వరి - ఆముదం పంటలు వరి తర్వాత వరి (వరి-వరి) పంటతో పోల్చి చూస్తే అధిక దిగుబడులు వచ్చాయి.



**పరిశోధనా ఫలితాల ఆధారంగా వరి తర్వాత యాసంగిలో ప్రత్యామ్నాయ పంటల దిగుబడి :**

| పంట | దిగుబడి (క్వి/హె) | స్థూల ఆదాయం (రూ) |
|---|---|---|
| వేరుశనగ | 2341 | 1,23,428 |
| పొద్దుతిరుగుడు | 815 | 47,962 |
| నువ్వులు | 593 | 40,650 |
| మొక్కజొన్న | 3965 | 73,352 |
| గడ్డిజొన్న | 3156 | 64,716 |
| మెంతి బాజ్రా | 25881 | 50,468 |
| అతి స్వల్పకాలిక కంది | 412 | 24,720 |
| ఆముదం | 2101 | 94,545 |

**వర్షాకాలంలో వరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు (యాసంగిలో ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవాడానికి, వర్షాకాలంలో వేసిన వరిలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు):**

- ❖ వరిలో దీర్ఘకాలిక రకాలు కాకుండా స్వల్పకాలిక / మధ్య కాలిక రకాలను వేసుకోవాలి.
- ❖ వరి తర్వాత ప్రత్యామ్నాయ పంటలు వేసుకోవడానికి వీలుగా, సెప్టెంబర్ ఆఖరి వారం లేదా అక్టోబర్ మొదటి వారం వరకు వరి కోతలు ముగించుకునేట్లు వరిని జూన్ - జూలై నెలలోనే వేసుకోవాలి.
- ❖ సాంప్రదాయ పద్ధతిలో సాగుచేసిన వరి కంటే నేరుగా వెదజల్లే పద్ధతి ద్వారా వేసిన వరి తర్వాత ప్రత్యామ్నాయ పంటలు వేసుకుంటే అధిక దిగుబడులు పొందవచ్చు.

**వరి తర్వాత యాసంగి ఆరుతడి పంటలకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు :**

- ❖ వరి పంట కోత తరువాత గొర్రు సహాయంతో కానీ లేదా రోటోమల్చర్ సహాయంతో గడ్డిని తొలగించాలి. లేదా చిన్న చిన్న ముక్కలుగా చేయాలి.

➡

# ఎర్ర జొన్న విత్తనోత్పత్తిలో మెళకువలు

డా.పి.ఝాన్సీరాని, డా.జి.వేణుగోపాల్, కె.నాగస్వాతి, డా.కె.రుక్మిణి దేవి, వ్యవసాయ పరిశోధనా స్థానం, మధిర

తెలంగాణ రాష్ట్రం విత్తనోత్పత్తికి అనువైన ప్రాంతం కావడం వలన వివిధ రకాల పంటల విత్తనోత్పత్తి 100 శాతం సంకర జొన్న రకం విత్తనం మన రాష్ట్రంలో ఉత్పత్తి అయి సరఫరా అవటం గమనార్హం.

ప్రధానంగా నిజామాబాద్ జిల్లాల్లోని ఆర్మూర్, బాల్కొండ ప్రాంతాలతో పాటు ఆదిలాబాద్ జిల్లాలోని భోదన్, నిర్మల్ జిల్లాలోని భైంసా, జగిత్యాల జిల్లాలోని మెట్‌పల్లి ప్రాంతాల్లో విత్తనోత్పత్తి చేస్తున్నారు.

విత్తనోత్పత్తిలో ప్రధానంగా విత్తేటప్పుడు, పంట సమయంలో ఈ కింద పేర్కొన్న విధంగా కొన్ని జాగ్రత్తలు పాటించాలి.

**విత్తే సమయం :** మన ప్రాంతంలో సెప్టెంబర్ రెండవ వారం నుండి అక్టోబర్ చివరి వారం వరకు హైబ్రిడ్ విత్తనోత్పత్తికి అనుకూలమైన సమయం. ఆడ, మగ వరుసల కాలపరిమతిలో తేడాను బట్టి ఒకే రోజు కానీ లేదా వివిధ రోజుల తేడాతో నిపుణుల సలహాలు తీసుకొని విత్తుకోవాలి.

**క్షేత్రం - నేలలు :** విత్తనోత్పత్తికి ఎంచుకున్న క్షేత్రంలో క్రితం పంట జొన్న అయి ఉండరాదు, లేకపోతే క్రితం పంట విత్తనాలు మొలకెత్తి జన్యు స్వచ్ఛతను దెబ్బతీసే అవకాశం ఉంది. అడవి జొన్న, స్ట్రైగా వంటి కలుపు మొక్కలు లేని సారవంతమైన నేలలు విత్తనోత్పత్తికి అనువైనవి.

**వరుసల నిష్పత్తి - విత్తన మోతాదు :** ఆడ, మగ వరుస క్రమాలను 8:2 లేదా 10:2 నిష్పత్తిలో విత్తుకోవాలి. విత్తన క్షేత్రం చుట్టూ నాలుగు వైపులా మగ



- ట్రాక్టర్ కల్టివేటర్ సహాయంతో రెండు సార్లు, తరువాత రోటోవేటర్‌తో దున్నినట్లయితే ఆరుతడి పంటలకు మంచి మొలక శాతం, పంట దిగుబడులు పొందవచ్చు.
- వరి కొయ్యలను మొలకెత్తకుండా, గడ్డిజాతి కలుపును నియంత్రించుకోవడానికి వేస్ట్ డీకంపోజర్ లేదా సింగిల్ సూపర్ ఫాస్ఫేట్‌ను వేసుకోవాలి.
- పంట కీలక దశలలో నీటి ఎద్దడి లేకుండా చూసుకోవాలి.
- విత్తే సమయానికి ముందే నాణ్యమైన విత్తనాన్ని, పంటకు అవసరమైన ఎరువులు, కలుపు మందులు, కీటక నాశునులను సిద్ధపరచుకోవాలి.

**వరి తర్వాత ప్రత్యామ్నాయ పంటల వలన లాభాలు :**

- వరితో పోల్చినప్పుడు ఒక ఎకరా వరికి అవసరమైన నీటితో 2-3 ఎకరాలు ఆరుతడి పంటలు పండించుకోవచ్చు.
- పంట మార్పిడి వలన చీడపీడల ఉధృతి తగ్గించవచ్చు.
- భూసారం పెరుగుతుంది.

# యాసంగి పంటలలో గంధకం ఆవశ్యకత

ఫిర్దోజ్ శహన, సౌందర్య బి, బాలాజీ నాయక్ బి, శేరి వైష్ణవ్,
ప్రాంతీయ చెరకు, వరి పరిశోధనా స్థానం, రుద్రూరు, నిజామాబాద్

మొక్కలకు నత్రజని భాస్వరం, పోటాష్ తరువాత గంధకం 4వ ప్రధాన పోషకంగా గుర్తించారు. గంధక అవసరం పంట ప్రత్యేక లక్షణాల పెంపుకు చాలా అవసరం. ఉదా..

- నూనె జాతి పంటలలో నూనె శాతం పెంపొందిస్తుంది.
- మిరపలో ఘాటు తనానికి
- పత్తిలో పింజె పొడవు పెంచడానికి
- వరిలో నూక శాతం తగ్గించడానికి
- చెరుకులో చక్కెర శాతం పెంచుతుంది.

**వివిధ పంటలలో వేసుకోవలిసిన గంధక మోతాదు :**

శనగ – 40 కిలోలు / హెక్టారుకు ఆఖరి దుక్కిలో

ఆవాలు – 25 కిలోలు / హెక్టారుకు ఆఖరి దుక్కిలో

వేరుశనగ – 500 కిలోల జిప్సం / హెక్టారుకు ఆఖరి దుక్కిలో

పొద్దుతిరుగుడు – 140 కిలోల జిప్సం / హెక్టారుకు ఆఖరి దుక్కిలో

చెరుకు – 25 కిలోలు / హెక్టారుకు ఆఖరి దుక్కిలో

వరి – 20 కిలోలు / హెక్టారుకు ఆఖరి దుక్కిలో (వరి గడ్డిని కాల్చకుండా ఎకరానికి 2 టన్నుల చొప్పున వరిగడ్డిని నేలలో కలియదున్నితే 20 కిలోల గంధకం అందుతుంది.

వరుసక్రమాలను విత్తుకున్నట్లయితే పరాగ రేణువుల లభ్యత అధికంగా ఉండి విత్తన దిగుబడి పెరిగే అవకాశం ఉంది. విత్తన మోతాదు ఒక హెక్టారుకు ఆడ వరుస క్రమాలను 9.5–12 కిలోల మగ వరుస క్రమాలకు 2.5–3.0 కిలోలు సరిపోతుంది.

**అంతర దూరం :** గరిష్ట జన్యుస్వచ్ఛత గల హైబ్రిడ్ విత్తనం పండించాలంటే విత్తనోత్పత్తి క్షేత్రం, జొన్న పంట క్షేత్రాలు, ఇతర జొన్న హైబ్రిడ్ క్షేత్రాల నుండి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. అడవి జొన్న ఉన్న క్షేత్రాల నుండి కనీసం 200 మీటర్ల దూరం పాటించాలి. లేకపోతే రకాల పుప్పొడి రేణువులు ఆడ వరుస క్రమాలతో ఫలదీకరణ చెంది జన్యుస్వచ్ఛత కోల్పోతుంది.

**ఏక కాలంలో పుష్పించడం :** ఆడ, మగ వరుసల మధ్యన పూత వ్యత్యాసం గమనించినట్లయితే, ఆలస్యంగా పూతకు ఉన్న వరుస క్రమాలపై 1 శాతం యూరియా ద్రావణాన్ని పూత ప్రథమాంకుర దశలో 3–5 సార్లు రోజు విడిచి రోజు పిచికారీ చేయాలి. రెండు వరుస క్రమాల పూత సమయంలో ఎక్కువ తేడా ఉన్నట్లయితే ముందుగా పూతకు వచ్చే వరుస క్రమాన్ని సరైన సమయంలో రటూనింగ్ చేయడం ద్వారా పూత సమయంలోని తేడాలను తగ్గించవచ్చు.

**క్షేత్ర తనఖీ, బెరకుల ఏరివేత :** జన్యుస్వచ్ఛత కాపాడడం కోసం విత్తనోత్పత్తి క్షేత్రంలో బెరకులను గుర్తించి ఏరివేయడం చాలా ముఖ్యమైనది. సాధారణంగా బెరకులు ఏరివేత మూడు దశల్లో చేయాలి.

**ఎర్ర జొన్న విత్తన నాణ్యత ప్రమాణాలు :**

| నాణ్యత ప్రమాణం | మూల విత్తనం | ధృవీకరణ విత్తనం |
|---|---|---|
| భౌతిక స్వచ్ఛత (క) (శాతం) | 97 | 97 |
| వ్యర్థ పదార్థం (గ) (శాతం) | 3 | 3 |
| ఇతర పంట విత్తనాలు (గ) | 5/ కిలో | 10/కిలో |
| కలుపు విత్తనాలు (గ)5/కిలో | 10/కిలో | |
| ఇతర గుర్తించదగ్గ రకాలు (గ) | 10 /కిలో | 20/కిలో |
| మొలక శాతం (క) (శాతం) | 75 | 75 |
| తేమ శాతం నార సంచులు(గ) | 12 | 12 |
| తేమ శాతం గాలి చొరబడని సంచులు (గ) | 8 | 8 |

క– కనిష్టం, గ– గరిష్టం

## పత్తి పంటను కాపాడుకోండి ఇలా

ఫిర్దోజ్ శహన, స్వాతి, సాయిచరణ్, సౌందర్య, ప్రాంతీయ చెరుకు - వరి పరిశోధనా స్థానం, రుద్రూర్



ప్రస్తుతం తెలంగాణ రాష్ట్రంలో వర్షాలు తగ్గి వానకాలంలో వేసిన పంటలు వేగంగా ఎదుగుతున్నాయి. జూన్ 2022 నుండి ఆగష్టు 17వ తేది వరకు దాదాపు 817.5 మి మీ ల వర్షపాతం నమోదైంది. ఇది సామాన్య వర్షపాతంతో పోల్చితే 70% ఎక్కువగా చెప్పుకోవచ్చు. అధిక వర్షాలు కురవడం వలన నేలలోని పోషకాలు తగ్గిపోతాయి. దాని వలన పంట ఎదుగుదల తగ్గిపోతుంది. కావున వర్షాలు తగ్గిన తర్వాత పంటలను కాపాడుకోవడానికి తగిన జాగ్రత్తలు తప్పనిసరిగా తీసుకోవాలి. వర్షకాలం పంటలలో పత్తి పంట అధిక వర్షాల తాకిడికి గురైనపుడు ఎదుగుదల తగ్గిపోవడమే కాక పోషక లోపం వలన బలహీన పడి అనేక పురుగులు – తెగుళ్ల బారిన పడే అవకాశం ఉంది. ఈ జాగత్తలు పాటించి పత్తి పంటను కాపాడుకోవచ్చు.

- మొక్కలు అక్కడక్కడ చనిపోవడం గమనిస్తే వెంటనే లీటరు నీటికి 3 గ్రా చొప్పున కాపర్ ఆక్సిక్లోరైడ్ మందును లేదా సాఫ్ లేదా స్పెంట్ లీటర్ నీటికి 2.5 గ్రా చొప్పున మొక్కల అడుగు భాగం తడిచేల పిచికారీ చేయాలి.
- పంట వేగంగా పెరగడానికి 19:19:19 (పాలిఫీడ్) లేదా 13:0:45 (మీల్టికే లేదా యూరియ లీటరు నీటికి 10 గ్రాల చొప్పున వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.
- విత్తిన 20-25 రోజుల లోపు ఉన్న పంటలో కలుపు నివారించడానికి క్విజాలో ఫాప్ ఈథైల్ లీటర్ నీటికి 2.0 మి.లీ (4) పైరిథియోబ్యాక్ సోడియం లీటరు నీటికి 1.25 మి.లీ కలిపి నేలలో తేమ ఉన్నప్పుడు పిచికారీ చేయాలి.
- పంటను రసం పీల్చు పురుగుల నుండి కాపాడుకోవడానికి ఫిప్రోనిల్ 5% ఎస్.సి. అనే మందును లీటరు నీటికి 2.0 మి. లీ కలిపి పంటపై పిచికారీ చేసుకోవాలి.
- కింది ఆకులు ఎర్రబడటం బి.టి పత్తిలో ఎక్కువగా గమనించవచ్చు. దీని నివారణకు లిటరు నీటికి 10 గ్రా. మెగ్నిషియం సల్ఫేట్, 10 గ్రా.ల యూరియను కలిపి వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

---

**1. శాఖీయ దశలో :** ఈ దశలో మొక్క ఎత్తు, తేజం, పత్రాల ఆకారం, రంగు, పరిమాణం వంటి లక్షణాలను బట్ట బెరకులను గుర్తించి ఏరివేయాలి.

**2. పూత దశలో :** ఈ దశలో ప్రతి రోజు ఉదయాన్నే మగ వరుస క్రమంలో పరాగ రేణువులు విడుదల కాకముందే బెరకులను గుర్తించి ఏరివేయాలి. అలాగే ఆడ వరుస క్రమంలో బెరకులను, పరాగ రేణువులను విడుదల చేసే మొక్కలను గుర్తించి ఉదయాన్నే ఏరివేయాలి. మొక్క ఎత్తు, కంకి ఆకారం, పోటాకు లక్షణాలు వంటి వాటిని బట్టి బెరకులను గుర్తించాలి.

**3. కోతకు ముందు :** ఈ దశలో విత్తనం రంగు, కంకి ఆకారం, పరిమాణం, గ్లూమ్ రంగు వంటి లక్షణాల ఆధారంగా బెరకులను గుర్తించి ఏరివేయాలి.

**కోత :** ముందుగా మగ వరుస క్రమాలను కోసిన తర్వాత ఆడ వరుస క్రమాలను జాగ్రత్తగా పరిశీలించి హైబ్రిడ్ విత్తనాన్ని సేకరించాలి. సేకరించిన విత్తనాన్ని 10-12 శాతం తేమ వచ్చే వరకు ఎండనిచ్చి శుభ్రపరిచి నిల్వ చేసుకోవాలి.

# యాసంగి అపరాల సమగ్ర సస్య రక్షణ

డా.వి.లక్ష్మీనారాయణమ్మ, ఎస్.వింధ్య, కె.శ్రీవాణి, డా.ఆర్.శ్రీనివాసరావు, డా.ఆర్.విశ్వతేజ్, బి.శివ, కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగుడెం

యాసంగిలో సాగుచేసే స్వల్ప కాల పరిమితి కలిగిన పంటలలో పెసర, మినుము ప్రముఖమైనవి. ఈ పంటలు తెలంగాణ రాష్ట్రంలో వర్షాధారంగా లేదా తక్కువ నీటి వసతితో అన్ని ప్రాంతాలలోని వివిధ రకాల నేలల్లో సాగు చేస్తున్నారు. ఈ పంటలలో కొద్దిపాటి సస్యరక్షణ, సాగు మెళకువలను తెలుసుకొని సరైన యాజమాన్య చర్యలను సకాలంలో చేపట్టడం వలన అపరాల సాగు లాభదాయకం కాగలదు. అందున ప్రధానమైనవి విత్తనఎంపిక, విత్తనశుద్ధి, చీడపీడల సమగ్ర యాజమాన్యం.

పెసరలో ఎం.జి.జి.-295, ఎం.జి.జి.-348, ఎం.జి.జి.-347, ఎం.జి.జి-351, డబ్ల్యూ.జి.జి.-42 రకాలు; మినుములో ఎల్.బి.జి.-752, ఎల్.బి.జి.-20, ఎల్.బి.జి.-623, డబ్ల్యూ.బి.జి.-26, ఎం.బి.జి.-207, పి.యు.-31 రకాలు సాగుకు అనుకూలం. ఎంపిక చేసిన రకాలను సాగు చేసేటప్పుడు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవడం తొలి దశలలో ఆశించే రసంపీల్చే పురుగులను నివారించవచ్చు. కావున విత్తినశుద్ధి కొరకు ఇమైడాక్లోప్రిడ్ 5మి.లీ ఒక కిలో విత్తనానికి పట్టించి ఒక అరగంట నీడలో ఆరబెట్టుకొని తర్వాత ఒక ఎకరానికి సరిపడే విత్తనానికి 200 గ్రా రైజోబియం కల్చురును పట్టించి నేలలో సరైన తేమ ఉన్నప్పుడు మాత్రమే విత్తుకోవాలి.

## పెసర, మినుములో ప్రధాన చీడపీడలు:

**తెల్లదోమ :** పంటలను తొలి దశలలో ఆశించే చీడపీడల్లో ముఖ్యమైనది తెల్లదోమ. ఈ దోమ ఆకుల అడుగుభాగం నుండి రసాన్ని పీల్చడం ద్వారా మొక్కల ఎదుగుదల లోపించడం, ఆకులు పండు బారిపోవడం గమనించవచ్చు. ఈ తెల్లదోమలు పల్లాకు తెగులును ఒక మొక్క నుంచి ఇంకొక మొక్కకు వ్యాపింపచేస్తాయి. ఈ తెగులు తొలిదశలలో లేత ఆకుల మీద పసుపు రంగు మచ్చలు కనిపిస్తాయి. పూత దశలో పసుపు రంగు మచ్చలు కాయలపై ఏర్పడి కాయల ఎదుగుదల ఆగిపోతుంది.

**నివారణకు:** తెగులు సోకిన మొక్కలను వెంటనే గుర్తించి పీకి నాశనం చేయాలి. పంట తొలి దశలలో ఎకరానికి 10 - 15 పసుపు రంగు జిగురు అట్టలను అమర్చుకోవాలి. తెల్లదోమ నివారణకు ఇమిడాక్లోప్రిడ్ 0.4 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి, పురుగు ఉధృతి అధికంగా ఉన్నప్పుడు ఎసిటామిప్రిడ్ 0.3గ్రా లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.

**మారుకా మచ్చల పురుగు:** మారుకా మచ్చల పురుగు పూత దశలో అధికంగా గమనించవచ్చు. ముఖ్యంగా లేత ఆకులు, లేత కొమ్మల మీద ఈ పురుగు గుడ్లు పెడుతుంది, వాటి నుండి పొదిగిన పురుగులు అప్పుడే ఏర్పడుతున్న పూతను దగ్గరగా చేర్చి గూడు లాగా



తెల్లదోమ



మారుకా మచ్చల పురుగు



శనగ పచ్చ పురుగు

అమర్చుకొని అందులో ఉండి తినడం ద్వారా పూత సరిగ్గా ఏర్పడకపోవడం, పూతరాలడం గమనించవచ్చు.

**నివారణ:** సమగ్ర నివారణకు ఎకరాకు 4-5 లింగాకర్షక బుట్టలు అమర్చుకొని, ఎకరానికి 10 - 15 'వై' ఆకారపు పంగల కర్రలను అమర్చుకోవాలి. పూత దశ వచ్చినప్పుడు ముందు జాగ్రత్త చర్యగా అజాడిరక్టిన్ 1500 పి.పి.ఎం.ను 5 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి. లింగాకర్షక బుట్టల్లో మూడు రోజుల్లో వరుసగా ప్రతిరోజు 8 నుంచి 10 పురుగులు పడితే సస్యరక్షణ చర్యగా లీటరు నీటికి స్పైనోశాడ్ 0.3 మి.లీ లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.3 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకున్నట్లయితే మారుకా మచ్చల పురుగును సమర్థవంతంగా అదుపు చేసుకోవచ్చు.

**శనగ పచ్చ పురుగు:** తల్లి పురుగు లేత చిగుళ్లపై, పూమొగ్గలపై , లేత పిందెలపై విడివిడిగా లేత పసుపు రంగు గుడ్లను పెడుతుంది. గుడ్ల నుండి వెలువడిన పిల్ల పురుగులు మొగ్గలను తొలిచి కాయలోనికి తలను చొప్పించి మిగిలిన శరీరాన్ని బయట ఉంచి లోపలి గింజలను తిని డొల్ల చేస్తాయి. పురుగు తిన్న కాయకి గుండ్రటి రంధ్రాలు కనిపిస్తాయి.

**నివారణ:** మొగ్గ లేదా తొలి పూత దశలో 5% వేప గింజల కషాయం పిచికారీ చేయాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నప్పుడు ఇండాక్సాకార్బ్ 14.5% ఎస్. సి 1మి. లీ లేదా స్పైనోశాడ్ 0.3 మి.లీ ఒక లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**బూడిద తెగులు:** మినుము, పెసర పంటలలో యాసంగి పంటకాలంలో అధికంగా ఎదుర్కొంటున్న సమస్య బూడిద తెగులు. ఈ తెగులు ఆశించినప్పుడు ముదురు ఆకులపై బూడిద రంగులో చిన్నచిన్న మచ్చలుగా ఏర్పడి అవి క్రమేణా పెద్దవై ఆకుల పైన, కింది భాగాలకు, కొమ్మలు, కాయలకు వ్యాపిస్తాయి.

**నివారణ:** ఒక లీటరు నీటికి 3 గ్రాముల నీటిలో కరిగే గంధకం లేదా 1 గ్రా కార్బెండజిం ఒక లీటరు నీటికి కలిపి 10 రోజుల వ్యవధిలో 2-3 సార్లు పిచికారీ చేయాలి.

**సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు:** ఈ తెగులు సోకిన ఆకులపై గోధుమ రంగు గుండ్రని చిన్నచిన్న మచ్చలు కనిపిస్తాయి. ఈ మచ్చలు పెద్దవై ఆకులు ఎండి రాలిపోతాయి.

**నివారణ:** ఒక లీటరు నీటికి 2.5 గ్రాముల మ్యాంకోజబ్ లేదా 1 గ్రా క్లోరోథాలనిల్ కలిపి పిచికారీ చేయాలి.

**బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు:** ఈ తెగులు సోకిన మొక్కల ఆకులపై గోధుమ రంగులో చిన్నచిన్న మచ్చలు కనిపిస్తాయి.

**నివారణ:** 10 లీటర్ల నీటికి 30 గ్రా కాపర్ ఆక్సిక్లోరైడ్, 2 గ్రాములు ప్లాంటోమైసిన్ కలిపి పిచికారీ చేయాలి.

రైతులు శాస్త్రవేత్తలచే తెలుపబడిన చీడపీడల లక్షణాలను గమనించి సకాలంలో సమగ్ర నివారణచర్యలు చేపట్టి మెరుగైన దిగుబడిపొందే దిశగా అడుగులు వేయాలి.



బూడిద తెగులు



సెర్కోస్పోరా ఆకుమచ్చ తెగులు



బ్యాక్టీరియా ఆకుమచ్చ తెగులు

# కంది పంటను ఆశించే చీడపీడలు - వాటి యాజమాన్యం

డా.వి.దివ్యారాణి, జి.మాధురి, డా.కె.సదయ్య, డా.ఎస్.నళిని, డా.జి.ఈశ్వర్ రెడ్డి, డా.ఎస్.గోవర్ధన్,
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, పాలెం, నాగర్ కర్నూల్ జిల్లా

మన రాష్ట్రంలో మెట్ట ప్రాంతాల్లో పండించే పంటల్లో కందిని ముఖ్యమయింది. ఈ పంటను ప్రధానంగా మహబూబ్‌నగర్, వికారాబాద్, సంగారెడ్డి, ఆదిలాబాద్, గద్వాల్, సూర్యాపేట, నల్గొండ, వరంగల్ జిల్లాల్లో విస్తారంగా సాగుచేస్తున్నారు. ముఖ్యంగా కందిలో ఉన్న లోతైన వేరువ్యవస్థ వలన బెట్ట పరిస్థితులను తట్టుకుని అధిక దిగుబడినిస్తుంది. కందిలో మంచి దిగుబడి రావాలంటే మంచి వర్షపాతంతో పాటు సరైన సస్యరక్షణ చర్యలు చేపట్టడం ద్వారా అధిక నికరాదాయం పొందవచ్చు.

కందిలో ప్రధానంగా ఆకుగూడు పురుగు, మారుకా మచ్చల పురుగు, శనగపచ్చ పురుగు, తెగుళ్ళలో ఎండు తెగులు, గొడ్డు మోతు తెగులు ముఖ్య సమస్యలు.

**ఆకుగూడు పురుగు :** వాతావరణంలో మబ్బులు, చిరు జల్లులు ఉన్నప్పుడు పంట ఎదగుదల దశలో ఈ పురుగు ఆశిస్తుంది. లార్వాలు చిగురాకులను, పూతను, ఆకులను గూడుగా చేసుకొని తినివేస్తాయి. దీనిని నివారించాలంటే క్వినాల్‌ఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**శనగపచ్చ పురుగు :** సాధారణంగా ఈ పురుగు రాత్రి ఉష్ణోగ్రతలు తగ్గినప్పుడు, వాతావరణం మబ్బు పట్టినప్పుడు ఎక్కువగా కనిపిస్తుంది. గుడ్ల నుండి వచ్చిన లార్వాలు పూత, కాయలను తొలిచి తింటాయి. కాయలను తొలిచినప్పుడు గుండ్రని రంధ్రం చేసి తల లోపల, శరీరాన్ని బయట ఉంచి తింటాయి.

మారుకా, శనగపచ్చ పురుగులను కింద సూచించిన సమగ్ర సస్యరక్షణ చర్యల ద్వారా అరికట్టవచ్చు.

- కంది పంటలో కలుపు లేకుండా అంతరకృషి చేసుకోవాలి.
- ఎకరానికి 10 చొప్పున లింగాకర్షక బుట్టలు పంట మొత్తం కాలంలో అమర్చాలి.
- ఎకరానికి 20 చొప్పున 'వై' లేదా 'టి' ఆకారపు పంగల కర్రలను / కొమ్మలను పక్షి స్థావరాలుగా అమర్చాలి.
- పంట ఎదుగుదల, మొగ్గ / కాత సమయంలో 1500 పి.పి.ఎం. గాఢత గల అజాడిరక్టిన్ అనే మందును 5 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- బి.టి. మందును 1 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- పురుగు మొదటి దశలో ఉన్నప్పుడు క్లోరిపైరిఫాస్ 2.5 మి.లీ. లేదా ప్రొపినోఫాస్ 2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- పురుగు ఉధృతి ఎక్కువగా ఉంటే స్పైనోశాడ్ 0.3 మి.లీ. లేదా ఎమామెక్టిన్ బెంజోయేట్ 0.4 గ్రా. లేదా ఫ్లూబెండమైడ్ 0.2 మి.లీ. లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 18.5 ఎస్.సి. 0.3 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**ఎండు తెగులు :** భూమిలో / నేలలో ఉండే శిలీంధ్రం ద్వారా ఈ తెగులు వ్యాపిస్తుంది. సాధారణంగా ఈ తెగులు తేలిక నేలల్లో, నీరు నిల్వ ఉండే ప్రాంతాల్లో, కందిని ఏక పంటగా సాగు చేసినప్పుడు ఎక్కువగా కనిపిస్తుంది. ఈ తెగులు సోకినప్పుడు మొక్కలు వాడిపోయి ఎండిపోతాయి. తెగులు సోకినప్పుడు పొలంలో అక్కడక్కడా మొక్కలు గుంపులు గుంపులుగా చనిపోతాయి.

తెగులు రాకుండా ఉండాలంటే రైతులు ఈ కింది విధంగా తగు చర్యలు చేపట్టాలి.

- ఎండు తెగులును తట్టుకునే రకాలయిన టి.డి.ఆర్.జి.-4, డబ్ల్యూ.ఆర్.జి.-65, ఆశ వంటి రకాలను సాగుకు ఎంచుకోవాలి.

➡




- విత్తే ముందు 1 కిలో విత్తనానికి ట్రైకోడెర్మా మిశ్రమం 10 గ్రా. చొప్పున పట్టించి విత్తుకోవాలి.
- జొన్న పంటతో పంట మార్పిడి చేసుకోవాలి.
- తెగులు ఉధృతి ఉన్నప్పుడు 1 గ్రా. కార్బండిజమ్ లేదా 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ మందును లీటరు నీటిలో కలిపి మొక్కల మొదళ్ళు తడిచే విధంగా పోసుకోవాలి.
- తెగులు సోకి చనిపోయిన మొక్కలను వెంటనే పీకివేసి కాల్చివేయాలి.

**గొడ్డుమోతు తెగులు (స్టెరిలిటీ మొజాయిక్) :** ఈ తెగులు సాధారణంగా బెట్ట పరిస్థితులు ఉన్నప్పుడు ఎక్కువగా కందిని ఆశిస్తుంది. తెగులు సాధారణంగా నల్లి ద్వారా వ్యాప్తి చెందుతుంది. తెగులు సోకినప్పుడు మొక్కలో ఆకులు చిన్నవిగా మారి లేత పసుపు రంగుకు మారతాయి. ఆకులో పసుపు, లేత ఆకుపచ్చ మచ్చలు గమనించవచ్చు. తెగులు సోకిన మొక్కలు సాధారణం కంటే ఎక్కువగా ఆకులు ఉంటాయి. పూత రాదు.

తెగులు నివారణకు 3 గ్రా. సల్ఫర్ (గంధకం) లేదా 4 మి.లీ. డైకోఫాల్ మందును లీటరు నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. అలాగే రైతులు తెగులు తట్టుకునే రకాలను ఎంచుకోవాలి.

# సోయాకు విలువ జోడిస్తే మరింత ఆదాయం !

ఎ.పోశాద్రి, వై.ప్రవీణ్ కుమార్, ఎం.సునీల్ కుమార్, ఎం.రఘు వీర్, జి.శివ చరణ్, ఎ.రమాదేవి, కృషి విజ్ఞాన కేంద్రం, ఆదిలాబాద్.

మన దేశంలో 2021-22లో సుమారు 28.0 మిలియన్ హెక్టార్లలో నూనె గింజల సాగు చేయడం ద్వారా సుమారు 33.4 మిలియన్ మెట్రిక్ టన్నుల నూనె గింజలను ఉత్పత్తి అయింది. గత సంవత్సరం సుమారు 12.87 మిలియన్ హెక్టార్లలో సోయాబీన్ సాగు చేయడం జరిగినది. ఈ సంవత్సరం దేశవ్యాప్తంగా వాన కాలంలో సుమారు 12.04 మిలియన్ హెక్టార్లలో సోయాబీన్ పంట అక్టోబర్ మాసంలో కోతకు సిద్ధంగా ఉంది. ఇది మొత్తం వాన కాలంలో సాగు చేస్తున్న నూనెగింజలలో సుమారు 63.5%. దేశవ్యాప్తంగా సుమారు 13.5 మిలియన్ టన్నుల సోయాబీన్ ఉత్పత్తి జరుగుతోంది. ఇది దేశంలోని మొత్తం నూనె గింజల ఉత్పత్తి లో సుమారు 40 శాతం. ప్రస్తుతం మనదేశంలో సోయాబీన్ ప్రధాన నూనె గింజల పంట. సోయాబీన్ ప్రోటీన్స్‌లో మానవ శరీరానికి కావలసిన అత్యంత ఆవశ్యకమైన అమైనో ఆసిడ్స్ దొరికే శాకాహార ఆహారం. సోయాబీన్ నుండి తయారుచేసే పాలు, ఇతర విలువ ఆధారిత ఉత్పత్తులు మార్కెట్లో అధిక మోతాదులో ప్రోటీన్స్ కలిగిన ఆహార పదార్థాలు. వీటిని ప్రోటీన్స్ కోసమే కాకుండా వీటిలో కొలెస్ట్రాల్ తక్కువగా ఉండడం, పాలలో ఉండే లాక్టోస్ లేకపోవడం వలన దీనిని విరివిగా అన్ని రకాల ఆహార పదార్థాలలో సోయాబీన్ విలువ ఆధారిత ఉత్పత్తులు కలుపుతారు. సోయాబీన్ పోషక విలువల పరంగా చాలా శ్రేష్టమైనది. ఎక్కువ మోతాదులో ప్రోటీన్లు, కొవ్వు ఆమ్లాలు, ఐరన్, జింకు, క్యాల్షియం, ఐసోఫ్లవోన్స్, యాంటీ ఆక్సిడెంట్స్, విటమిన్లు దొరికే చౌకైన ఆహార ధాన్యం.

తెలంగాణలో గత సంవత్సరం సుమారు 0.38 మిలియన్ హెక్టార్లలో సోయాబీన్ సాగు చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా సుమారు 0.27 మిలియన్ టన్నుల సోయాబీన్ ఉత్పత్తి జరుగుతోంది. ఇది మన రాష్ట్రంలోని మొత్తం నూనె గింజల ఉత్పత్తిలో సుమారు 38 శాతం. ప్రస్తుతం తెలంగాణలో వేరుశనగ తర్వాత సోయాబీన్ ప్రధాన నూనె గింజల పంట. తెలంగాణలో పూర్వపు ఆదిలాబాద్, నిజామాబాద్ జిల్లాలలో సోయాబీన్‌ను అధిక మోతాదులో సాగుచేస్తున్నారు. రాష్ట్ర సోయాబీన్ సాగులో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా వాటా సుమారు 39.6 శాతం, ఉత్పత్తిలో 38.2 శాతం. తెలంగాణ రాష్ట్రంలో పెరుగుతున్న సోయాబీన్ సాగు, ఉత్పత్తి, సోయాబీన్ నిల్వ, నాణ్యమైన విత్తనాల అభివృద్ధి, విలువ ఆధారిత ఉత్పత్తుల తయారీ, అధునాతన ఫుడ్ ప్రాసెసింగ్ పద్ధతుల ద్వారా విలువలు జోడించాలి. రైతులకు మంచి గిట్టుబాటు ధరతో పాటు, ప్రజలకు నాణ్యమైన, బలమైన పోషక ఆహార పదార్థాలను, గ్రామీణ యువతీ యువకులకు ఉపాధి కల్పన వంటి అంశాలను పరిగణనలోకి తీసుకొని, సోయాబీన్ ఆహార ఉత్పత్తుల ఎగుమతి ద్వారా రాష్ట్ర ఆదాయాన్ని పెంపొందించ వలసిన అవసరం ఉంది. ముఖ్యంగా ప్రపంచ వ్యాప్తంగా అన్ని రకాల కూరలలో, వివిధ రకాల ఆహార పదార్థాలలో సోయాబీన్ ప్రధాన ముడిసరుకుగా విరివిగా వినియోగిస్తున్నాం. మనం మార్కెట్లో చూసే చాలా రకాల ఆహార పదార్థాలతో పాటు సోయాబీన్ నుండి తీసిన నూనె, సోయా లిసితిన్, సోయా ప్రోటీన్ల పౌడర్, ప్లాంట్ బేస్డ్ ప్రోటీన్ల మాంసం, మీల్ మేకర్స్, సాస్, గ్రేవీస్, పొడి చేర్పులు, బేకింగ్ మిశ్రమాలు, టేస్ట్ మేకర్స్, మాంసాహార ఉత్పత్తులలో, బేకరీ, స్నాక్స్, చాక్లెట్, పానీయాల, సౌందర్య సాధనాలు, రోగనిరోధక ఏజెంట్, ఫార్మాస్యూటికల్స్ అప్లికేషన్స్, సబ్బులు తయారీలో భాగంగా పరిశ్రమల ముడిసరుకుగా ప్రపంచవ్యాప్తంగా విరివిగా వినియోగిస్తున్నారు.

ఆయా జిల్లాల ఉత్పత్తి ఆధారంగా తెలంగాణ రాష్ట్రంలోని 3 జిల్లాలు సోయాబీన్, వాటి విలువ ఆధారిత ఉత్పత్తుల ప్రాసెసింగ్ పైన పరిశ్రమల ఏర్పాటును ప్రోత్సహించడం ద్వారా అన్ని వర్గాల వారికి ప్రయోజనం ఉంటుందని కేంద్ర ప్రభుత్వం గుర్తించింది. కేంద్ర ప్రాయోజిత ప్రైమ్ మినిస్టర్ ఫార్మా

లైజేషన్ ఆఫ్ మైక్రో ఫుడ్ ప్రాసెసింగ్ ఎంటర్ప్రైజెస్ (పి.ఎం.-ఎఫ్.ఎం.ఇ.) స్కీం, ఒక జిల్లా ఒక ఉత్పత్తి (ఒ.డి.ఒ.పి.) పథకాల ద్వారా మన రాష్ట్రంలోని 3 (ఆదిలాబాద్, నిర్మల్, కామారెడ్డి) జిల్లాలోని రైతులు, యువతీ యువకులు, సూక్ష్మ, చిన్న ప్రాసెసింగ్ మిల్లులు నడుపుతున్న యజమానులు ఒక జిల్లా ఒక ఉత్పత్తి లో భాగంగా కొత్త ప్రాసెసింగ్ యూనిట్ ను ఆ జిల్లాలో కేటాయించబడిన సోయాబీన్, వాటి విలువ ఆధారిత సోయాబీన్ నూనె, సోయా పాలు, పన్నీరు, మల్టీ గ్రీన్ ఆట, వివిధ మసాలా దినుసులలో ముడిసరుకుగా , సోయా సాస్, బలవర్ధకమైన చిన్న పిల్లల మాల్ట్ ఆహారం తయారు చేయడంలో , సోయా పట్టీలు, స్నాక్స్, ఇతర దినుసులతో ఎనర్జీ బార్స్ మొదలైనవి సంబంధించిన ప్రాసెసింగ్ పరిశ్రమలు నెలకొల్పినట్లు అయితే సుమారు 10 లక్షల క్రెడిట్ లింక్ కల్పించి రూ.3.5 లక్షల సబ్సిడీ సదుపాయం లభిస్తుంది.

**విలువ ఆధారిత సోయాబీన్ ఆహార పదార్థాల తయారీ :**

**సోయాబీన్ నూనె:** ఒక టన్ను సోయాబీన్ నూనె ఉత్పత్తికి సుమారు 2.0 హెక్టార్ల భూమి అవసరమవుతుంది. నూనె తీసిన తర్వాత ఉండే గానుగ చెక్కను ఎండబెట్టి, పొడి చేస్తారు. నూనె తీసిన గానుగ చెక్కను వివిధ ఆహార పదార్థాలలో ముడిసరుకు గా వాడుతారు. సోయా ప్రోటీన్ కాన్సెంట్రేట్ , సోయా ప్రోటీన్ ఐసోలేట్ వంటి అత్యంత విలువైన ప్రోటీన్ ఉత్పత్తులు నూనె తీసిన గానుగ చెక్క నుండి తయారు చేస్తారు. మార్కెట్లో దొరికే చిన్న పిల్లల ఆహారం, బలవర్ధకమైన ప్రోటీన్ ఆధారిత ఆహారపదార్థాలలో వీటిని కలుపుతారు. ఇటువంటి మిషన్ లకు అధిక వ్యయం ఖర్చవుతుంది.

**మీల్ మేకర్స్:** నూనె తీసిన గానుగ చెక్క పిండికి గోధుమపిండి, మొక్కజొన్న పిండి కలిపి ఎక్స్- ట్రుడర్ అనే యంత్రం ద్వారా మీల్ మేకర్స్ తయారుచేస్తారు. తక్కువ ఖర్చుతో సుమారు ఆరు నుండి ఎనిమిది లక్షల వ్యయంతో ఎక్స్- ట్రుడర్ అనే యంత్రం ద్వారా మీల్ మేకర్స్ తయారు చేయవచ్చు. మీల్ మేకర్స్‌ను సోయా చెంక్స్ అని కూడా పిలుస్తారు. వీటిని మాంసానికి ప్రత్యామ్నాయంగా తింటారు.

**ప్లాంట్ బేస్డ్ మీట్స్:** ఈ రోజు ప్రపంచ వ్యాప్తంగా తరుగుతున్న వనరులు, పెరుగుతున్న జనాభా, జంతువుల (మేక, గొర్రెలు, కోడి, ఇతర పశువు మాంసము) నుండి తయారు చేసిన మాంసం తినడం వలన ప్రబలుతున్న వ్యాధులు అనారోగ్యం గురించి ఎక్కువగా చర్చలు జరుగుతున్నాయి. ప్రత్యామ్నాయ మాంసకృత్తుల, ఇతర పోషక విలువలు కలిగి ఉన్న ప్లాంట్ బేస్డ్ మీట్స్ మార్కెట్ లో ప్రాచుర్యం పొందుతున్నాయి. చాలా రకాల ప్లాంట్ బేస్డ్ మీట్స్ లో సోయా ప్రోటీన్ మూల ఆధారం.

**బేకరీ ఉత్పత్తులు :** నూనె తీసిన గానుగ చెక్క పొడి, సోయా ఆయిల్, సోయా లెసిథిన్, సోయా ప్రోటీన్ కాన్సెంట్రేట్, సోయాబీన్ పిండి మొదలైన వివిధ బేకరీ ఉత్పత్తులలో ప్రపంచవ్యాప్తంగా విరివిగా వినియోగిస్తున్నారు.








**నూడిల్స్, పాస్తా, వెర్మీసలి మొదలైన ఫాస్ట్ ఫుడ్స్ :** నూనె తీసిన గానుగ చెక్క పొడి లో సుమారు 38-42% వరకు ప్రోటీన్లు ఉంటాయి. గోధుమ పిండి తో పాటు నూనె తీసిన సోయాబీన్ గానుగ చెక్క పొడి ను కలపడం వలన నాణ్యమైన ప్రోటీన్లతో పాటు మంచి బలవర్ధకమైన ఆహారం తయారవుతుంది. పాస్తా, వెర్మీసలి తయారుచేసే మిషన్ ను కొనడానికి సుమారు ఆరు నుండి పది లక్షల వ్యయం.

**మల్టీ గ్రెయిన్ ఆట :** గోధుమ పిండి తో పాటు 5 నుండి 12 రకాల వివిధ ప్రధాన ధాన్యాలు, తృణ ధాన్యాలు , సిరి ధాన్యాలు , పప్పు ధాన్యాలు, మెంతులు , సోయాబీన్ లేదా నూనె తీసిన సోయాబీన్ గానుగ చెక్క పొడి కలపడం వలన నాణ్యమైన మల్టీ గ్రెయిన్ ఆట తయారు చేస్తున్నారు. వేయించిన 10-15% సోయాబీన్ ను కలుపుతున్నారు.

**బేవరేజెస్, చాక్లెట్స్, ఇతర స్వీట్స్ :** సోయాబీన్ పిండి, సోయా ప్రోటీన్ కాన్సెంట్రేట్, సోయా ప్రోటీన్ ఐసోలేటస్, సోయా లెసిథిన్, నూనె తీసిన సోయాబీన్ పిండి మొదలైనవి విరివిగా కలిపి ప్రపంచ వ్యాప్తంగా బేవరేజెస్,చాక్లెట్స్, ఇతర స్వీట్స్ తయారు చేస్తున్నారు.

**సోయా పాలు, పన్నీరు, ఇతర స్వీట్స్ :** సోయాబీన్ గింజలను నానబెట్టి వేడి నీళ్ళు కలిపి రుబ్బడం ద్వారా చిక్కని పాల లాంటి పదార్థం తయారవుతుంది. తదనంతరం వాటిని ఒక జాలి లేదా బట్ట ద్వారా వడ పోయడం వలన మనకు చిక్కని సోయా పాలు తయారవుతాయి. వాటిని బాగా వేడి చేసి చల్లార్చి బెల్లం లేదా చక్కెర కలుపుకుని పాలలాగా తాగవచ్చు. సోయా పాలలో నిమ్మరసం, లేదా వెనిగర్ కలిపి పాలను విరగ్గొట్టి పన్నీరుగా మార్చవచ్చు. సోయా పన్నీర్ ను సోయా టోఫు అని కూడా పిలుస్తారు. సోయా పన్నీర్ ద్వారా వివిధ రకాల స్వీట్ కూడా తయారు చేసుకోవచ్చు. పన్నీర్ కూర కూడా వండుకుని తినవచ్చు.

మానవ ఆరోగ్యంతో పాటు నేల ఆరోగ్యంలో కూడా సోయాబీన్ పాత్ర ఎనలేనిది. సోయాబీన్ సాగు ద్వారా పంట మార్పిడి చేపట్టడం వలన నేల కోత, భూసార క్షీణత తగ్గించి ఆరోగ్యమైన నేల తయారీకి ఉపయోగపడతాయి. ముఖ్యమైన పంటలో అంతర పంటగా, పంట మార్పిడి లో ప్రధాన పంటగా సోయాబీన్ సాగు చేసినట్లయితే ఎక్కువ మట్టి కార్బన్ సీక్వెస్ట్రేషన్ సామర్థ్యాన్ని కలిగి ఉంటాయి. సోయాబీన్ సాగు చేసినట్లయితే నేలలో జీవవైవిధ్యం మెరుగుపడుతుంది. సూక్ష్మజీవుల ద్వారా నేలలో నత్రజని స్థాపన కూడా జరుగుతుంది.

ప్రతికూల వాతావరణ పరిస్థితులను తట్టుకునే వంగడాలు, నాణ్యమైన విత్తనాల అభివృద్ధి, మొలక శాతం పెంపొందించే విధంగా చర్యలు, సరఫరా, క్షేత్రస్థాయిలో చీడపీడల, తెగుళ్ళ నియంత్రణ, పంట కోత సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, విత్తన నిల్వ, పంట నిల్వ, ప్రాసెసింగ్, మార్కెటింగ్ నిర్వహణ ద్వారా వివిధ ఆహారపదార్థాల తయారీలో ప్రధాన ముడిసరుకుగా వాడినట్లయితే లాభంతో పాటు మంచి పోషక విలువలున్న ఆహారాన్ని తక్కువ ఖర్చుతో చిన్న పిల్లల నుండి వృద్ధుల వరకు బలమైన పోషక ఆహార పదార్థాలను అందుబాటులోకి తీసుకు రావచ్చు. తద్వారా ఆరోగ్య తెలంగాణను సాధించవచ్చు. అంతేకాకుండా రైతు స్థాయిలో, వినియోగదారుని స్థాయిలో ధరల స్థిరీకరణలో కూడా ఎంతో ఉపయోగపడుతుంది.

# కొన్ని సామెతలు..

సంకలనం : డి.వి.రామక్రిష్ణారావు, సంపాదక మండలి సభ్యులు, వ్యవసాయ పాడిపంటలు, వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్

వేళ తెలిసి విత్తాలి

వేసవిన దున్నిన భూమి కాసులిస్తుంది

స్వాతి కురిస్తే జొన్నలు పండుతాయి

స్వాతి కురిస్తే సముద్రాలు నిండుతాయి

స్వాతి వానకు ముత్యపు చిప్పలు పండుతాయి

స్వాతి మెరుపులు మంచి పంటలు

హస్త కార్తెలో వానవస్తే, అడగకనే గొర్రు కట్టు

హస్త, చిత్తాలు వరుపైతే అందరి సేద్యం ఒకటే

హస్తలో ఆకు అల్లాడితే, చిత్తలో చినుకు పడదు

హస్త కార్తెలో చల్లితే అక్షింతలు కావు

క్షామమున జొన్న, వర్షమున వడ్లు పండును

కృషి వలన కరువు అంతమగును

క్షామమున సేయు సేద్యం సెలయేరు వంటిది

హస్త చూసి అందరం పోదాం

హస్తలో అడ్డెడు కావు

క్షాత్రమెరిగి విత్తనం వేయాలి, పాత్రమెరిగి దానం చేయాలి

స్వాతి కురిస్తే భీతి కల్గుతుంది

హస్తకు ఆది పంట, చిత్తకు చిరిపంట

# యాసంగిలో మినుము పంట పండించిన రైతు విజయగాథ

సంధ్య, ఐ.టి.ఎం., మంచిర్యాల

మంచిర్యాల జిల్లా దండెపల్లి మండలంలోని దండెపల్లి గ్రామానికి చెందిన పోట్లూరి వెంకటేశ్వర్లు, తండ్రి లక్ష్మీకాంతం అనే నేను యాసంగిలో 16 ఎకరాల భూమిలో ప్రత్యామ్నాయ పంటల సాగు అవగాహనలో భాగంగా మినుము పంటను ఎంచుకున్నాను.

2021 వానాకాలంలో టి.యు-40 అనే రకం మినికిట్ ద్వారా ఎ.ఇ.ఒ. గారు ఇచ్చారు. టి.యు-40 అనే రకం ఎకరానికి దిగుబడి 10 క్వింటాళ్ళు వచ్చింది. ఈ దిగుబడి ఆశాజనకంగా ఉందని అనుకొని 2021-22లో మళ్ళీ యాసంగిలో మినుము పంటను టి.యు.-40 రకం ఎంచుకున్నాను. దీనితోపాటు జి.బి.జి.-45 అనే రకాన్ని కూడా సాగు చేశాను. నేను వ్యవసాయ శాఖ వారి సలహాల సూచనలతో 16 ఎకరాల భూమిలో మినుము పంటను పండించి ఎకరానికి 8 నుండి 9 క్వింటాళ్ళ అధిక దిగుబడి సాధించాను.

**మినుము పంటలో పాటించిన యాజమాన్య పద్ధతులు :**

**అనుకూలమైన నేలలు :** నల్ల రేగడి నేలలు.

**విత్తనం విత్తే సమయం :** నవంబర్

**విత్తన మోతాదు :** 10-12 కిలోలు ఎకరానికి

**విత్తనశుద్ధి :** కిలో విత్తనానికి 5 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ కలిపాను

**విత్తే పద్ధతి :** వెదజల్లడం

**ఎరువుల యాజమాన్యం :** ఎకరానికి నత్రజని 18 కిలోలు, భాస్వరం 20 కిలోలు, ఎం.ఒ.పి. 20 కిలోలు

**నీటి యాజమాన్య పద్ధతులు :** అవసరం మేరకు పంటకు 1-2 తడులు ఇచ్చాను.

**కలుపు యాజమాన్యం :** విత్తనం విత్తిన 24 గంటల లోపు పెండిమిథాలిన్ 30 శాతం ఎకరానికి 1.3-1.6 లీటర్లు 200 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేశాను. విత్తనం మొలకెత్తిన తర్వాత ఇమాజితాఫిర్ 30 మి.లీ. ఎకరానికి పిచికారీ చేశాను. వ్యవసాయశాఖ వారి సలహాల సూచనల మేరకు మినుము పంటలో పల్లాకు తెగులు రావడం వలన దిగుబడులు తగ్గుతాయి. పల్లాకు తెగులు తెల్లదోమ వలన వ్యాపిస్తుంది అని తెలుసుకొని, అలాగే పొగాకు లద్దె పురుగు









# కంది పంటను ఆశించే ఫ్యూజేరియం ఎండు తెగులు - నివారణ

డా.డి.పద్మజ, డా.డి.వీరన్న, డా.ఎస్.సంధ్యా కిశోర్, డా.మధు, డా.ఆర్.ఉమారెడ్డి, ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వరంగల్

తెలంగాణ రాష్ట్రంలో కంది పంటను సుమారుగా 7.7 లక్షల హెక్టార్లలో సాగు చేస్తున్నారు. ప్రస్తుతం కంది పంట అతి సున్నిత దశలైన పూమొగ్గ లేదా పూత దశలో ఉంది. అతి సున్నిత దశలో ఆశించే చీడపీడలను గమనించినట్లయితే ఫ్యూజేరియం ఎండు తెగులు ప్రధానమైనది. ఫ్యూజేరియం ఎండు తెగులు భూమి ద్వారా సంక్రమించే తెగులు. ఇది ఫ్యూజేరియం ఉడమ్ అనే శిలీంధ్రం ద్వారా సంక్రమిస్తుంది. ఫ్యూజేరియం ఎండు తెగులు పంటను ఏ దశలో అయిన ఆశించే ఆస్కారం ఉంది. సహజంగా ఈ శిలీంధ్రం మొక్క పిలక దశలో భూమి ద్వారా సంక్రమిస్తుంది. కానీ ఈ తెగులు లక్షణాలు ఎక్కువగా పూత దశలో బయటికి కనిపిస్తాయి. ఈ తెగులు ఆశించినప్పుడు కనిపించే లక్షణాలు గమనించినట్లయితే మొక్కలు గుంపులు, గుంపులుగా ఎండిపోవడం, తెగులు ఆశించిన మొక్క కాండంపై భాగంలో గులాబి రంగు లేదా గోధుమ వర్ణపు చార మొక్క కింది భాగం నుండి పై భాగానికి వ్యాపిస్తుంది. తెగులు ఆశించిన మొక్కను చీల్చి చూస్తే కాండం నాళికపుంజ కణాలు మొత్తం క్షీణించి ముదురు గోధుమ లేదా నల్లగా మారి చనిపోతాయి. ఈ తెగులు ఆశించడం వలన మొక్క మొత్తం చనిపోతుంది. కావున ఈ తెగులు పూత దశలో ఆశిస్తే దిగుబడి గణనీయంగా తగ్గిపోయే అవకాశం ఉంది. కావున అతి సున్నిత దశలైన పూత, పిందె దశలో పంటను ఎప్పటికప్పుడు గమనిస్తూ తగిన జాగ్రత్తలు పాటించాలి.

**యాజమాన్య పద్ధతులు :**

- వేసవిలో లోతు దుక్కి పాటించాలి.
- పంట మార్పిడి పద్ధతిని ఖచ్చితంగా పాటించాలి.
- వ్యాధిని తట్టుకునే రకాలని ఎంచుకోవాలి. ఉదా : డబ్ల్యూ.ఆర్.జి.ఇ.97, డబ్ల్యూ.ఆర్.జి.ఇ.93, డబ్ల్యూ.ఆర్.జి.ఇ.121, డబ్ల్యూ.ఆర్.జి.ఇ.255, ఐ.సి.పి.ఎల్.87119.
- కంది పంటతో పాటు జొన్న, సజ్జ లాంటి పంటలను అంతర పంటలుగా సాగు చేయాలి.
- 3 గ్రా. థైరం లేదా కార్బండిజమ్‌తో విత్తనశుద్ధి చేయాలి. తరువాత 3-10 గ్రా. ట్రైకోడెర్మా విరిడితో విత్తనశుద్ధి తప్పక పాటించాలి.
- తెగులు తీవ్రతను బట్టి 3 గ్రా. కాపర్ ఆక్సీక్లోరైడ్ లేదా కార్బండిజమ్ 1 గ్రా. లీటరు నీటికి కలిపి మొక్క చుట్టూ తడిసేలా పోయాలి.

పై విధంగా సూచించిన నివారణ / యాజమాన్య పద్ధతులను పాటించడం ద్వారా ఫ్యూజేరియం ఎండు తెగులు కొంత వరకు తగ్గించవచ్చు.

నివారణకు కూడా ముందుగానే మందును పిచికారీ చేశారు. పల్లాకు తెగులు తెల్లదోమ వలన వ్యాపిస్తుంది. కాబట్టి ముందుగానే తెల్లదోమ నివారణ ఎసిటామిప్రిడ్ 0.2 మి.లీ. లీటరు నీటికి కలిపి పిచికారీ చేశాను. అదే విధంగా మిగత పొగాకు లద్దె పురుగు నివారణకు నోవాల్యూరాన్ 200 మి.లీ. ఎకరానికి పిచికారీ చేశాను. వ్యవసాయశాఖ వారి సలహాల మేరకు మినుము పంటలో అన్ని ముందస్తుగానే పిచికారీ చేసుకోవడం వలన పంటకు ఏ రకమైన తెగుళ్ళు, పురుగు రాకుండా అధిక దిగుబడి సాధించాను.

ఎకరాకు 9 క్వింటాళ్ళు.

మొత్తం 16 ఎకరాలు = 144 క్వింటాళ్ళు మినుము పంట దిగుబడి వచ్చింది. 1 క్వింటాలుకు ధర 6300 రూపాయలు.

| వివరాలు | సాగు ఖర్చు ఎకరాకు రూ. | 16 ఎకరాలకు రూ. |
|---|---|---|
| భూమి చదును చేయడానికి | 2500 | 40,000 |
| 10 ఎకరాల విత్తనం కొనుగోలు చేయడానికి | 1250 | 12.500 |
| పురుగు మందులకు | 2000 | 32,000 |
| పంట కోయడానికి | 5000 | 80,000 |
| మిగిలిన వాటికి | 4500 | 72,000 |
| మొత్తం ఖర్చు | 15,250 | 2,36,500 |
| నికర ఆదాయం | 43,450 | 6,70,700 |

# పొద్దుతిరుగుడు సాగులో మెళకువలు

డా.ఆర్.శ్రీనివాసరావు, కె.శ్రీవాణి, ఎమ్.సుమన్, డా.వి.లక్ష్మీ నారాయణమ్మ, ఎస్.వింధ్య, డా.ఆర్.విశ్వతేజ్, బి.శివ, కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం

తెలంగాణ రాష్ట్రంలో వేరుశనగ తర్వాత అధిక విస్తీర్ణంలో సాగయ్యే నూనె గింజలపంట పొద్దుతిరుగుడు. యాసంగి, వేసవికాలంలో కొద్దిపాటి నీటి వసతులు ఉపయోగించుకొనే తక్కువ కాలపరిమితి గల పంట. పొద్దుతిరుగుడు పంటను సాగు చేసి మంచి దిగుబడులతో పాటు అధిక నికర ఆదాయం పొందవచ్చు. పొద్దుతిరుగుడు పంటకి గింజ కట్టే దశలో పక్షుల బెడద విపరీతంగా ఉంటుంది. కనుక రైతులు చిన్నచిన్న కమతాలలో కాకుండా, పక్క పక్క కమతాల రైతు సోదరులు కలిసి ఒకే ప్రాంతంలో ఒకేసారి కనీసం 20-30 ఎకరాలలో సాగు చేస్తే పక్షుల బెడద తక్కువగా ఉండి ఆశించిన మేర దిగుబడులు పొందవచ్చు. అదే విధంగా వరి మాగాణులలో యాసంగి వరికి ప్రత్యామ్నాయంగా పొద్దు తిరుగుడు పంటను సాగు చేసుకోవచ్చు.

**విత్తే సమయం:** రబీలో నవంబర్ నుండి డిసెంబర్ నెల చివరి వరకు విత్తుకోవచ్చు. పుష్పించే దశ, గింజ గట్టిపడే దశలో ఎక్కువ పగటి కాలం, సూర్యరశ్మి ఉంటే, గింజలు బాగా నిండటమే గాక నూనె శాతం పెరుగుతుంది.

**అనువైన నేలలు:** నీరు నిల్వ ఉండని ఎర్ర చెల్కా,ఇసుక, రేగడి, ఒండ్రు నేలలు ఈ పంట సాగుకు అనుకూలమైనవి.

**ప్రాచుర్యములో** ఉన్న రకాలు : మోర్డాన్, కె.బి.ఎస్.ఎచ్.-1 , ఎన్.డి.ఎస్.ఎచ్.-1, డి.ఆర్.ఎస్.ఎచ్.-1.

**నేల తయారీ:** భూమిని 3-4 సార్లు మెత్తటి దుక్కి వచ్చేలా దున్నుకోవాలి.ఒక ఎకరానికి 2.5-3 కిలోల విత్తనం సరి పోతుంది. విత్తనాన్ని 14 గంటలు మంచి నీటిలో నానబెట్టి నీడలో ఆరబెట్టి విత్తినట్లైతే మొలక శాతం పెరుగుతుంది.

**విత్తన శుద్ధి:** ఆల్టర్నేరియా ఆకు మచ్చ తెగులు నివారణకు ఒక కిలో విత్తనానికి ఇప్రోడియన్ 25%, కార్బండిజమ్ 25% మందును 2 గ్రా కిలో విత్తనానికి వాడి విత్తన శుద్ధి చేసుకోవాలి.నెక్రోసిస్ తెగులు అధికంగా ఉన్న ప్రాంతాల్లో కిలో విత్తనానికి 3 గ్రా థయోమిథాక్సం లేదా 5 మి.లీ ఇమిడాక్లోప్రిడ్ తో విత్తన శుద్ధి చేసుకోవాలి.

**విత్తే దూరం:** తేలిక నేలల్లో వరుసల మధ్య దూరం 40 సెం.మీ, మొక్కల మధ్య దూరం 20-25 సెం. మీ , బరువు నేలల్లో వరుసల మధ్య దూరం 60 సెం.మీ, మొక్కల మధ్య దూరం 30 సెం.మీ వుండే విధముగా విత్తుకోవాలి.

**ఎరువుల యాజమాన్యం :** ఎకరానికి ఆఖరి దుక్కిలో 3 టన్నుల పశువుల ఎరువును వేసుకోవాలి.భూసార పరీక్ష ఆధారంగా ఎరువుల యాజమాన్యం చేపట్టినట్లైతే





దిగుబడులు బాగా పెరుగుతాయి. నీటి పారుదల కింద పండించే పంటల్లో ఎకరాకు 30 కిలోల నత్రజని, 36 కిలోల భాస్వరం, 12 కిలోల పొటాషియం నిచ్చే ఎరువులను వేసుకోవాలి. భాస్వరం, పొటాష్ నిచ్చే ఎరువులను మొత్తం ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. నత్రజని ఎరువులను సగం విత్తేముందు మిగతా సగం రెండు దఫాలుగా మొగ్గ తొడిగే దశలో, పువ్వు వికసించే సమయంలో వేసుకోవాలి. గంధకం తక్కువగా ఉన్న నేలల్లో ఎకరాకు 55 కిలోల జిప్సం వేసుకుంటే గింజల్లో నూనె శాతం పెరుగుతుంది. పైరు పూత దశలో ఉన్నపుడు 2 గ్రా బోరాక్స్ లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే పరాగ సంపర్కం ఎక్కువగా జరిగి గింజలు అధికంగా వస్తాయి.

**కలుపు నివారణ :** విత్తిన 48 గంటల లోపు 120 గ్రా ఆక్సాడయార్జిల్ ను 200 లీటర్ల నీటికి కలుపుకొని ఒక ఎకరా పొలంలో పిచికారీ చేసుకోవాలి. పంట విత్తిన 25 నుండి 30 రోజుల తర్వాత గుంటక /దంతితో అంతర సేద్యం చేయాలి.

**పక్షుల బెడద నివారణ :** పూత దశ నుండి గింజ నిండు కొనే దశ వరకు అనగా 50- 55 రోజుల నుండి 80 రోజుల మధ్య పక్షుల బెడద ఎక్కువగా ఉంటుంది. పక్షులు గింజలు తినడం వల్ల చాలా ఎక్కువ నష్టం కలుగుతుంది. ముఖ్యంగా రామచిలుకల బెడద ఎక్కువగా ఉంటుంది. వీటి నివారణకు ఎరుపు,తెలుపు రంగు మెరుపు రిబ్బనులని పంట మీద కంటే అర మీటర్ ఎత్తులో ఉండే కర్రలకు పాతి ఉత్తర - దక్షిణ దిశలకు వచ్చేట్లుగా రిబ్బనులను కట్టుకోవాలి. గాలికి రిబ్బనులు కదులుతుంటే వచ్చే ప్రకాశవంతమైన మెరుపులకు పక్షులు భయపడి పొలంపై వాలకుండా ఉంటాయి. వేప గింజల కషాయాన్ని 20 మి.లీ ఒక లీటర్ నీటికి చొప్పున కలిపి పిచికారీ చేస్తే పక్షులు గింజలను తినడానికి విముఖత చూపిస్తాయి. కుళ్ళిన కోడి గుడ్లు సేకరించి పగులగొట్టి ద్రావణాన్ని వేరుపరచాలి. 25 మి.లీ ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేసినట్లయితే ఆ వాసన పక్షులకు తీవ్రమైన చిరాకును కలగజేస్తాయి. గింజలు కూడా రుచించవు. పంటలు నష్టపరిచే వివిధ పక్షుల ఆర్తనాదాలను, పెద్ద శబ్దాలను చేసే శబ్దోత్పత్తి యంత్రాలను ఉపయోగించి చేసినప్పుడు పక్షులు బెదిరి దూరంగా పారిపోతాయి. పక్షుల నివారణకు రైతులందరూ సామూహికంగా పొద్దుతిరుగుడును సాగు చేయాలి.

**పైరు కోత:** పువ్వు వెనుక భాగం నిమ్మ పచ్చ రంగుకి మారిన తర్వాత పువ్వులను కోసి రెండు మూడు రోజులపాటు ఆరనివ్వాలి. ట్రాక్టర్ ద్వారా నడిచే నూర్పిడి యంత్రాలను ఉపయోగించి గింజల్లో తేమ 9-10 శాతం వచ్చేవరకు ఎండబెట్టాలి.

**దిగుబడి :** పొద్దుతిరుగుడు పంట నుండి ఎకరానికి 5-6 క్వింటాళ్ల దిగుబడిని పొందవచ్చు.

## పాఠకుల స్పందన కోసం..

**వ్యవసాయ పాడిపంటలు** మాస పత్రిక ఏడు దశాబ్దాలకు పైగా తెలుగు రైతాంగానికి తన సేవలు అందిస్తోంది. రైతులకు పంట కాలాల వారీగా వివిధ దశలకు అవసరమయ్యే సూచనలను, సలహాలను అందిస్తోంది. రైతు విజయగాథలను అందిస్తోంది. అలాగే ప్రభుత్వం రైతులకు అందిస్తున్న వివిధ పథకాలను, వాటి ప్రయోజనాలను తెలియజేస్తోంది. వ్యవసాయ, అనుబంధ రంగాలకు సంబంధించిన పంటల, ఇతర సమాచారాన్ని అందిస్తోంది. మన పత్రికకు రచయితలుగా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు, అనుభవజ్ఞులు, రైతులు కావాల్సిన సమాచారాన్ని, విశ్లేషణలను అందిస్తున్నారు. అయితే ఈ పత్రిక ప్రయోజనాన్ని పొందే రైతుల నుంచి మేము స్పందన ఆశిస్తున్నాం. రైతులే కాకుండా వ్యవసాయ అధికారులు, శాస్త్రవేత్తలు తమ సూచనలను అందిస్తే మరింత మెరుగ్గా తెచ్చే ప్రయత్నం చేస్తామని హామీ ఇస్తున్నాం. మీ స్పందనలను పోస్ట్ కార్డుల ద్వారా లేక **tspadipantalu@gmail.com** కు మెయిల్ ద్వారా తెలియజేయవచ్చు. మీ అందరి స్పందనలతో, సూచనలతో మన **వ్యవసాయ పాడిపంటలు**ను రైతాంగానికి మరింత ప్రయోజనకరంగా రూపొందించుకుందాం. బంగారు తెలంగాణ స్వప్నాలను నిజం చేసుకుందాం.

**-సం.**

# వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ కేంద్రం

డా.ఆర్. విజయ కుమారి, జి. రామ కృష్ణ పి. వెంకటేష్, ఏ. శ్రీనివాస్,
వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్, హైదరాబాద్

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయంలో వ్యవసాయ ఆర్థిక శాస్త్ర విభాగం, వ్యవసాయ కళాశాల, రాజేంద్రనగర్‌లో వ్యవసాయ మార్కెట్ ఇంటలిజెన్స్ కేంద్రంను ఒక పరిశోధన పథకంగా వ్యవసాయ పంటల ముందస్తు ధరలను అంచనా వేయడానికి తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ మార్కెటింగ్ శాఖ వారి ఆర్థిక సహాయంతో స్థాపించారు. ఈ కేంద్రం 2022-23లో వానాకాలం (ఖరీఫ్), యాసంగి (రబీ) కాలంలో సాగు చేసే వివిధ రకాల పంటల ముందస్తు ధరలను పంట కోత సమయంలో ఏ విధంగా ఉండవచ్చో అంచనా వేశారు. ఈ ముందస్తు ధరలను అంచనా వేయుటకు రాష్ట్ర ప్రధాన మార్కెట్లలోని 20 సంవత్సరాల నెలవారీ మోడల్ ధరలను తీసుకొని విశ్లేషణ చేశారు. ఈ విశ్లేషణ ఫలితాలు, మార్కెట్ సర్వేలను అనుసరించి 2022-23 ఖరీఫ్, రబీ పంట కోత సమయంలో ధర ఏ విధంగా ఉండవచ్చో అంచనా వేశారు.

**2022-23 వానాకాలం (ఖరీఫ్) పంట కోత సమయములో వివిధ పంటల ధరలు:**

| పంటలు | ప్రధాన మార్కెట్ | అంచనా ధరలు వర్తించు సమయం | అంచనా ధరలు (రూ./క్వి.) |
|---|---|---|---|
| వరి (సాధారణం) | సూర్యాపేట్ | నవంబర్ - డిసెంబర్ | 1960-2060 |
| వరి (గ్రేడ్ ఏ) | జమ్మికుంట | నవంబర్ - డిసెంబర్ | 2060-2350 |
| పత్తి | వరంగల్ | నవంబర్ - ఫిబ్రవరి | 9500-10000 |

**2022-23 యాసంగి (రబీ) పంట కోత సమయంలో పంట ధరలు:**

| పంటలు | ప్రధాన మార్కెట్ | అంచనా ధరలు వర్తించే సమయం | అంచనా ధరలు (రూ./క్వి.) |
|---|---|---|---|
| వరి (సాధారణం) | సూర్యాపేట్ | మార్చి - మే | 1890-2040 |
| వరి(గ్రేడ్ఏ) | జమ్మికుంట | మార్చి-మే | 1010-2180 |

ముందస్తు ధరల గురించిన సమాచారం కోసం దిగువ ఇచ్చిన ఫోన్ నెంబర్లను సంప్రదించ గలరు.

డా. ఆర్. విజయకుమారి, ప్రిన్సిపాల్ ఇన్వెస్టిగేటర్

మొబైల్ నం.: 9948780355, 9154828514

ఈ మెయిల్ : amic.pjtsau@gmail.com

వెబ్ సైట్: https://pjtsau.edu.in/agri-marketing-intelligence.html

**గమనిక:** పైన తెలిపిన ధరలను వివిధ పంటల ముఖ్య మార్కెట్లలో గత 20 సంవత్సరాల ధరలను విశ్లేషించి అంచనా వేశారు. పంట రకం, నాణ్యత, అంతర్జాతీయ ధరలు, ఎగుమతి లేదా దిగుమతి పరిమితుల మూలంగా అంచనా ధరలలో మార్పు ఉండవచ్చును. కావున భవిష్యత్ లో పంట ధరల మార్పునకు ఈ కేంద్రం ఏ విధమైన బాధ్యత వహించదు.

సాగు.. సంగతులు

# సాగు... సంగతులు..15

(వ్యవసాయంలో రైతులు మెరుగైన నిర్ణయాలు చేయడానికి ఉపయోగపడే సమాచారాన్ని వైవిధ్య వ్యవసాయ పద్ధతులను, అందుబాటులోకి వస్తున్న, వచ్చిన శాస్త్ర సాంకేతిక పరిజ్ఞాన వివరాలను ఒక దగ్గర రైతులకు అందజేసే ఉద్దేశంతోనే ఈ శీర్షిక. రైతులకు ఉపయోగపడే, మన వ్యవసాయ మెరుగుదలకు ఉపయోగపడేవన్నీ సాగు సంగతులే..)

సేకరణ-సంకలనం : కె.విజయ్ కుమార్, వ్యవసాయ అదనపు సంచాలకులు,
డి.వి.రామక్రిష్ణారావు, సంపాదక మండలి సభ్యులు, వ్యవసాయ పాడిపంటలు, వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్

## పత్తి తీసే రోబో

బెంగుళూరుకు చెందిన గ్రోబోమాక్ అనే స్టార్టప్ కంపెనీ పత్తిని మనుషులు తీస్తున్నంత సున్నితంగా, సులభంగా తీసే రోబోను రూపొందించింది. పరీక్షలన్నింటిని పూర్తి చేసుకుని మార్కెట్‌లోకి తేవడానికి సిద్ధం అవుతోంది. ఎలక్ట్రిక్ రీచార్జబుల్ బాటరీ ఆధారంగా నడిచే సెమీ అటానమస్ ఎలక్ట్రిక్ వాహనానికి 4 రోబోటిక్ చేతులను అమర్చారు. ఒక్కో రోబోటిక్ చెయ్యి రోజుకు 50 కిలోల పత్తిని తీస్తుంది. అవసరమనుకుంటే మరిన్ని చేతుల్ని జోడించవచ్చు.

## దేశీ విత్తనోత్సవం

మైసూర్‌లోని కర్ణాటక రాష్ట్ర ఓపెన్ యూనివర్సిటీ ఆవరణలో 2022 నవంబర్ 11 నుంచి 13 వరకు జాతీయ విత్తనోత్సవం జరగనుంది. అదే తేదీల్లో ఆశా నెట్‌వర్క్ ఆధ్వర్యంలో జాతీయ సేంద్రియ రైతు సమ్మేళనం జరగనుంది. ఈ విత్తనోత్సవంలో 100కు పైగా దేశీవిత్తన పరిరక్షక బృందాలు సుమారు 5 వేలకు పైగా వివిధ దేశవాళీ పంటల విత్తనాలను ప్రదర్శిస్తారు, విక్రయిస్తారు. సమాచారంతో కూడిన పుస్తకాలు కూడా అందుబాటులో ఉంటాయి. వివరాలకు : 9448240676, 9425554950, 9901713351.

## చిరుధాన్యాలతో ఆహార భద్రత

2023ను ఐక్యరాజ్య సమితి అంతర్జాతీయ తృణధాన్యాల సంవత్సరంగా ప్రకటించింది. ప్రపంచంలో అత్యధికంగా చిరుధాన్యాలను భారత్ ఉత్పత్తి చేస్తోంది. ప్రపంచ తృణధాన్యాల ఉత్పత్తిలో 20 శాతం, ఆసియాలో 80 శాతం వాటాను మన దేశం కలిగిఉంది. మారుతున్న పర్యావరణ పరిస్థితుల్లో ఆహార భద్రతకు చిరుధాన్యాల సాగే పరిష్కారం.

## రికార్డు స్థాయిలో గుడ్ల ఉత్పత్తి

మహారాష్ట్ర అమరావతి జిల్లాల్లోని అంజన్‌గావ్ బారీ గ్రామానికి చెందిన రవీంద్ర రోజు రికార్డు స్థాయిలో లక్షా ఇరవై వేల కోడి గుడ్లను ఉత్పత్తి చేస్తున్నారు. కోళ్ళకు ఆహారం, శుభ్రత, గుడ్ల సేకరణ అన్నీ యంత్రాలే చేస్తాయి. ఉష్ణోగ్రతా పరమైన వ్యత్యాసాలు తట్టుకోవడానికి కోళ్ళకు ఎ.సి. వసతి కూడా ఏర్పాటు చేశారు. ఈ మొత్తం వ్యవస్థ నిర్వహణకు నిపుణులైన 50 మంది సిబ్బంది మాత్రమే పనిచేస్తున్నారు.

## వేరుశనగ కొత్త వంగడం

తెలంగాణ, ఏపి సహా పలు రాష్ట్రాల్లో సాగుకు అనుకూలమైన వేరుశనగ కొత్త వంగడాన్ని విడుదల చేసినట్లు ఇక్రిశాట్ తెలిపింది. గుజరాత్‌లోని జునాగఢ్ వ్యవసాయ విశ్వవిద్యాలయానికి చెందిన నూనెగింజల పరిశోధనా కేంద్రంతో కలిసి దీనిపై పరిశోధన చేసి విడుదల చేసింది. కొత్త వంగడానికి 'ఐ.సి.జి.వి.-16668' అనే పేరు పెట్టారు. అనేక మంచి లక్షణాలు ఉన్న ఈ రకం వానాకాలంలో 113 రోజుల్లోనే దిగుబడినిస్తుంది.

## వ్యవసాయ విస్తరణకు యూట్యూబ్ ఛానల్

వ్యవసాయ రంగంలో వివిధ కార్యక్రమాలను

రైతులకు చేరవేసేటందుకు రూపొందించిన యూట్యూబ్ ఛానల్ విశేష ఆదరణ పొందుతోందని రాజేంద్రనగర్‌లోని జాతీయ వ్యవసాయ విస్తరణ నిర్వహణ సంస్థ డైరెక్టర్ జనరల్ డా.పి.చంద్రశేఖర్ తెలిపారు. వ్యవసాయ అనుబంధ రంగాలకు సంబంధించిన 28 అంశాలపై ఇప్పటి వరకు 1200 వీడియోలను యూట్యూబ్ ఛానల్ ద్వారా ప్రసారం చేసినట్లు తెలిపారు. ఛానల్‌కు 30 వేల మంది సభ్యులుగా చేరరాని వెల్లడించారు.

## జీవ కంచె

కోతుల నుంచి, అడవి పందులనుంచి లేదా సాధారణ పశువుల నుంచి పంటను రక్షించుకోవడానికి మహారాష్ట్ర రైతు కాక్టస్ జాతి (బ్రమ్మజెముడు జాతి) ముళ్ళ మొక్కలతో జీవ కంచె ఏర్పాటు చేసుకున్నారు. ఒకటి రెండు ఏళ్ళు ఈ కంచెను జాగ్రత్తగా కాపాడుకుంటే భవిష్యత్తులో ఈ పంటకు రక్షణగా నిలుస్తాయన్నారు. ఎకరానికి రూ.1500 ఖర్చు వచ్చింది.

## నూక తక్కువ విత్తనాలు

తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం యాసంగి సాగుకు అనుకూలమైన 8 వరి రకాల విత్తనాలను సూచించింది. రాష్ట్ర శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన తెలంగాణ సోన (ఆర్.ఎన్.ఆర్.15048) వరి రకానికి అధికారులు ప్రథమ ప్రాధాన్యత ఇచ్చారు. మిగతావి - కె.ఎన్.ఎం.1638 (కూనారం వరి 2), డబ్ల్యూ.జి.ఎల్.962 (వరంగల్ వరి 2), జె.జి.ఎల్ 24423 (వరంగల్ రైస్ 1), కె.ఎన్.ఎం. 118 (కూనారం సన్నాలు), ఆర్.ఎన్.ఆర్.10754 (తెల్ల హంస), ఎం.టి.యు. 1010 (కాటన్ దొర సన్నాలు), జె.జి.ఎల్. 3844 (జగిత్యాల సాంబ); ఇతర మేలు రకాలు - ఎం.టి.యు.1121, ఎం.టి.యు.1061. యాసంగి వరి సాగులో డిసెంబర్ 10 లోపు నాట్లు వేసేలా ఏప్రిల్ 10 లోపు కోతలు పూర్తయ్యేలా చర్యలు తీసుకోవాలని శాస్త్రవేత్తలు సూచించారు. దీని వల్ల గింజ పగలదు. మిల్లింగ్‌లో విరగదు.

## ఆకలి సూచీలో 107వ స్థానం

అంతర్జాతీయ ఆకలి సూచీ 2022లో భారత్ 107 స్థానానికి పడిపోయింది. మొత్తం 121 దేశాలతో ఈ జాబితా రూపొందింది. ఈ విషయాలను గ్లోబల్ హంగర్ ఇండెక్స్ వెబ్‌సైట్ పేర్కొంది. పొరుగు దేశాలైన శ్రీలంక (64), నేపాల్ (81), బంగ్లాదేశ్ (84), పాకిస్తాన్ (91) స్థానాల్లో ఉన్నాయి. గ్లోబల్ హంగర్ ఇండెక్స్‌ను ఐర్లాండ్‌కు చెందిన కన్‌సర్న్ వరల్డ్‌వైడ్, జర్మనీకి చెందిన వెల్ట్ హంగల్ హిల్ఫే సంస్థలు సంయుక్తంగా రూపొందించాయి.

## యాసంగి పంటల కనీస మద్దతు ధర పెంపు

2022-23 యాసంగి కాలానికి సంబంధించి గోధుమ, ఎర్ర కందులు సహా 6 రకాల పంటల కనీస మద్దతు ధర (ఎం.ఎస్.పి.)లను 9 శాతం మేర పెంచుతూ కేంద్రం నిర్ణయం తీసుకుంది. 2022 అక్టోబర్ 18న ప్రధాని నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన ఆర్థిక వ్యవహారాల కాబినేట్ కమిటీ ఆమోదం తెలిపింది. పెరిగిన ధరలు ఈవిధంగా ఉంటాయి. కందిపప్పు రూ.6 వేలు (పెంపు రూ.500), ఆవాలు రూ.5450 (పెంపు రూ.400), బార్లీ రూ.1735 (పెంపు రూ.100), శనగలు రూ.5335 (పెంపు రూ.105), కుసుమ రూ.5650 (పెంపు రూ.209), గోధుమ రూ.2125 (పెంపు రూ.110) క్వింటాళుకు.

# నాణ్యమైన పత్తి దిగుబడికి మెళకువలు - పత్తి పంట వ్యర్థాల సమగ్ర యాజమాన్యం

కె.శ్రీవాణి, డా.వి.లక్ష్మీనారాయణమ్మ, ఎన్.వింధ్య, డా.ఆర్.శ్రీనివాసరావు, డా.ఆర్.విశ్వతేజ్, బి.శివ
కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం

రాష్ట్రంలో ప్రధానంగా సాగులో ఉన్న వాణిజ్య పంట పత్తి, ఈ పంటను ఖరీఫ్ పంట కాలంలో అధిక విస్తీర్ణంలో సాగుచేస్తూ రైతులు దశలవారీగా దాదాపుగా 4 సార్లు పత్తిని తీసి మార్కెట్ చేస్తుంటారు. కాగా రైతులు కొంతమేర నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వలన మార్కెట్లో తక్కువ ధరకు విక్రయించడం అదేవిధంగా పత్తి నిల్వ ఉండకపోవడం వంటి సవాళ్ళను ఎదుర్కొంటున్నారు కావున నాణ్యమైన పత్తి దిగుబడికి.

- మేలైన విత్తన రకం రకాలను ఎంపిక చేసుకొని, సమగ్ర పోషక, సస్యరక్షణ చర్యల ద్వారా పంట సాగు చేయడం వలన నాణ్యమైన దిగుబడులను పొందవచ్చు.
- అదేవిధంగా పత్తి పింజపొడవు, పింజ గట్టితనం, మృదుత్వం వంటివి పంట పరిపక్వత మీద ఆధారపడి ఉంటుంది కావున రైతులు బాగా పక్వానికి వచ్చి, ఎండిన పత్తిని మాత్రమే వేరు చేయాలి. లేకపోతే పత్తి తో పాటు తొడిమలు, కాడలు కుడా వస్తాయి.
- చలికాలంలో ఉదయం పూట పత్తి తీయడం వలన పత్తి తేమగా, ముద్దగా ఉంటుంది కావున చలికాలంలో ఉదయం 10-1 గంట వరకు, సాయంత్రం 3-6 గంటల లోపు తీయడం మేలు.
- పత్తి తీసిన తర్వాత నీడలో ప్లాస్టిక్ పట్టాల మీద లేదా తాటిపత్రుల మీద వేసి ఆరబెట్టినట్లయితే గింజ గట్టిపడి పత్తిలో తేమశాతం తగ్గి శుభ్రంగా ఉంటుంది. తర్వాత గోనె సంచులలో తొక్కి తేమ తగలకుండా నిల్వ చేసుకోవడం వలన నాణ్యత లోపాలను తగ్గించుకోవచ్చు.
- పత్తి తీసిన వెంటనే ఆరబెట్టకుండా సంచులతో తొక్కి నిల్వ చేస్తే లోపల ఉన్న తేమకు గింజ ముడుచుకుయి, దూది నాణ్యత తగ్గిపోతుంది.

**పత్తి పంట అవశేషాల యాజమాన్యం:** గడిచిన 4-5 పంటకాలాలుగా పత్తి రైతాంగం ఎదుర్కొంటున్న ప్రధాన సమస్య గులాబీ రంగు పురుగు. ఈ పురుగు పంట అవశేషాలను పొలంలో వదిలి వేయడం వలన పురుగు కోశస్త దశలు పంట వ్యర్థాలలో వృద్ధి చెంది, తరువాతి పంట కాలంలో ఉధృతి అధికంగా ఉండడానికి ఆస్కారం ఉన్నందున రైతులు పత్తి పంట అవశేషాల యాజమాన్యం ముఖ్యమైన చర్య.

- దూది తీసిన వెంటనే నవంబర్ నెలలో ఆకులను, మొగ్గలను మేకలకు, గొర్రెలకు మేపుకొనిన తర్వాత మొదళ్లను తొలగించడం ద్వారా "గులాబీ రంగు" పురుగు ఉధృతిని తగ్గించుకోవడానికి వీలుంటుంది.
- పత్తి కట్టెను ట్రాక్టర్ తో నడిచే మల్టీ క్రాప్ బయో ష్రెడ్డర్ సహాయంతో చిన్న చిన్న ముక్కలుగా కత్తిరించి భూమిలో కలియ దున్నినప్పుడు, నేలలో త్వరగా కలిసి కుళ్ళిపోతాయి. తద్వారా ఒక ఎకరం పత్తి కట్టే నుంచి 10 కిలోల నత్రజని, 27 కిలోల పొటాషియం నేలకు అందుతుంది. అంతేకాకుండా నేలలో సేంద్రియ కర్బన పదార్థం, భూ భౌతిక స్థితులు మెరుగుపడతాయి, పంటకు మేలుచేసే సూక్ష్మజీవులు క్రియాశీలమవుతాయి. నేలలో తేమను నిలుపుకునే శక్తి పెరిగి వర్షాభావ పరిస్థితుల్లో సైతం పత్తి పైరు తట్టుకోగలుగుతుంది. తరువాతి పంటలో సూక్ష్మపోషక లోపాలు తగ్గుతాయి.
- దూది తీసిన అనంతరం కట్టే, ఆకులు, బెరడు కలిపి దాదాపుగా హెక్టారుకు 3 టన్నులు వరకు ఉంటుంది, ఈ కట్టెలో 68 శాతం సెల్యులోస్, 26 శాతం లిగ్నిన్, 7 శాతం బూడిద ఉన్నందున వ్యర్థాలను చెక్క పరిశ్రమలకు, కార్డ్ బోర్డ్ పరిశ్రమకు, కాగితం పరిశ్రమకు ముడి వనరుగా వాడవచ్చును.

కావున రైతులు పైన తెలుపబడిన జాగ్రత్తలు పాటించడం వలన మంచి నాణ్యత గల దిగుబడులను అందిపుచ్చుకోగలరు.

# వరిలో ఎలుకల వలన కలిగే నష్టం - నివారణ చర్యలు

ఆర్.శ్రవణ్ కుమార్, యు.నాగభూషణం, బి.సతీష్ చంద్ర, కె.రాజేంద్ర ప్రసాద్, వై.హరి, డి.అశ్విని, ఆర్.ఉమారెడ్డి,
ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, వరంగల్

వానాకాలంలో సాగు చేసే పంటలలో వరి చాలా ప్రధానమైన పంట. వర్షాలు దాదాపుగా మంచిగా కురవడం వలన, వివిధ పారుదల ప్రాజెక్టుల వలన వరి పంటను సాధారణం కంటే ఎక్కువ విస్తీర్ణంలో సాగు చేస్తున్నారు. ప్రస్తుతం వరి పంట దుబ్బు చేసే దశ నుండి చిరుపొట్ట దశలో ఉంది. వరిని వివిధ పురుగులు, తెగుళ్ళు, ఎలుకలు వంటివి ఆశించి నష్టం చేసి దిగుబడిని ప్రభావితం చేస్తాయి.

వరిని ఎలుకలు వివిధ దశలో అంటే నారుమడి నుండి పంట కోత దశ వరకు ఆశించి తీవ్రనష్టం కలిగిస్తాయి. ఇవి ఆశించినప్పుడు, పిలకలు పెట్టే దశలో, చిరుపొట్ట దశలో నీటి మట్టానికి 5-10 సెం.మీ. ఎత్తులో వాలుగా 45 డిగ్రీల కోణంలో కొరికివేస్తాయి. కొరికిన తర్వాత కత్తిరించిన పిలకలు, మొక్కలు వెన్నులు పొలంలో కింద కనిపిస్తాయి. గింజలు ఏర్పడిన తర్వాత ఆశిస్తే కంకులను కత్తిరించి ధాన్యాన్ని వాటి బొరియలలో (రంధ్రాలలో) ఒక్కో రంధ్రంలో అర కిలో నుంచి 4 కిలోల వరకు నిల్వ చేసుకుంటాయి. ఎలుకలు ఆశించినప్పుడు పొలంలో ఒకే చోట కొన్ని మొక్కలను కత్తిరించడం వలన అక్కడక్కడా ఖాళీ ప్రదేశాలు కనిపిస్తాయి.

### ఎలుకల ఉధృతికి అనుకూలమైన పరిస్థితులు :

- ఎల్లవేళలా ఆహారం, నీరు, ఆశ్రయం లభ్యత ఉన్నట్లయితే ఎలుకలు సంతానోత్పత్తి ఎక్కువగా ఉండి ఉధృతి ఎక్కువ అవుతుంది.
- కాలువల కింద వరి పండించినప్పుడు ఆ పొలాలల్లో ఎలుకల ఉధృతి ఎక్కువగా ఉంటుంది.
- పొలం గట్లు పెద్దగా ఉన్నప్పుడు, గట్ల మీద కలుపు మొక్కలు ఎక్కువగా ఉన్నట్లయితే ఎలుకల ఉధృతి ఎక్కువగా ఉంటుంది.
- పొలంలో వివిధ సమస్యలకి రసాయన మందులను ఎక్కువగా వాడడం వలన ఎలుకల సహజ శత్రువులయినటువంటి పాములు, గుడ్లగూబ, పిల్లి, ముంగీస వంటివి చనిపోవడం ఎలుకల ఉధృతికి దోహదం చేస్తుంది.
- ఒక ప్రాంతంలో గానీ, ఒక ఊరిలో గానీ ఒకే సమయంలో నాట్లు పడక, వివిధ సమయాలలో నాట్లు వేయడం వలన ఎలుకలకి ఆహార లభ్యతకి కొరత ఉండదు కాబట్టి ఎలుకలు ఎక్కువగా వృద్ధి చెందుతాయి.
- అతి వృష్టి, వరదలు వచ్చినప్పుడు సంతానోత్పత్తి ఎక్కువగా ఉంటుంది.

**నివారణ పద్ధతులు :** ఎలుకలు చాలా తెలివైన జంతువులు, భూమి లోపల వివిధ రకాలుగా నివాసాలు చేసుకుని బయటకి కనిపించకుండా ఉండి, అంత సులువుగా ఏ ఒక్క పద్ధతి ద్వారా అవి నివారించబడవు. రైతు సోదరులందరూ సామూహికంగా నివారణ పద్ధతులను ఆచరిస్తే ఎలుకలను సులువుగా నియంత్రించవచ్చు.



# వ్యవసాయంలో వరి కోత యంత్రం ప్రాముఖ్యత

డా.ఆర్.శ్రీనివాస రావు, ఎం.సుమన్, ఎస్.వింధ్య, బి.శివ, డా.ఆర్.విశ్వతేజా, వి.లక్ష్మి నారాయణమ్మ
కృషి విజ్ఞాన కేంద్రం, భద్రాద్రి కొత్తగూడెం.

ప్రస్తుత కాలంలో వ్యవసాయ రంగంలో వ్యవసాయ కూలీల కొరత విపరీతంగా పెరుగుతున్న తరుణంలో ఆధునిక వ్యవసాయ యంత్రాల ప్రాముఖ్యత పెరిగింది. భారతదేశం లో ఎక్కువ విస్తీర్ణంలో సాగులో వున్న వరిపంట ఏక కాలంలో కోతకు రావడం వల్ల వ్యవసాయ కూలీల కొరత పెద్ద సమస్య గా మారింది. వరి పంట ను మానవ వనరులు ఉపయోగించి వరికోత కోసి, నూర్పిడి చేసి, తూర్పార పట్టడానికి చాలా సమయం పడుతుంది. కూలీల కొరతను అధిగమించి, వాతావరణ మార్పులు ద్వారా కోత సమయంలో సంభవించే అకాల వర్షాల నుండి పంటను కాపాడుకోవడానికి వరి కోత యంత్రాన్ని వాడవలసిన అవసరం ఉంది.

వరికోత యంత్రాలు ముడు రకాలు అందుబాటులో ఉన్నాయి. అవి రీపర్, రీపర్ కంబైనర్డ్, కంబైన్డ్ హర్వెస్టర్.

**రీపర్ :** రీపర్ ద్వారా వరి కోత మాత్రమే కోయవచ్చు.

**రీపర్ కంబైండ్ :** దీని ద్వారా వరిని కోతకోసి కట్టలు కట్టవచ్చు.

**కంబైండ్ హర్వెస్టర్ (వరికోత యంత్రం) :** దీని ద్వారా వరిని కోత కోసి ,నూర్పిడి చేసి, తూర్పార బట్టటం కూడా ఒకేసారి చేయవచ్చు. ఈరకమైన హార్వెస్టర్లు ఎక్కువ ప్రాచుర్యం లో ఉన్నాయి. ఇవి రెండు రకాలు 1. చెయిన్ ద్వారా నడిచే హార్వేస్టర్ 2. చక్రం(వీల్) ద్వారా నడిచే హర్వెస్టర్

**చెయిన్ ద్వారా నడిచే కంబైన్డ్ హార్వేస్టర్ :** ఈ రకమైన హార్వెస్టర్స్ ను నదిపరీవాహక ప్రాంత కింద, చెరువులు, కాలువలు కింద సాగులో ఉన్న వరి పొలం కోత కోయడానికి వీటిని ఉపయోగిస్తున్నారు. ఈ హార్వెస్టర్స్ పొలం లో నీళ్లు, అధిక తేమ ఉన్నప్పటికీ కూడా సులభంగా కోత కోయగలవు.

**చక్రం(వీల్) ద్వారా నడిచే కంబైండ్ హర్వెస్టర్ :** ఈ రకమైన హార్వేస్టర్స్ ను తేమ లేకుండా ఆరిన వరి పొలాలు కోయడానికి ఉపయోగిస్తారు. వీటిలో ఫోర్ వీల్ డ్రైవ్, టు వీల్ డ్రైవ్ అందుబాటులో ఉన్నాయి. 55 నుండి 75 అశ్వ శక్తి సామర్థ్యంతో ఉన్న వివిధ కంపెనీల హార్వేస్టర్లు మార్కెట్ లో అందుబాటులో ఉన్నాయి.

**కంబైన్డ్ హార్వేస్టర్లు ద్వారా ఉపయోగాలు:**

- తక్కువ ఖర్చుతో తక్కువ సమయంలో పంటకోత కోయవచ్చు. కాలం, ఖర్చు ఆదా అవుతుంది.

---

- కలుపు మొక్కలు ఎలుకలకి ఆశ్రయమిస్తాయి కాబట్టి పొలం గట్లమీద, పొలంలోని కలుపు మొక్కలను నాశనం చేయాలి. వీలైనంత వరకు పొలం గట్ల సంఖ్యను, పరిమాణాన్ని తగ్గించుకొని పొలం గట్లు సన్నగా ఉండేటట్లు చూసుకోవాలి. దీని వలన ఎలుకలకి ఆశ్రయం లేక, వాటి సంఖ్య తగ్గుతుంది.
- ఒక ప్రాంతంలోని రైతులు వీలైనంత వరకు ఒకేసారి నాట్లు వేసుకోవాలి.
- విచక్షణా రహితంగా వివిధ రసాయన మందులను వాడకూడదు. సేంద్రియ ఎరువులను తప్పకుండా వాడాలి.
- ఎకరాకి 20 చొప్పున బోనులను అమర్చి ఎలుకలను నివారించవచ్చు.
- బర్రో ఫ్యూమిగేటర్ (పొగబారించే యంత్రాలు) ఉపయోగించి, ఎలుకల బొరియలలో పొగ బారించినట్లయితే, ఎలుకలకి ఊపిరాడక చనిపోతాయి.
- సజీవ ఎలుక బొరియలను గుర్తించి బ్రోమాడయోలోన్ 15 గ్రా. విషపు ఎరను ఒక్కొక్క బొరియలో అమర్చినట్లయితే, ఆ విషాన్ని తిన్న ఎలుకలు 4-5 రోజులలో రక్త హీనతతో చనిపోతాయి. 11వ రోజు మరలా సజీవ ఎలుక బొరియలను గుర్తించినట్లయితే మరలా విషపు ఎరను బొరియలలో ఉంచాలి.

- వ్యవసాయ కూలీల ద్వారా ఎకరం వరి కోత మొత్తం పూర్తి అవడానికి 4 నుండి 5 రోజులు పడుతుంది. అదే హార్వేస్టర్లు ద్వారా అయితే సగటున గంటా ముప్పై నిముషాలలో ఎకరం వరి కోత పూర్తి చేయవచ్చు.
- తక్కువ సమయంలో ఎక్కువ విస్తీర్ణంలో వరి పంట కోత చేపట్టవచ్చు.
- ఒకేసారి కోత, నూర్పిడి, తూర్పార పట్టడం కూడా చేయడం వల్ల రైతుకి పని భారం తగ్గుతుంది.
- ముందస్తు వర్ష సూచన ఉన్నట్లయతే ఈ హార్వెస్టర్ల ద్వారా పంట నష్టపోకుండా త్వరితగతిన కోత చేపట్టవచ్చు.
- మనం మానవ వనరులు ఉపయోగించి కోత చేస్తే అధిక ఖర్చు అవుతుంది. ఆ ఖర్చులో 1/3 వంతు ఖర్చుతోనే హార్వెస్టర్ ద్వారా కోత చేపట్టవచ్చును. మనం ఒక ఎకరానికి అయ్యే ఖర్చును పరిశీలిస్తే..

| వ్యవసాయ కూలీల ద్వారా ఎకరానికి అయ్యే ఖర్చు | ఖర్చు రూ. | వీల్ హార్వేస్టర్లు ద్వారా ఎకరానికి కోతకు అయ్యే సగటు సమయం 1.30 నిమిషాలు | చెయిన్ హార్వేస్టర్లు ద్వారా ఎకరానికి కోతకు అయ్యే సగటు సమయం 1.30 నిమిషాలు |
|---|---|---|---|
| కొడవళ్ళ సాయంతో వరి కోతకు | 3000/- | చక్రం(వీల్) ద్వారా నడిచే కంబైండ్ హార్వెస్టర్ రూ. 2000/గంటకు | చెయిన్ ద్వారా నడిచే కంబైండ్ హార్వెస్టర్ రూ. 3000/గంటకు |
| పనాలను కట్టలు కట్టి కళ్లం పెట్టడానికి | 2000/- | అవసరం లేదు | అవసరం లేదు |
| నూర్పిడి చేయడానికి (ట్రాక్టర్ సాయంతో) | 1000/- | అవసరం లేదు | అవసరం లేదు |
| కళ్ళము దుల్పి (గడ్డి కట్టలు కట్టడానికి) | 2200/- | అవసరం లేదు | అవసరం లేదు |
| తూర్పార పట్టడానికి | 1200/- | అవసరం లేదు | అవసరం లేదు |
| మొత్తం ఖర్చు/ ఎకరం | 9400/- | 3000/- | 4500/- |


చక్రం(వీల్) ద్వారా నడిచే కంబైండ్ హార్వెస్టర్



చెయిన్ ద్వారా నడిచే కంబైండ్ హార్వెస్టర్

# 'ఒక నేల.. అనేక ఆకాశాలు' పరిచయం చేసి, 'వెలుతురు తోవలు' నడిపించి, ఇప్పుడు 'వెలుగు పూలు' - 'వెలుగు దివ్వెలు' ఇలా..


డి.వి.రామక్రిష్ణారావు, సంపాదక మండలి సభ్యులు, వ్యవసాయ పాడిపంటలు, వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్

ఒక కళాశాలలో చదువుకున్న విద్యార్థి తాను చదువుకున్న కళాశాలపై అభిమానంతో, గౌరవంతో, ప్రేమతో, బాధ్యతతో, గట్టి పూనికతో మనకు బాపట్ల వ్యవసాయ కళాశాలను నాలుగు పుస్తకాల పరంపరగా పరిచయం చేశారు. ఆయనే బాపట్ల వ్యవసాయ కళాశాలకు చెందిన 1980 బ్యాచ్ విద్యార్థి వలేటి గోపిచంద్. బాపట్ల వ్యవసాయ కళాశాలకు 75 ఏళ్ళ సందర్భంగా **'ఒక నేల.. అనేక ఆకాశాలు'** పేరిట జూలై 2020లో కళాశాల చరిత్ర క్రమాన్ని పొందుపరిచి మనకు అందించారు. తర్వాత వివిధ రంగాల్లో స్థిరపడి సేవలందించిన, సేవలందిస్తున్న 52 మంది విద్యార్థుల జీవన రేఖలతో **'వెలుతురు తోవలు'** పుస్తకాన్ని జూలై 2021లో తీసుకువచ్చారు. ఇప్పుడు వరుసగా **'వెలుగు పూలు'** (జనవరి 2022లో), **'వెలుగు దివ్వెలు'** (ఆగస్టు 2022)ల పేరిట హరిత రేఖల సంకలనాలు మనకు అందించారు.

ఈ 77 ఏళ్ళ కాలంలో దాదాపు 12 వేలకి పైగా విద్యార్థులు బాపట్ల కళాశాల నుంచి వ్యవసాయ విద్యలో పట్టభద్రులై బయటకు వచ్చారు. వీరిలో అనేక మంది వ్యవసాయ అధ్యాపక, పరిశోధన, విస్తరణ రంగాల్లో, వివిధ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ పరిశోధనా సంస్థల్లోనూ, ప్రైవేట్, స్వచ్ఛంద సంస్థలలోనూ పనిచేస్తూ దేశ రైతాంగానికి సేవలందిస్తున్నారు. వ్యవసాయ రంగమే కాకుండా అనేక రంగాలకు విస్తరించి సేవలందిస్తున్నారు. వెలుతురు తోవలు పుస్తకం తర్వాత వచ్చిన వెలుగు పూలు పుస్తకంలో 93 మంది విద్యార్థుల జీవన రేఖలు, వెలుగు దివ్వెలు పుస్తకంలో 73 మంది జీవన రేఖలు పొందు పరిచారు. మొత్తంగా 222 మంది విద్యార్థుల జీవన రేఖలను వారు చేస్తున్న కృషిని మనకు రేఖామాత్రంగా పరిచయం చేశారు. ఈ జీవన రేఖలు మనలో కొత్త ఉత్సాహాన్ని నింపి, స్ఫూర్తినిస్తాయి.


వెలుతురు తోవలు సంకలన కర్తలుగా ఆకుల అమరయ్య, వలేటి గోపిచంద్ వ్యవహరించగా, తర్వాత క్రమంలో వెలుగు పూలకు ఆచార్య తుమ్మల రత్న సుధాకర్, వెలుగు దివ్వెలకు చెన్నూరు సీతారాంబాబు తోడయ్యారు. ఈ పుస్తకాలన్నింటికి అద్భుతమైన ముఖ చిత్రాలను తల్లావజ్ఝల శివాజీ అందించగా, రైతు నేస్తం పబ్లికేషన్స్ వారు చాలా అందంగా ముద్రించారు. ఆసక్తిగొలిపే, ప్రేరణను ఇచ్చే ఈ పుస్తకాలను అందరూ తప్పక చదవాలి.

ఈ స్ఫూర్తితో వివిధ విద్యాసంస్థలకు చెందిన అందరూ నడిచొచ్చిన తోవల గురించి సంకలనాలు తేవాలి. నడిచొచ్చిన చరిత్రకు అక్షర రూపం ఇచ్చి, భవిష్యత్తు తరాలకు అందించాలి. నిరంతరం గత, వర్తమానాలను విశ్లేషించుకుని మెరుగైన భవిష్యత్తులోకి అడుగుపెట్టాలి.




**వెలుగుపూలు (హరిత రేఖల సంకలనం-2) :**

పేజీలు : 278, వెల : రూ. 250/-




**వెలుగు దివ్వెలు (హరిత రేఖల సంకలనం-3) :**

పేజీలు : 238, వెల : రూ. 300/-

ఈ పుస్తకాల కాపీల కోసం.. వలేటి గోపిచంద్, సంకలన కర్త, ఫోన్ : 9441276770

రైతునేస్తం పబ్లికేషన్స్, 6-2-959, దక్షిణ భారత హిందీ ప్రచారసభ కాంప్లెక్స్, ఖైరతాబాద్, హైదరాబాద్ - 500004, ఫోన్ : 040-23395979, 9676797777

# యాసంగి సాగులో ఇవి చేద్దాం

– వ్యవసాయశాఖ

**వేరుశనగలో జిప్సం వేసుకుందాం !**

కాల్షియం, గంధకం మూలకాలకు జిప్సం ఒక మంచి వనరు. జిప్సం వినియోగం వలన నేల గుణాలు పెంపొందుతాయి. అంతే కాకుండా భాస్వరం నేల నుంచి చెరువులు, వాగుల్లోకి కొట్టుకుపోకుండా నిలువరిస్తుంది. నాణ్యమైన ఉత్పత్తికి దోహదపడుతుంది. 2022 యాసంగిలో సంప్రదాయకంగా వేరుశనగ సాగు చేసే జిల్లాలు అయిన నాగర్‌కర్నూల్, నల్గొండ, గద్వాల, వనపర్తి, నారాయణపేట, మహబూబ్‌నగర్, వికారాబాద్, రంగారెడ్డి జిల్లాల్లో విస్తీర్ణం పెంపుదలకు ప్రతిపాదించారు.

**ప్రయోజనాలు :**

- అధిక నాణ్యత కలిగిన, తక్కువ ఖర్చుతో నీటిలో కరిగే కాల్షియం లభిస్తుంది.
- నేల కోతను నివారించి, నీటిని మెరుగ్గా తీసుకోవడానికి దోహదపడుతుంది.
- కాల్షియం, గంధకం లోపించిన నేలలకు ఎంతో మేలు.
- కాయలు ఏర్పడడానికి పెరుగుదలను ప్రోత్సహిస్తుంది.
- కాయల్లో గింజలు పూర్తి స్థాయిలో వృద్ధి చెందడానికి దోహదం చేస్తుంది.
- గింజల్లో నూనెశాతం పెంచుతుంది.
- కాయకుళ్ళు సహా ఇతర తెగుళ్ళు ఆశించడం తగ్గుతుంది.

**సిఫారసు చేసిన మోతాదు :** ఎకరాకు 200 కిలోలు.

**శనగలో ట్రైకోడెర్మా విరిడి వినియోగిద్దాం !**

ట్రైకోడెర్మా విరిడి సాధారణంగా నేలలో, మొక్కల వేర్ల సూక్ష్మ ఆవరణలో జీవించే శిలీంధ్రం. ఈ శిలీంధ్రం ఉత్పత్తి చేసే వివిధ రకాల సమ్మేళనాలు మొక్కలపై ఆశించే పురుగులు, తెగుళ్ళలో ఆత్మరక్షణ వైఖరికి కారణమవుతాయి. 2022 యాసంగిలో సంప్రదాయకంగా శనగను సాగు చేసే పది జిల్లాలు – ఆదిలాబాద్, నిర్మల్, నిజామాబాద్, కామారెడ్డి, సంగారెడ్డి, వికారాబాద్, గద్వాల, రంగారెడ్డి, ఆసిఫాబాద్, సిద్దిపేట జిల్లాల్లో విస్తీర్ణం పెంపుదలకు ప్రతిపాదించారు.

**ప్రయోజనాలు :**

- విత్తనాలు బాగా మొలకెత్తుతాయి.
- నేల నుంచి పుట్టే తెగుళ్ళు – ఎండు తెగులు, వేరు ఎండు తెగులు, ఆకులపై వచ్చే మచ్చలు, బూడిద తెగులు, బూజు తెగుళ్ళను తట్టుకోవడానికి దోహదపడుతుంది.
- నేలలోని భాస్వరం, ఇతర సూక్ష్మపోషకాలు కరిగి మొక్కలకు అందేలా చేసి, ఉపయోగపడేలా చేస్తుంది.
- వేళ్ళు లోతుగా పెరగడానికి దోహదపడి తద్వారా బెట్ట పరిస్థితులను తట్టుకునేలా చేస్తుంది.
- నేలలోని విషకారకాల విచ్ఛిన్నతకు దోహదపడుతుంది. అంటే నేలలోని పురుగు మందులు, కలుపు నాశినుల అవశేషాలను విచ్ఛిన్నం చేస్తుంది.

**సిఫారుసు చేసిన మోతాదు :** కిలో విత్తనానికి 4 గ్రాములు.

**వరిలో భాస్వరాన్ని కరిగించే బాక్టీరియా వినియోగిద్దాం !**

వరిలో భాస్వరాన్ని కరిగించే బాక్టీరియా వాడకం రైతులకు ఎంతో లాభదాయకం. సాగు ఖర్చు తగ్గి ఆదా అవుతుంది. నేల భౌతిక లక్షణాలను పెంపొందిస్తుంది.


**ప్రయోజనాలు :**

- పంటలు ఉత్పత్తిలో భాస్వరం ఒక ప్రధాన పోషకం. ఇది పంట పెరుగుదలకు, మొక్కల వేరు పెరుగుదలకు దోహదపడుతుంది. రైతులు భాస్వరాన్ని డి.ఎ.పి. లేక కాంప్లెక్స్ ఎరువుల రూపంలో అందిస్తారు.
- నేలలో వేసిన భాస్వరం ఎరువులు మొక్కలకు
- అందుబాటు కాని స్థితిలోకి మారిపోతాయి.
- ఈ బాక్టీరియా జాతులు, మొక్కలకు అందుబాటులో లేని భాస్వరాన్ని కరిగించి మొక్కలకు అందజేసే సామర్థ్యాన్ని సహజ సిద్ధంగా కలిగి ఉన్నాయి.
- భాస్వరాన్ని కరిగించే బాక్టీరియా వినియోగంతో హెక్టారుకు ఒక డి.ఎ.పి. బ్యాగ్ వినియోగాన్ని ఆదా చేయవచ్చు.
- భాస్వరాన్ని కరిగించే బాక్టీరియాను (పి.ఎస్.బి) అన్ని పంటలకు వినియోగించవచ్చు.
- పి.ఎస్.బి.ని రెండు పద్ధతులలో వాడవచ్చు – నేలలో వేయడం, విత్తనశుద్ధి చేయడం.

**సిఫారుసు చేసిన మోతాదు :** ఎకరానికి 2 కిలోలు.

**ఎరువులను దఫ దఫాలుగా వినియోగించడం**

నత్రజని ఎరువును విడతల వారీగా వేయడం పోషక యాజమాన్యంలో కీలక పాత్ర వహిస్తుంది. దఫాలుగా నత్రజని ఎరువును పంట పెరిగే దశలను అనుసరించి



# ప్రస్తుత వాతావరణ పరిస్థితుల్లో చీడపీడలు – వాటి యాజమాన్యం

డా.బొల్లవేణిసతీష్ కుమార్, శాస్త్రవేత్త, డా.ఎం.రాజేశ్వర్ నాయక్, కార్యక్రమ సమన్వయకర్త, డా.శివకృష్ణ కోట, శాస్త్రవేత్త, ఎ.నాగరాజు, శాస్త్రవేత్త, డా.ఐ.తిరుపతి, శాస్త్రవేత్త, డా.ఉల్లంగుల స్రవంతి, శాస్త్రవేత్త, కృషి విజ్ఞాన కేంద్రం, బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లా.

ప్రతి సంవత్సరం నైరుతి రుతుపవనాలు జూన్ 1వ తేదీన మన దేశంలోకి ప్రవేశిస్తాయి. కానీ ఈ సంవత్సరం మూడు రోజుల ముందుగానే మే 29వ తేదీన కేరళలో ప్రవేశించి జూన్ 13వ తేదీ నుండి 16వ తేదీ వరకు తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా విస్తరించాయి. అదే విధంగా జులై మాసంలో రాష్ట్రవ్యాప్తంగా అత్యధిక వర్షపాతం నమోదయింది. దీని వల్ల రైతులకు వివిధ రకాలైన యాజమాన్య ప్రక్రియలు చేపట్టడానికి వీలులేకుండా పోవడంవల్ల ఈసారి పత్తి, వరి వంటి పంటలలో ఎదుగుదల కొద్దిగా తగ్గింది. మంచిర్యాల, కొమరంభీం ఆసిఫాబాద్ లాంటి జిల్లాలలో ఇప్పటి వరకు కురవాల్సిన వర్షం కంటే 50% అధికంగానే కురిసింది. ఈ అధిక వర్షాలు తేమ, మబ్బు వంటి వాతావరణంలో మన రాష్ట్రంలో విరివిగా పండించే వివిధ పంటలలో చీడపీడలు ఆశించే అవకాశం ఉంది. ఈ అధిక వర్షాలతో పాటు ప్రస్తుతం తగ్గుతున్న ఉష్ణోగ్రతలు కూడా వివిధ రకాలైన చీడపీడల ఉధృతిని, ఎరువుల వినియోగ సామర్థ్యంపై కూడా ప్రభావాన్ని చూపిస్తాయి. ప్రస్తుత వాతావరణ పరిస్థితిలో ఆశించే చీడపీడలు వాటి నివారణ చర్యల గురించి, తగ్గుతున్న ఉష్ణోగ్రతలను దృష్టిలో ఉంచుకుని తీసుకోవలసిన వివిధ యాజమాన్య పద్ధతులను రైతులు తెలుసుకోవడం అత్యవసరం.

**వరి :** వరి పిలకదశలో ఉన్నప్పుడు కాండం తొలిచేపురుగు ఆశించే అవకాశం ఉంది. ఎకరానికి కార్బోఫ్యూరాన్ 3జి గుళికలను 10 కిలోలు లేదా కార్టాప్‌హైడ్రోక్లోరైడ్ 4జి గుళికలు 8 కిలోలు లేదా క్లోరాంట్రానిలిప్రోల్ 0.4జి గుళికలు 4 కిలోలు వేసుకోవడం వల్ల కాండం తొలిచే పురుగు ఉధృతిని తగ్గించవచ్చు.

- ఎడతెరిపిలేని వర్షాలు, తగ్గుతున్న ఉష్ణోగ్రతలు బ్యాక్టీరియా ఆకు ఎండుతెగులు ఆశించడానికి అనుకూలం. ఈ పరిస్థితులలో బాక్టీరియా ఆకు ఎండు

వేయడం ఉత్పత్తిదాయకం, లాభదాయకమే కాకుండా పర్యావరణంహితంగా ఉంటుంది. సిఫారుసు చేసిన నత్రజని మోతాదును రెండు లేక అంతకన్నా ఎక్కువ దఫాలుగా పంటకు అందించడం వలన మొక్కకు మెరుగైన పోషణ లభిస్తుంది. ఈ రకంగా నత్రజని ఎరువు వేయడం వలన పోషకాలు నష్టపోకుండా ఉండడమే కాకుండా, మంచి దిగుబడులు రావడానికి దోహదపడుతుంది. నేల స్వభావం, శీతోష్ణపరిస్థితి, సాగు పద్ధతులను బట్టి నత్రజని ఎరువు నష్టానికి గురవుతుంది.

**ఎరువులను దఫదఫాలుగా వినియోగించడం వల్ల ప్రయోజనాలు :**

- మొక్కలకు ఎరువు నెమ్మదిగా విడుదల అవ్వడం ఎక్కువ ఫలదాయకం.
- నత్రజని ఎరువును పొదుపుగా వాడుకునే అవకాశం.
- వాయిదాల పద్ధతితో మొక్కలకు నత్రజని అందించడం వలన మొక్కలు నత్రజనిని చురుకుగా, సమర్థవంతంగా వినియోగించుకుంటాయి.
- విడతల వారీగా యూరియా వేసుకోవడం వలన పురుగులు, తెగుళ్ళ తాకిడిని తగ్గిస్తుంది.
- దఫాలుగా యూరియాను వినియోగించడం వలన దిగుబడులు పెరుగుతాయి.
- మొత్తంగా ఎరువులపై ఖర్చును పొదుపు చేసుకోవచ్చు.
- మొక్కల కాండం దృఢంగా పెరగడానికి పొటాషియం తోడ్పడుతుంది. కణాల బయటి గోడల మందాన్ని పెంచడం ద్వారా మొక్కలలో రోగ నిరోధక శక్తిని పెంపొందిస్తుంది.
- సరిపడ పొటాషియం అందిస్తే ఎదుగుతున్న మొక్కలు తేమ నష్టపోకుండా కాపాడుతుంది. ఆ విధంగా బెట్ట పరిస్థితులు తట్టుకునే శక్తిని ఇస్తుంది.
- పండ్లు, కూరగాయలలో మంచి రంగు, రుచిని పెంచడమే కాక, నిల్వ ఉండే శక్తిని పెంచుతుంది.
- మ్యూరేట్ ఆఫ్ పొటాష్ (ఎం.ఒ.పి.) గుళిక రూపంలో లభ్యమయి, అధిక గాఢత కలది. ఖర్చు బాగా ఆదా అవుతుంది.
- ఎం.ఒ.పి. గుళికలు సమాన సైజులో ఉండడం వలన చల్లినప్పుడు సమానంగా వ్యాపిస్తుంది.
- పచ్చిక ఆధారిత సాగు పద్ధతులున్నచోట ప్రధాన పోషకాలను అందించడానికి ఎం.ఒ.పి.ని సింగిల్ సూపర్ ఫాస్ఫేట్ (ఎస్.ఎస్.పి.)తో కలిపి చల్లుతారు.

(అనువాదం : ఇంగ్లీష్ నుండి తెలుగు డి.వి.రామక్రిష్ణ రావు, సంపాదక మండలి సభ్యులు, వ్యవసాయ పాడిపంటలు)



తెగులు ఉధృతి అధికంగా ఉండే అవకాశం ఉంది. అదే విధంగా రైతులు పైపాటుగా అధిక మోతాదులో నత్రజని ఎరువులు వాడడం వల్ల కూడా దీని ఉధృతి అధికంగా ఉంటుంది. ఈ తెగులు లక్షణాలు పైరు దుబ్బు వేసే దశ నుండి చిరుపొట్టదశలో గమనించినట్లయితే కాపర్ ఆక్సీక్లోరైడ్ 3గ్రా. + ప్లాంటమైసిన్ లేదా అగ్రిమైసిన్ 0.4గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేస్తే కొంత వరకు ఈ తెగులు ఉధృతిని నియంత్రించవచ్చు. అలాగే ఈ తెగులును పూర్తిగా నివారించడానికి ఎలాంటి తెగుళ్ల మందులు అందుబాటులో లేవు. కావున సమగ్ర ఎరువుల యాజమాన్యంతో పాటు సస్యరక్షణ చర్యలు రైతులు చేపట్టాలి.

- ముందుగా వేసిన వరిపైర్లలో సుడిదోమ ఆశించే అవకాశం ఉంది. దోమ ఉధృతి గమనించిన వెంటనే పొలాన్ని ఆరగట్టాలి. ఈనిక దశలో దుబ్బుకు 20-25 దోమలు గమనిస్తే నీళ్ళు తగ్గించి వీలైనచోట్ల పాయలు తీసి ఎకరానికి 300 గ్రా. ఎసిఫేట్ + ఇమిడాక్లోప్రిడ్ (లేదా) 320 మి.లీ. బూప్రోఫెజిన్ లేదా 80 గ్రా. డైనోటెఫ్యూరాన్ 20 ఎస్.జి. (లేదా) 98 మి.లీ పైమెట్రోజిన్ 50 డబ్ల్యు.జి (లేదా) 50 గ్రా. ఇమిడాక్లోప్రిడ్ + ఎథిప్రోల్ వంటి ఏదైనా ఒక మందును ఎకరానికి 200 లీటర్ల నీటికి కలిపి మొక్క మొదళ్ళు తడిచేలా పిచికారీ చేయాలి.
- వరి పూత దశలో కనుక అధిక వర్షాలు కురిసినట్లు అయితే తరువాతి దశలో అనగా గింజపాలు పోసుకునే దశనుండి గింజ గట్టిపడే వరకు కాటుక తెగులు లేదా మాను పండు తెగులు ఆశించే అవకాశం ఉంది. అధిక తేమ, అధిక వర్షాలు అదే విధంగా మంచు కురవడం ఉధృతి పెరగడానికి అనుకూలం. గత సంవత్సరాలలో కూడా ఇదే విధంగా పూతదశలో అధిక వర్షాలు కురవడం వల్ల కాటుక తెగులు ఉధృతి అధికంగా కనిపించింది. వర్షాలు, తేమతో కూడిన వాతావరణం కాటుక తెగులుకు అనుకూలంగా ఉండడంతో పాటు పూత సమయంలో వీచే గాలుల వల్ల శిలీంధ్రం సిద్ధ బీజాలు వ్యాప్తి చెందుతాయి. దీని వల్ల అప్పుడే ఏర్పడుతున్న విత్తనాల నుండి ఆకుపచ్చ, పసుపు పచ్చరంగులో శిలీంధ్రం ద్రవిస్తుంది. ఇది నల్లటి ముద్దగా మారడం వల్ల కాటుక తెగులు అంటారు. నివారణ కోసం వరి పైరు పూతదశలో పది రోజుల వ్యవధిలో రెండుసార్లు ప్రోపికొనకొల్ 200 మి.మి. లేదా ట్రైఫ్లాక్సిస్ట్రోబిన్ + టేబ్యుకోనజోల్ అనే మిశ్రమ శిలీంధ్ర నాశినిని 80 గ్రా. లేదా కార్బండిజమ్ 200 గ్రాములు ఎకరానికి పిచికారి చేసుకోవాలి. పూత దశలో ఈ చర్యలు చేపట్టనట్లయితే గింజ దశలో ఎటువంటి మందులు పిచికారీ చేసినా ఉపయోగం ఉండదు.
- అధిక వర్షాలు ఎక్కువ రోజుల పాటు మబ్బు ఉండడం లేదా నీడ ప్రదేశాలలో ఆకుముడత అధికంగా రావడానికి అవకాశం ఉంది కాబట్టి నివారణ కోసం 1.5 గ్రాముల ఎసిఫెట్ 75 ఎస్.పి. (లేదా) రెండు గ్రాముల కార్టాప్ హైడ్రోక్లోరైడ్ 50 ఎస్.పి. మందును ఒక లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో ఉల్లికోడు ఆశించే అవకాశం ఉన్నందున పురుగు ఉధృతిని గమనించాలి. సెప్టెంబర్ మాసంలో అధిక వర్షాలు, ఆలస్యమైన నాట్లలో గాలిలో అధిక తేమ వల్ల ఉల్లికోడు ఆశించే అవకాశం ఉంది. ఉధృతి అధికంగా ఉన్నట్లయితే పిప్రోనిల్ 5 ఎస్.సి. 2.5 మిల్లీ లీటర్లు లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి.

**యాజమాన్య పద్ధతులు :** నేరుగా విత్తుకున్న వరిలో, వర్షాధార పంటలో ముఖ్యంగా గమనించే ఇనుప ధాతువు లోపం వలన లేత చిగురాకులు తెల్లగా మారడం అదే విధంగా లోపం అధికంగా ఉన్నట్లయితే ముదురు గోధుమ రంగు మచ్చలు వచ్చి ఆకులు చనిపోతాయి. అదే విధంగా మొక్క పెరుగుదల సన్నగిల్లడమే కాకుండా దుబ్బ చేసే సామర్థ్యం కూడా తగ్గుతుంది. ఇటువంటి పరిస్థితులలో లీటరు నీటికి 5 గ్రాముల అన్నభేది, 1 గ్రా. నిమ్మ ఉప్పు కలిపి పంటపై పిచికారీ చేయాలి. చలికాలంలో ముఖ్యంగా వరి పంటలో కనబడే జింకు ధాతులోపం వర్షాకాలంలో కూడా జింక్ తక్కువగా ఉన్న నేలలలో కనిపించే అవకాశం ఉంది. జింకు లోపం వల్ల వరి పంటలో ఆకు ఈనెలు పాలిపోవడం ఆకులపై ఇటుక రంగు మచ్చలు ఏర్పడడం, ఆకులు పెళుసుగా మారి దుబ్బు చేసే సామర్థ్యం తగ్గుతుంది. లోప లక్షణాలు కనబడితే లీటరు నీటికి రెండు గ్రాముల జింక్ సల్ఫేట్ కలుపుకొని వారం రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవడం వల్ల మంచి ఫలితాలు లభిస్తాయి.



**పత్తి :** పత్తి అధిక తేమ పరిస్థితులలో పత్తి పంటలో మొక్కలు వడలి పోవడం / కుళ్లిపోయి చనిపోవడం గమనిస్తే 10 లీటర్ల నీటికి 30 గ్రా కాపర్ ఆక్సీక్లోరైడ్ + 2గ్రా ప్లాంటోమైసిన్ కలిపి మొక్కల మొదళ్ళు తడిచేటట్లు పోసుకోవాలి.

- పత్తిలో ప్రధానంగా గులాబీ రంగు కాయతొలిచే పురుగు ఆశించి ఆర్థికంగా ఎక్కువ నష్టం కలుగజేస్తుంది. ఈ పురుగు ఆశించడం వలన ప్రత్తి పూలు గుడ్డిపూలుగా మారతాయి. ఈ పురుగు నివారణకు మొదటి దశలో ఎకరానికి 4 లింగాకర్షకబుట్టలు వాడి పురుగు ఉధృతిని గమనించాలి. ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే నివారణకు క్వినాల్‌ఫాస్ 20% ఎ.ఎఫ్ 2 మి.లీ. లేదా థయోడికార్బ్ 75% డబ్ల్యు.పి. 2 గ్రా. లీటరు నీటికి కలిపి పిచికారీ చేసుకోవాలి.
- ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో పత్తిలో కాయకుళ్ళ తెగులు ఆశించే అవకాశం ఉంది. ఈ తెగులు ముఖ్యంగా శిలీంద్రాలు, బ్యాక్టీరియా వలన వస్తుంది. ఈ తెగులు సోకడం వలన ప్రత్తిలో 20 నుంచి 30 శాతం దిగుబడి తగ్గే అవకాశం ఉంది. కావున ఈ తెగులు నివారణకు కాపర్‌ఆక్సిక్లోరైడ్ 3 గ్రా., స్ట్రెప్టోసైక్లిన్ 0.1 గ్రా. లీటర్ నీటిలో కలిపి పిచికారీ చేసుకోవాలి. తెగులు ఉధృతి ఎక్కువగా ఉన్నట్లయితే ప్రోపికొనజోల్ 1 మి.లీ. లేదా అజాక్సిస్ట్రోబిన్ + డైఫెన్‌కొనజోల్ 1మి.లీ. లేదా మెటిరాం + పైరాక్లోస్ట్రోబిన్ 3గ్రా. లీటరు నీటికి కలిపి 15 రోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేసుకోవాలి.
- వర్షాలు, తేమ వాతావరణం వల్ల పత్తిలో పచ్చదోమ ప్రబలే అవకాశం ఉంది. తొలి దశలో నివారణ కోసం కాండానికి 30, 45 రోజుల వయసులో మోనోక్రోటోఫాస్, నీటిని 1 : 4 నిష్పత్తిలో కాండానికి పూత పుయాలి, 60 రోజుల వయసులో ఇమిడాక్లోప్రిడ్, నీటిని 1 : 20 నిష్పత్తిలో కలిపి పూత పూయాలి.
- పత్తిని ఆశించిన పేనుబంక, తామర పురుగు, పచ్చదోమల నివారణకు ఫిప్రోనిల్ 2 మి.లీ లేదా ఎసిటామిప్రిడ్ 0.2 గ్రా. లేదా థయోమిథాక్సామ్ 0.2 గ్రా. లేదా సల్ఫాక్సాఫ్లోర్ 1 గ్రా. లేదా ఫ్లోనికామిడ్ 0.3 గ్రా. లేదా డైఫెన్‌థయూరాన్ 1.25 గ్రా. లేదా ఎసిఫేట్ 1.5 గ్రా. లేదా మోనోక్రోటోఫాస్ 1.6 మి.లీ. లేదా ఇమిడాక్లోప్రిడ్ 0.25 మి.లీ. లీటరు నీటికి కలిపి మందులను మారుస్తూ పిచికారీ చేయాలి.
- అధిక వర్షాలు కురిసినా లేదా తీవ్రవర్షాభావ పరిస్థితులు ఏర్పడిన సాధారణంగా పత్తిలో బోరాన్ లోపం కనబడుతోంది. దీని వల్ల పూలు చిన్నవిగా రావడం లేదా పూలు, కాయలు రాలిపోవడం జరుగుతుంది. నివారణ కోసం 1.5 గ్రాముల బోరాక్స్‌ను లీటరు నీటికి కలిపి పదిరోజుల వ్యవధిలో రెండు సార్లు పిచికారీ చేయాలి.

**కంది :** ప్రస్తుత వాతావరణ పరిస్థితులలో కంది పంటలు ఆకుచుట్టుపురుగు ఆశించే అవకాశం ఉన్నందున పురుగును గమనించినట్లయితే నివారణ కోసం 2.5 మి.లీ క్లోరిఫైరిఫాస్ మందును లీటర్ నీటిని కలిపి పిచికారీ చేయాలి. ఆకుమచ్చ తెగులు నివారణకు 1 గ్రా. కార్బండిజిమ్ మందును లీటర్ నీటికి కలిపి పిచికారీ చేయాలి.

# పురుగు మందుల కొనుగోలు నుంచి వినియోగం దాకా వివిధ దశల్లో పాటించాల్సిన జాగ్రత్తలు

సస్యరక్షణ విభాగం, వ్యవసాయ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్

### కొనుగోలు చేసే సమయంలో :

- పురుగు మందులు, బయో పెస్టిసిడ్స్‌లను నమోదు చేసిన, చెల్లుబాటు కలిగిన అనుమతి పత్రం ఉన్న డీలర్ల నుండి మాత్రమే కొనుగోలు చేయాలి.
- పంటకు ఒక దఫాకు అవసరమైన పురుగు మందులను మాత్రమే కొనుగోలు చెయ్యాలి.
- పురుగు మందుల డబ్బాలు/పాకెట్స్ మీద అనుమతి చీటీ ఉన్నదా లేదా అని పరిశీలించాలి.
- బ్యాచ్ నెంబర్, రిజిస్ట్రేషన్ నెంబర్, తయారు చేసిన / కాల పరిమితుల తారీఖులను పరిశీలించాలి.
- పటిష్టంగా ప్యాక్ చేసిన పురుగు మందుల డబ్బాలను మాత్రమే కొనుగోలు చెయ్యాలి.
- అనుమతి పత్రం లేని వ్యక్తుల నుండి, రోడ్డు పక్కన డీలర్ల నుండి పురుగు మందులను కొనుగోలు చేయకూడదు.
- పెద్ద మొత్తంలో లేదా పంట కాలం మొత్తానికి ఒకేసారి పురుగు మందులను కొనుగోలు చేయరాదు
- అనుమతి పత్రం లేని పురుగు మందుల డబ్బాలను కొనుగోలు చేయకూడదు.
- కాల పరిమితి దాటిన పురుగు మందులను కొనరాదు
- మూత సరిగ్గా లేని /కారుతున్న /విడిగా ఉన్న పురుగు మందుల డబ్బాలను కొనుగోలు చేయకూడదు.

### పురుగు మందులను నిల్వ చేసే సమయంలో పురుగు మందులను నిల్వ చేసే సమయంలో :

- ఇంటి ప్రాంగణానికి దూరంగా పురుగు మందులను నిల్వ చెయ్యాలి.
- వాటికి నిర్దేశించిన డబ్బాలలోనే పురుగు మందులను నిల్వ చెయ్యాలి.
- పురుగు మందులు, కలుపు మందులను విడివిడిగా నిల్వ చెయ్యాలి.
- పురుగు మందులను నిల్వ చేసిన ప్రదేశంలో ప్రమాదపు హెచ్చరికలను ప్రదర్శించాలి.
- పిల్లలు, పశువులకు అందుబాటులో లేకుండా పురుగు మందులను నిల్వ చెయ్యాలి.
- నేరుగా సూర్యరశ్మి గాని, వర్షపు నీరు గాని పడని ప్రదేశాలలో పురుగు మందులను జాగ్రత్త పరచాలి.
- పురుగు మందులను ఇంటి ప్రాంగణంలో ఎప్పుడూ నిల్వ చేయకూడదు.
- పురుగు మందులను వాటికి నిర్దేశించిన డబ్బాల నుండి ఇతర డబ్బాలలోకి మార్చకూడదు.
- పురుగు మందులను కలుపు మందులతో కలిపి నిల్వ చేయకూడదు.
- చిన్న పిల్లలను పురుగు మందులను నిల్వ చేసిన ప్రదేశం లోనికి అనుమంతించ కూడదు.
- సూర్యరశ్మికి వర్షపు నీటికి పురుగు మందులను బహిర్గతం చేయకూడదు.

### పురుగు మందుల వినియోగ సమయంలో :

- రవాణా సమయంలో పురుగు మందులను వేరుగా పెట్టాలి.
- పురుగు మందులను అధిక మొత్తంలో తీసుకు వెళ్లే సమయంలో ఎంతో మెలకువతో వాడవలసిన స్థలానికి వాటిని తీసుకు వెళ్లాలి.
- పురుగు మందులను ఆహార పదార్థాలతో గాని పశువుల గడ్డితో గాని ఏ ఇతర తిను బండారాలతో గాని కలిపి రవాణా లేదా తరలించకూడదు.
- అధిక మొత్తంలో పురుగు మందులను తల మీద గాని భుజం మీద గాని వీపు మీద గాని పెట్టుకుని తరలించ కూడదు.

### పురుగు మందుల పిచికారీ ద్రావణం తయారు చేసే సమయంలో :

- ఎల్లప్పుడూ పరిశుభ్రమైన నీటినే వాడాలి.
- మొత్తం శరీరాన్ని కప్పి ఉంచేటట్లు రక్షణ దుస్తులను, చేతి గ్లోవ్స్, ముఖానికి మాస్క్, తలకు క్యాప్, ఆప్రాన్, ఫుల్ ట్రోజర్ మొదలగునవి ధరించాలి.
- ఎల్లప్పుడూ ముక్కు కళ్ళు చేతులు మొ.. వాటి మీద పురుగు మందుల ద్రావణం పడకుండా జాగ్రత్త వహించాలి.
- వాడే ముందర పురుగు మందు డబ్బాల మీద అతికించబడిన చీటీ మీద రాసిన సూచనలను జాగ్రత్తగా చదవాలి.
- అవసరానికి తగినంత ద్రావణాన్నిమాత్రమే తయారు చేసుకోవాలి.

- గుళికల పురుగు మందులను అదే రూపంలో వాడుకోవాలి.
- పిచికారీ డబ్బాలను నింపుకునేటప్పుడు మీద చిందకుండా జాగ్రత్త వహించాలి.
- ఎల్లప్పుడూ సిఫార్సు చేసిన మోతాదు లోనే పురుగు మందులను వాడుకోవాలి.
- ఆరోగ్యం పై ప్రభావం చూపే ఇతర పనులు ఆ సమయంలో చేయకూడదు.
- మురికి లేదా నిల్వ నీటిని వినియోగించకూడదు.
- రక్షణ దుస్తులు ధరించకుండా ద్రావణాన్ని తయారు చేయకూడదు.
- పురుగు మందును గాని దాని ద్రావణాన్ని గాని శరీర భాగాల మీద పడనీయకూడదు.
- పురుగు మందుల డబ్బా మీద ఆ మందు వాడే విధానం కోసం రాసిన నిబంధన పత్రాన్ని తప్పక చదవాలి.
- తయారు చేసిన 24 గంటల తరువాత మిగిలిపోయిన ద్రావణాన్ని వాడకూడదు.
- గుళికలు నీళ్లలో కలపకూడదు.
- పిచికారీ ట్యాంక్ వాసన చూడకూడదు.
- పంటకు, పర్యావరణానికి హాని కలిగించేంత అధిక మోతాదులో పురుగు మందులను వాడకూడదు.
- పురుగు మందుల పిచికారీ మొత్తం ప్రక్రియలో తినడం గాని, తాగడం గాని, పొగ తాగడం గాని, నమలడం గాని చేయకూడదు.

**పరికరాల ఎంపిక సమయంలో :**

- సరైన పరికరాలను మాత్రమే ఎంచుకోవాలి.
- సరైన పరిమాణం కలిగిన పిచికారీ నాజిల్‌ను ఎంచుకోవాలి.
- కలుపు మందులకు, పురుగు మందులకు వేరు వేరు పిచికారీ యంత్రాలను వాడాలి.
- కారుతున్న లేదా లోపాలున్న పరికరాలను వాడకూడదు.
- లోపాలున్న లేదా సూచించబడని నాజిల్‌ను వాడకూడదు.
- నాజిల్‌ను శుభ్రం చేయడం కోసం నోటితో ఊదకూడదు. దానికి బదులుగా స్ప్రేయర్‌కు టూత్ బ్రష్‌ను కట్టి శుభ్రం చేయాలి.
- కలుపు మందులకు, పురుగు మందులకు ఒకే పిచికారీ యంత్రాన్ని వాడకూడదు.

**పురుగు మందుల ద్రావణాన్ని పిచికారీ చేసే సమయంలో :**

- సిఫార్సు చేసిన మోతాదు, డైల్యూషన్‌లోనే పురుగు మందులను వాడాలి.
- చల్లగా ప్రశాంతంగా వున్న సమయంలోనే పురుగు మందుల పిచికారీ పనులను చెయ్యాలి.
- సాధారణంగా ఎండ ఉన్న రోజులలో పిచికారీ చెయ్యాలి.
- సిఫార్సు చేసిన పిచికారీ యంత్రాలతో మాత్రమే పిచికారీ పనులు చెయ్యాలి.
- గాలి వీచే దిక్కు లో మాత్రమే పిచికారీ చెయ్యాలి.
- పిచికారీ అయిపోయిన తరువాత పిచికారీ పరికరాన్ని, బకెట్లను శుభ్రమైన నీటి తో సబ్బు /డిటర్జెంట్ తో కడగాలి.
- పిచికారీ చేసిన వెంటనే పశువులు కానీ పని వాళ్ళు కానీ పొలంలోకి ప్రవేశించకుండా జాగ్రత్త వహించాలి.
- సూచించిన మోతాదు కన్నా ఎక్కువ ఘాఢతతో గాని మోతాదు లో గాని పురుగు మందులు వాడకూడదు.
- అధిక ఉష్ణోగ్రత ఉన్నపుడు గాని అధిక ఎండ ఉన్నపుడు గాని లేదా బలమైన గాలులు వీస్తున్నపుడు గాని పిచికారీ చేయరాదు
- వర్షం పడే ముందు గాని పడినతరువాత గాని వెంటనే పిచికారీ చేయకూడదు.
- బ్యాటరీతో నడిచే యు.ఎల్.వి. స్ప్రేయర్‌లతో పిచికారీ చేసేటప్పుడు ఎలమల్సిఫైబుల్ కాన్సంట్రేట్ ద్రావణాలను వాడకూడదు.
- వీచే గాలికి ఎదురుగా పిచికారీ చేయకూడదు.
- రక్షణ దుస్తులు ధరించకుండా పిచికారీ చేసిన పొలంలోనికి ప్రవేశించకూడదు.
- ఇంటి అవసరాల కోసం పురుగు మందులు కలిపిన బకెట్లు వాడకూడదు.

**పురుగు మందులను పిచికారీ చేసిన తరువాత :**

- మిగిలిపోయిన ద్రావణాన్ని సురక్షితమైన ప్రదేశంలో అనగా దూరంగా ఉన్న బంజరు భూములలో పార వెయ్యాలి.
- వాడివేసిన ఖాళీ డబ్బాలను /పాత్రలను రాయితో గాని కర్రతో గాని నలిపివేసి నీటి మూలాలకు దూరంగా భూమిలో లోతుగా పాతి వెయ్యాలి.
- తినడానికి/ తాగడానికి ముందు శుభ్రమైన నీరు, సబ్బుతో చేతులు, ముఖం కడుక్కోవాలి.

# పశువుల్లో లంపీస్కిన్ వ్యాధి, నివారణ చర్యలు

డా.ఎం.సోనాలి, అసిస్టెంట్ ప్రొఫెసర్, పశువైద్య కళాశాల, కోరుట్ల, కరీంనగర్ జిల్లా

ఈ మధ్య కాలంలో లంపీస్కిన్ వ్యాధి పశువుల ఆరోగ్యాన్ని తీవ్రంగా ప్రభావితం చేస్తోంది. ఇది మనుషులపై ఎలాంటి ప్రభావం చూపనప్పటికీ ఇదొక అంటువ్యాధిలా పశువులకు వ్యాపిస్తోంది. ఈ వ్యాధిని తెలుగులో ముద్ద చర్మం వ్యాధి అని పిలుస్తారు. ఇప్పటికే మన దేశంలో 15.21 లక్షల పశువుల ఈ వ్యాధి బారిన పడ్డాయి. 57,000 పశువులు ఈ వ్యాధి వలన మరణించాయి. రాష్ట్ర ప్రభుత్వాలు ఈ వ్యాధి తీవ్రంగా ఉన్న రాష్ట్రాల నుండి పశువుల రవాణాపై నిషేధం విధించింది.

**వ్యాధి కారకం :** ముద్ద చర్మ వ్యాధి మశూచి కుటుంబానికి చెందిన కాప్రిపాక్స్ వైరస్ వలన వచ్చే అంటువ్యాధి. బర్రెల కన్నా ఆవులు, ఎద్దుల్లో ఈ వ్యాధి తీవ్రత చాలా అధికంగా ఉంటుంది. ఈ వ్యాధి తీవ్రత సంకరజాతి పశువుల్లో, అధిక పాల దిగుబడిని ఇచ్చే పశువుల్లో ఎక్కువగా ఉంటుంది.

**ముద్ద చర్మం వ్యాధి ప్రబలడానికి కారణాలు :** పశువుల్లో రోగనిరోధక శక్తి తగ్గడం వలన, పశువుల పాకల్లో, ఇతర ప్రదేశాల్లో రక్తాన్ని పీల్చే ఈగలు, దోమలు, పిడుదులు తదితర కీటకాల సంఖ్య అధికమవడం, వాక్సినేషన్, చికిత్స సమయాల్లో పరిశుభ్రమైన సూదులు వాడక పోవడం, వ్యాధి సోకిన పశువులను ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి తరలించడం వలన ఈ వ్యాధి వేగంగా వ్యాప్తి చెందుతుంది.

**పశువుల్లో వ్యాధి లక్షణాలు :**

- ఈ వ్యాధి కారకం పశువు శరీరంలోకి ప్రవేశించిన 5 నుండి 10 రోజుల తర్వాత వ్యాధి లక్షణాలు పశువుల్లో కనిపించడం మొదలవుతుంది. ఈ వ్యాధి సోకినప్పుడు 104-105 డిగ్రీల ఫారెన్‌హీట్ వరకు జ్వరం వస్తుంది.
- కళ్ళ నుండి, ముక్కు నుండి నీరు కారడం, నోటి నుండి చొంగ కారడం ఈ వ్యాధి మొదటి లక్షణం.
- చర్మంపై 10-50 మి.మీ. వ్యాసం గల కురుపులు రావడం ఈ వ్యాధి ముఖ్య లక్షణం. నోటి చిగురు, ముట్టి మీద, ముక్కు దూలం మీద కణితులు, బుడిపెలు వంటివి ఏర్పడతాయి.
- ఈ కణుతులు తల, మెడ, జననేంద్రియాలు పొదుగు వంటి భాగాల్లో ఎక్కువగా కనిపిస్తాయి. పాల దిగుబడి కూడా గణనీయంగా తగ్గిపోతుంది.
- నోరు, గొంతు, శ్వాసకోశం వరకు కణతులు విస్తరించడం వలన పశువులు మేత మేయక చిక్కి నీరసించిపోతాయి.
- ఈ వ్యాధి సోకిన పశువుల్లో మెడ, తొడల దగ్గర లింఫ్‌గ్రంథులు వాచి, కీళ్ళల్లో నీరు చేరి పశువు నీరసించిపోతుంది.
- ఈ వ్యాధి సోకిన చూడి పశువులకు గర్భస్రావం అవుతుంది. శాశ్వత వంధ్యత్వం, మరణాలు కూడా సంభవిస్తాయి.

**నివారణ చర్యలు :**

- వ్యాధి లక్షణాలు గుర్తించిన వెంటనే పాడి రైతులు ఆ పశువులను మంద నుండి వేరు చేసి, సమీపంలోని పశువైద్యులను చికిత్సకై త్వరితగతిన సంప్రదించడం మంచిది.
- వ్యాధి సోకిన పశువులకు ఇతర ఇన్‌ఫెక్షన్లు రాకుండా వారం రోజుల పాటు యాంటీబయాటిక్ మందులను ఇవ్వాలి.
- వ్యాధిగ్రస్త పశువులకు మల్టి విటమిన్ మందులను నోటి ద్వారా గానీ ఇంజక్షన్ల ద్వారా గానీ ఇవ్వాలి.
- వ్యాధి సోకిన పశువులను మందలలోకి పంపకూడదు. ఈ పశువులకు ద్రవ ఆహారం, మెత్తటి పచ్చిగడ్డిని ఇవ్వాలి.
- మరణించిన పశువులను భూమిలో లోతుగా, తగు జాగ్రత్తలు తీసుకుంటూ పాతి పెట్టాలి.

---

- విష ప్రభావానికి గురైన వ్యక్తులకు ప్రాథమిక చికిత్స చేసి, వైద్యుడి వద్దకు తీసుకెళ్ళి చికిత్స చేయించాలి. ఖాళీ అయిన పురుగు మందుల డబ్బాను కూడా వైద్యుడికి చూపించాలి.
- మిగిలిపోయిన పురుగు మందుల ద్రావణాన్ని చెరువులు, కుంటలలో గాని లేదా వాటి వద్ద గాని పారబోయకూడదు.
- ఖాళీ అయిన పురుగు మందుల డబ్బాలను వేరే ఇతర పదార్థాలు నిల్వ చేయడానికి ఉపయోగించకూడదు.
- దుస్తులను శుభ్ర పరచుకోకుండా, స్నానం చేయకుండా తినడం గాని తాగడం గాని చేయకూడదు.
- విష ప్రభావానికి గురైన లక్షణాలు కనబడితే వైద్యులకు చూపించుకోకుండా ప్రాణ నష్టం కలిగే ప్రమాదాన్ని కొని తెచ్చుకొనకూడదు.

(ఈ జాగ్రత్తలకు సంబంధించిన చిత్రాన్ని 3వ కవర్‌పై చూడగలరు)




# ఫోన్ – ఇన్ – లైవ్

రైతులు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :
**040-27031431, 27031432, 27031433**

## దూరదర్శన్ కేంద్రం వారి ఫోన్-ఇన్-లైవ్ కార్యక్రమాలు

**దూరదర్శన్ కేంద్రం, రామాంతపూర్, హైదరాబాద్ ద్వారా రాష్ట్రమంతటా నవంబర్ 2022లో ప్రసారం చేయనున్న ఫోన్-ఇన్-లైవ్ కార్యక్రమాల వివరాలు ఈ కింద పొందుపరిచాం. రాష్ట్ర రైతాంగం ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని కోరుతున్నాం.**

| తేది | విషయం | శాస్త్రవేత్త | చిరునామా |
|---|---|---|---|
| 02.11.2022<br>బుధవారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | నూతన పద్ధతుల్లో పసుపు సాగు | డా.పి.శ్రీనివాస్<br>శాస్త్రవేత్త | పసుపు పరిశోధనా స్థానం,<br>కుమ్మరపల్లి,<br>ఫోన్ : 9505838985<br>seenu.puli1988@gmail.com |
| 03.11.2022<br>గురువారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | శీతాకాలం పాడిపశువుల్లో వచ్చే పునరుత్పత్తి సమస్యలు వాటి నివారణ చర్యలు | డా.కె.వెంకటరమణ<br>ప్రొఫెసర్ | పశువైద్య కళాశాల,<br>రాజేంద్రనగర్, హైదరాబాద్<br>ఫోన్ : 9182761276<br>kvr_vetgyn@yahoo.in |
| 04.11.2022<br>శుక్రవారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | టమాట సాగుకు అనువైన రకాల ఎంపిక, యాజమాన్య పద్ధతులు | డా.పి.సైదయ్య<br>అసోసియేట్ ప్రొఫెసర్ | ఉద్యాన కళాశాల,<br>మోజెర్ల<br>ఫోన్ : 7780509322<br>saidu_genetics@yahoo.co.in |
| 07.11.2022<br>సోమవారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | యాసంగి ఆరుతడి పంటల్లో భూసార ఆధారిత ఎరువుల యాజమాన్యం | డా.ఎం.రాజేశ్వర్ నాయక్<br>ప్రోగ్రాం కోఆర్డినేటర్ | కృషి విజ్ఞాన కేంద్రం,<br>బెల్లంపల్లి, మంచిర్యాల జిల్లా<br>ఫోన్ : 9100229854<br>rajeshoct31naik@gmail.com |
| 09.11.2022<br>బుధవారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | మహబూబ్‌నగర్ జిల్లాలో భూగర్భ జలాల స్థితి గతులు, విశ్లేషణ రైతులకు తగు సూచనలు | ఎం.రాజేంద్ర కుమార్<br>డిప్యూటీ డైరెక్టర్ | భూగర్భ జల శాఖ<br>మహబూబ్‌నగర్ జిల్లా<br>ఫోన్ : 7032982015<br>ddmbnr@gmail.com |
| 10.11.2022<br>గురువారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | యాసంగిలో వేయదగ్గ ఆరుతడి పంటలు, యాజమాన్యం | డా.ఎ.వి.రామాంజనేయులు<br>సీనియర్ శాస్త్రవేత్త | ఎ.ఐ.సి.ఆర్.పి. ఆన్ అగ్రోఫారేస్ట్రీ<br>రాజేంద్రనగర్, హైదరాబాద్<br>ఫోన్ : 9441312264<br>avr_agron@rediffmail.com |
| 11.11.2022<br>శుక్రవారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | యాసంగి వరిలో అధిక దిగుబడులకు మేలైన యాజమాన్య పద్ధతులు | డా.పి.రఘురామి రెడ్డి<br>ప్రధాన శాస్త్రవేత్త & హెడ్ | వరి పరిశోధనా స్థానం,<br>రాజేంద్రనగర్, హైదరాబాద్<br>ఫోన్ : 9949015757<br>pakanatiraghu2025@gmail.com |
| 14.11.2022<br>సోమవారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | మిరప సాగులో సస్యరక్షణ | డా.జె.హేమంత్ కుమార్<br>ప్రోగ్రాం కోఆర్డినేటర్ | కృషి విజ్ఞాన కేంద్రం,<br>వైరా, ఖమ్మం జిల్లా<br>ఫోన్ : 9989623831<br>hemanthjuvva@gmail.com |
| 16.11.2022<br>బుధవారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | యాసంగి అపరాల యాజమాన్యం | డా.ఎన్.సంధ్యా కిషోర్<br>శాస్త్రవేత్త | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం,<br>వరంగల్,<br>ఫోన్ : 9948976575<br>kishoregene@gmail.com |
| 17.11.2022<br>గురువారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | మాంసోత్పత్తికై జీవాల పెంపకం | డా.సి.ఎచ్.హరికిష్ణ<br>ప్రొఫెసర్ | పశువైద్య కళాశాల,<br>రాజేంద్రనగర్, హైదరాబాద్<br>ఫోన్ : 9848063616<br>drhkvet@gmail.com |
| 18.11.2022<br>శుక్రవారం<br>సాయంత్రం<br>6.00-7.00 గంటలకు | యాసంగిలో చిరుధాన్యాల సాగు - మెళకువలు | డా.సి.వి.సమీర్ కుమార్<br>ప్రొఫెసర్ & హెడ్ | వ్యవసాయ కళాశాల,<br>రాజేంద్రనగర్, హైదరాబాద్<br>ఫోన్ : 9704157788<br>psmillets@gmail.com |


## దూరదర్శన్ కేంద్రం వారి ఫోన్-ఇన్-లైవ్ కార్యక్రమాలు

| తేది | విషయం | శాస్త్రవేత్త | చిరునామా |
|---|---|---|---|
| **21.11.2022** సోమవారం సాయంత్రం **6.00-7.00** గంటలకు | శీతాకాలంలో పట్టు పరిశ్రమలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, మెళకువలు | ఎం.లత డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సెరీకల్చర్ | డిప్యూటీ డైరెక్టర్ ఆఫ్ సెరీకల్చర్ కార్యాలయం, మహబూబ్‌నగర్, ఫోన్ : **8247810374** lathamandala14@gmail.com |
| **23.11.2022** బుధవారం సాయంత్రం **6.00-7.00** గంటలకు | భూసార పరిరక్షణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు | కె.చంద్రశేఖర్ అసిస్టెంట్ ప్రొఫెసర్ & హెడ్ | వ్యవసాయ కళాశాల, పొలాస ఫోన్ : **9848430317** chandrashakerssac@gmail.com |
| **24.11.2022** గురువారం సాయంత్రం **6.00-7.00** గంటలకు | వివిధ యాసంగి పంటల్లో తీసుకోవాల్సిన సస్యరక్షణ చర్యలు | డా.వి.లక్ష్మీ నారాయణమ్మ ప్రోగ్రాం కోఆర్డినేటర్ | కృషి విజ్ఞాన కేంద్రం, కొత్తగూడెం, ఫోన్ : **9949282907** lakshmipalem9@yahoo.com |
| **25.11.2022** శుక్రవారం సాయంత్రం **6.00-7.00** గంటలకు | యాసంగిలో వివిధ పంటల్లో ఎరువుల యాజమాన్యం | డా.ఎం.శంకరయ్య ప్రోగ్రాం కోఆర్డినేటర్ | కృషి విజ్ఞాన కేంద్రం, కంపాసాగర్, ఫోన్ : **9121761352** shankar.mekals71@gmail.com |
| **28.11.2022** సోమవారం సాయంత్రం **6.00-7.00** గంటలకు | యాసంగి ఆరుతడి పంటల్లో చీడ పురుగుల యాజమాన్యం | డా.ఎస్.ఓం ప్రకాశ్ శాస్త్రవేత్త | ప్రాంతీయ వ్యవసాయ పరిశోధనా స్థానం, జగిత్యాల, ఫోన్ : **9866373563** omprakashagrico@gmail.com |
| **30.11.2022** బుధవారం సాయంత్రం **6.00-7.00** గంటలకు | దానిమ్మలో సమగ్ర పోషక యాజమాన్య పద్ధతులు | డా.టి.సురేష్ కుమార్ రెడ్డి సీనియర్ శాస్త్రవేత్త & హెడ్ | ఉద్యాన పరిశోధనా స్థానం, కొండ మల్లెపల్లి, ఫోన్ : **8247790935** tskreddy@yahoo.com |

## టి-శాట్ ఛానెల్ కార్యక్రమ వివరాలు

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవిద్యాలయం, రాజేంద్రనగర్, హైదరాబాద్ ప్రతిపాదించిన **2022 నవంబర్** మాసంలో **టి-శాట్ ఛానెల్** ఫోన్-ఇన్-లైవ్‌లో ప్రసారం కానున్న కార్యక్రమ అంశాలు, ఆ అంశంపై మాట్లాడే శాస్త్రవేత్తల వివరాలు.

| తేదీ | అంశం | శాస్త్రవేత్త వివరాలు |
|---|---|---|
| **05-11-2022** | యాసంగి వరి సాగు, వరి నేరుగా విత్తుకునే పద్ధతిలో పాటించాల్సిన మెళకువలు | డా.పి.రఘురామిరెడ్డి, ప్రధాన శాస్త్రవేత్త & హెడ్ వరి పరిశోధనా కేంద్రం, ఎ.ఆర్.ఐ. రాజేంద్రనగర్, ఫోన్ : **9949015757** |
| | | డా.ఎన్.రాంగోపాల వర్మ, ప్రధాన శాస్త్రవేత్త వరి పరిశోధనా కేంద్రం, ఎ.ఆర్.ఐ. రాజేంద్రనగర్, ఫోన్ : **9912079464** |
| **19-11-2022** | యాసంగిలో ప్రధాన పంటలలో యాజమాన్య పద్ధతులు | డా.అవిల్ కుమార్, డైరెక్టర్, నీటి సాంకేతిక కేంద్రం, రాజేంద్రనగర్, ఫోన్ : **9951335111** |
| | | డా.బి.మల్లయ్య, సీనియర్ శాస్త్రవేత్త, మొక్కజొన్న పరిశోధనా స్థానం, రాజేంద్రనగర్, ఫోన్ : **9440504167** |
| **26-11-2022** | మిరప, కూరగాయల పంటల్లో చీడపీడల యాజమాన్య పద్ధతులు | డా.జి.అనిత, సీనియర్ శాస్త్రవేత్త & హెడ్ ఎ.ఐ.సి.ఆర్.పి. ఆన్ బయో కంట్రోల్, రాజేంద్రనగర్, హైదరాబాద్, ఫోన్ : **9949997830** |
| | | డా.టి.కిరణ్ బాబు, శాస్త్రవేత్త, వరి పరిశోధనా పథకం, ఎ.ఆర్.ఐ., రాజేంద్రనగర్, హైదరాబాద్, ఫోన్ : **9848329394** |


కీటకనాశనుల వినియోగంలో రైతులు పాటించవలసిన భద్రతాసూచనలు
ఆహార పదార్థాలతో బాటు కీటనాశక మందులను రవాణా చేయరాదు
తాళం వేసి భద్రపరచండి
పిల్లలకు అందకుండా ఉండే చోట నిల్వచేయాలి
అసలైన ప్యాకింగులతోనే కీటకనాశని మందులను కొనండి
ఉపయోగించే ముందు లేబులును, వివరాల పత్రాన్ని పూర్తిగా చదవండి
రక్షణ కల్పించే వస్త్రాలను ధరించండి
సిఫారసు చేసిన పరిమాణాన్ని సరిగా కొలిచి తీసుకొనండి
నీటితో కలిపేటప్పుడు కర్రతో బాగా కలియబెట్టండి
చిందకుండా ఉండటానికి గరాటును ఉపయోగించండి
కీటకనాశిని మందుడబ్బాలను నీరు లేదా ఆహారాన్ని నిల్వచేయడానికి ఉపయోగించకండి
గాలి వీచే దిశలోనే పిచకారీ చేయండి
నాజిల్‌ను శుభ్రపరచడానికి నోటితో గాలిని ఊదకండి
పిచికారీ చేసేటప్పుడు తినకండి, తాగకండి, పొగ తాగకండి
చిల్లుపడిన, పాడయిన స్ప్రేయరును లేదా దస్తరును వాడకండి
ప్రమాదవశాత్తూ మందు పడితే, మలినమయిన దుస్తులను, శరీరాన్ని నీటితో శుభ్రం చేసుకోండి
పిల్లల చేత పిచికారీ చేయించవద్దు
మందు చల్లుతున్న ప్రదేశముల వద్ద ఆహార పదార్థాలను ఉంచవద్దు
తినే ముందు, తాగే ముందు చేతులను శుభ్రంగా కడుక్కోవాలి
ప్రమాదవశాత్తూ విష ప్రభావం కలిగితే, ప్రాథమిక చికిత్స చేసి డాక్టరుకు
డాక్టరుకు కీటకనాశని మందు డబ్బా వివరాల కరపత్రాన్ని చూపండి
వెంటనే మంచి వైద్యచికిత్స చేయించండి
ఖాళీ డబ్బాలను విరగగొట్టి భూమిలో పాతిపెట్టండి
మందు చల్లడం పూర్తయిన తరువాత స్నానం చేయండి, దుస్తులను ఉతకండి
పరిసరాలు కలుషితం కాకుండా జాగ్రత్తలు తీసుకోండి
మందు చల్లిన పొలంలో 'హెచ్చరిక' బోర్డులను పెట్టండి
WARNING
అత్యధిక విషకారి
అధికంగా విషకారి
సామాన్య విషకారి
స్వల్ప విషకారి
విష
ज़हर POISON విషము
विष
ઝહેર విషము
ज़हर POISON విష
धोका
खातरा
అపాయము
DANGER
ఎచ్చరికె
హెచ్చరిక
CAUTION
चेतावनी चेतावणी सावधान

# అపరాలు, నూనెగింజలు, చిరుధాన్యాల సాగు విస్తీర్ణం పెంచుకుందాం..!

- పంటల వైవిధ్యీకరణ అంటే ప్రస్తుతం పాటిస్తున్న పంటల సరళిలో అధిక పోషక విలువలు, అధిక దిగుబడి, నేల సారాన్ని పెంపొందించే పంటలని చేర్చడం.. పంట వైవిధ్యీకరణని అనుసరించడం వలన పంటల సరళిలో ఉత్తమమైన మార్పులు రావటంతో పాటు, పర్యావరణ సమతుల్యత కూడా చేకూరుతుంది.
- రాష్ట్రంలో పప్పు దినుసులు, నూనెగింజల అవసరానికి, ఉత్పత్తికి మధ్య గణనీయమైన వ్యత్యాసం ఉంది. అందువలన వివిధ రకాలైన పప్పు జాతి పంటలు, నూనె గింజ పంటలను సాగు చేయాల్సి అవసరం ఉంది.
- మార్కెట్‌లో ఎదురువుతున్న సమస్యలు, క్షేత్ర స్థాయిలో దీర్ఘకాలిక దృష్టితో వనరులను సక్రమ వినియోగం, మార్కెట్ డిమాండ్ అనుగుణంగా వరి పంటే కాకుండా ఇతర పంటలైన పప్పుదినుసులు, నూనెగింజలు వంటి ప్రత్యామ్నాయ పంటల సాగు విస్తీర్ణాన్ని గణనీయంగా పెంచుకోవాలి.
- రాష్ట్రంలో వివిధ జిల్లాలలో సాగుకు అనుకూలమైన యాసంగి పంటల వివరాలు:

| | పంట పేరు | రకాలు | విత్తన మోతాదు | విత్తే కాలం | దిగుబడి అంచనా (క్వింటాళ్ళు /ఎకరానికి) |
|---|---|---|---|---|---|
|  | వేరుశనగ | కదిరి-6, కదిరి-9<br>టి.ఎ.జి-24 | గుత్తి రకాలు<br>80 కిలోల గింజలు | సెప్టెంబర్ 1 నుంచి<br>నవంబర్ 30 వరకు | 8.0 |
|  | శనగ | జె.జి-11, కాక్-2,<br>నంద్యాల శనగ-1 | దేశవాళి రకాలు<br>25-35 కిలోలు | అక్టోబర్ 1 నుంచి<br>నవంబర్ 15 వరకు | 7.0 |
|  | ఆవాలు | పూస అగ్రాని,<br>వరుణ, శ్రద్ధ | 2-2.5 కిలోలు | అక్టోబర్ 1 నుంచి<br>నవంబర్ 15 వరకు | 6.5 |
|  | నువ్వులు | శ్వేత, హిమ<br>గౌరి | 2.5 కిలోలు | జనవరి 15 నుంచి<br>ఫిబ్రవరి 15 వరకు | 2.5 |
|  | కుసుమ | మంజీర,<br>టి.ఎస్.ఎఫ్-1 | 4 కిలోలు పూర్తి పంట<br>1.5 కిలోలు అంతర పంట | అక్టోబర్ 15 నుంచి<br>నవంబర్ 15 వరకు | 3.6 |
|  | ఆముదం | హరిత,<br>జి.సి.ఎచ్-4 | 2-2.5 కిలోలు | సెప్టెంబర్ 15 నుంచి<br>నవంబర్ 15 వరకు | 8.0 |
|  | పెసర | ఎం.జి.జి.-295,<br>డబ్ల్యు.జి.జి.-37 | 12-14 కిలోలు | నవంబర్ 15 నుంచి<br>డిసెంబర్ 10 వరకు | 4.0 |
|  | మినుము | ఎల్.బి.జి-752<br>ఎం.బి.జి-207 | 12-14 కిలోలు | నవంబర్ 15 నుంచి<br>డిసెంబర్ 10 వరకు | 5.0 |
|  | పొద్దుతిరుగుడు | డి.ఆర్.ఎస్.హెచ్-1<br>కె.బి.ఎస్.హెచ్-44 | 2.5-3 కిలోలు | నవంబర్ 1 నుంచి<br>డిసెంబర్ 31 వరకు | 8.0 |
|  | జొన్న | సి.ఎస్.హెచ్-16<br>సి.ఎస్.హెచ్-13 | 3-4 కిలోలు | నవంబర్ 1 నుంచి<br>డిసెంబర్ 31 వరకు | 12.0 |

**వ్యవసాయ శాఖ, హైదరాబాద్**

Printed & Published by **M. Raghunandan Rao, I.A.S,** Commissioner of Agriculture,
Government of Telangana, Basheer Bagh, Hyderabad - 500 001 on behalf of Commissioner & Director of Agriculture,
Telangana, through Telangana State Agro Industries Development Corporation Limited (TSAIDC Ltd.)
**Designed** at M/s.Sri Chaithanya Graphics, Flat No.109, Tirumala Apartments, Skyline Road, Basheerbagh, Hyderabad - 500029. **Editor : K. Vijay Kumar**